ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-4-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 72 పేజీలు: 10+4 వెల: 6.50

అమెరికా సందర్శన ఓ హక్కు కాదు..
అఫ్ఘాన్ శరణార్థులను తిప్పిపంపిస్తున్న పాకిస్థాన్ 5



## జరగని మీటింగ్..

### నష్టపోతున్న విద్యార్థులు!

### 16 నెలలుగా లేని సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ బోర్డు మీటింగ్!

**హైదరాబాద్,ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** సమాజంలో షెడ్యూల్డ్ కులాలకి చెందిన వారు వివక్షకి గురవుతున్నారు. వివక్షను తొలగించడం కోసం వారికి విద్యను అందించాలని ఏర్పాటు >>2



### ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా..

## 30 మందికిపైగా పౌరులు మృతి!

**కీవ్, ఏప్రిల్ 13:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి విరుచుకుపడింది. సుమీ నగరంపై జరిపిన క్షిపణుల దాడిలో 30 మందికిపైగా మృతి చెందారు. స్థానిక తాత్కాలిక మేయర్ ఆర్టెమ్ కొబ్జార్ ఈ వివరాలను వెల్లడించారు. మట్టల ఆదివారం సందర్భంగా స్థానికంగా ఒకచోట చేరిన వేళ రెండుక్షిపణి దాడులు జరిగాయని తెలిపారు. పండగవేళ మహావిషాదం చోటుచేసుకుందని >>2



### 'ఎల్‌ఆర్‌ఎస్' స్పందన

## అంతంతే

### గడువు పెంచినా స్పందన నిల్

### చెల్లించాల్సిన మొత్తాలు ఎక్కువగా ఉండటమే కారణమా?

**హైదరాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** లేఅవుట్ల క్రబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటిఎస్(వన్టైం సెటిల్‌మెంట్)కు ఆశించిన స్థాయిలో స్పందన >>2



నేలకూలిన ప్యాసేజ్ పిల్లర్స్

# నేల నానిందట.. పిల్లర్ కూలిందట!

## ముల్కలపల్లిలో మరో మేడిగడ్డ?

### ట్రయల్ రన్‌కే స్ట్రీమ్‌క్రాస్ ధ్వంసం

### ఇప్పటిదాకా ప్రజలకు తెలియకుండా దాచిపెట్టారు

### 'అవినీతిపారుదల' గుట్టురట్టు

### రూ.కోట్ల నిధులు గంగపాలు

**అశ్వారావుపేట / ముల్కలపల్లి, ప్రభాతవార్త,** ముల్కలపల్లి మండల పరిధిలోని సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ సివిల్ వర్కుల డొల్లతనం మరోమారు ఆలస్యంగా బయటపడింది. పూసుగుంట- కమలాపురం పంప్ హౌస్‌ల మధ్యన దమ్మపేట-పాల్వంచ ప్రధాన రహదా రికి కేవలం కిలోమీటర్ దూరంలో 4 వప్యాకేజ్ కింద నిర్మించిన "సూపర్ ప్యాసేజ్" పిల్లర్ నేల కూలింది. బయటినుంచి వచ్చిపడే వరదల్నుంచి కెనాల్స్‌కి రక్షణ కల్పించేందుకు అవసరమైన ప్రదేశాల్లో ఈస్ట్రీమ్‌క్రాసింగ్స్ చేపడతారు. >>2

# భూ భారతి కనీసం.. వందేళ్లుంటుంది..



### సామాన్య రైతులకు కూడా అర్థమయ్యేలా పోర్టల్

### ఉన్నతాధికారులతో సమీక్ష చేసిన సీఎం రేవంత్

### నేడు భూభారతి పోర్టల్ జాతికి అంకితం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్13:** తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా మూడు మండలాల్లో అమలుచేయనున్న భూభారతి పోర్టల్‌పై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భూభారతి పోర్టల్ సోమవారం జాతికి అంకితమివ్వనున్నట్లు తెలిపారు. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుందని ఆకాంక్షించారు.అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలని, భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భూభారతి నిర్వహణను మంచి విశ్వసనీయత కల్గిన సంస్థకు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీసీఎల్‌ఏ ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్‌డీ, రెవెన్యూశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు. సోమవారం రోజున ముందుగా 3 మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలు కానుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ప్రజల పాలిట శాపంగా మారిందని, భూ లావాదేవీలన్నింటినీ ఆన్‌లైన్ ద్వారా నిర్వహించేందుకు తీసుకొచ్చిన ధరణి పోర్టల్ సామాన్య ప్రజలకు ఇబ్బందులను తెచ్చిందని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. భూముల వివరాలను రెవెన్యూ రికార్డుల నుంచి ధరణి పోర్టల్‌లో ఎక్కించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తింది. దీంతో 20 లక్షలకు పైగా రైతులు ధరణి పోర్టల్ కారణంగా ఆగమయ్యారని ఆరోపించింది. తమ >>2

జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి -మంత్రి పొంగులేటి 6





## జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ లేవదు

### మాజీ మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** హైద్రాబాద్ నడిబొడ్డున 400 ఎకరాల భూమి కుదబెట్టి రూ. 10వేల కోట్లు అప్పు తెచ్చారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శోభ గార్డెన్‌లో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 14వేల కోట్ల రూపాయల రైతుబంధు ఎగ్గొట్టి అసంపూర్తిగా >>2

# అంబేద్కర్ జయంతి నుంచే ఎస్సీ వర్గీకరణ అమలు

### నేడు ఉత్తర్వులు విడుదల

### దశాబ్దాల డిమాండ్‌కు కాంగ్రెస్ సర్కార్ గ్రీన్ సిగ్నల్

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఆదివారం హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్. చిత్రంలో మంత్రులు దామోదర, పొన్నం, సీతక్క

**హైదరాబాద్,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 న ఎస్సి వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న వర్గీకరణ అంశం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలులోకి తెచ్చామని ఆయన తెలిపారు.ఆదివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్సీ వర్గీకరణపై వేసిన మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం ఎస్సీ వర్గీకరణ చట్టానికి తుది రూపం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించిన ఎస్సి వర్గీకరణ తొలి ప్రతిని డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు సబ్ కమిటీ ఉపాధ్యక్షుడు దామోదరం రాజ నరసింహా, పొన్నం ప్రభాకర్, సీతక్కలతో పాటు ఎస్సీ వర్గీకరణ వన్‌మెన్ కమిషన్‌కు అధ్యక్షత వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్,ఎస్.సి అభివృద్ధి శాఖా ముఖ్య కార్యదర్శి శ్రీదర్,న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.జస్టిస్ షమీమ్ మక్తర్ ఆధ్వర్యంలో కమిషన్ రూపొందించిన సిఫారసులను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన మంత్రివర్గ ఉపసంఘం వర్గీకరణ చట్టాన్నీ ఆమోదించినట్లు ఆయన చెప్పారు.ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను 59 ఎస్సీ ఉప కులాల మధ్యన ఉన్న అంతర్గత వెనుకబాటు తనాన్నీ ఆధారం చేసుకుని మూడు గ్రూపులుగా విభజించినట్లు ఆయన తెలిపారు.మొదటి గ్రూప్ లో 15 ఉప కులాలు అత్యంత వెనుకబాటుతనంలో ఉండగా,ఆ 15 కులాల జనాభా 3.288 శాతంగా ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు.ఆ జనాభా ఆధారంగా వీరికి ఒక్క శాతం రిజర్వేషన్లు వర్తింప జేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారుఅదే విదంగా రెండవ గ్రూప్ లో రిజర్వేషన్ల ఆధారంగా అంతంతమాత్రం లబ్దిపొందిన ఉప కులాలు 18 ఉన్నాయని ఎస్సీ జనాభాలో ఈ 18 కులాల జనాభా 62.74 శాతంగా ఉన్నందున వీరికి 9 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు.ఇక మూడో గ్రూప్ లో పై రెండు గ్రూప్ లతో పోల్చి చూసినప్పుడు ఒకింత >>2



## ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్న జానారెడ్డి

### నా మంత్రి పదవి విషయంలో కొందరు రాజకీయం చేస్తున్నారు..

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త:** విపక్షాలను ఎదుర్కొనే దమ్ము.. ధైర్యం.. చరిష్మా ఉన్న తనను అధిష్ఠానం గుర్తిస్తే మంత్రివర్గంలో చోటు కల్పించాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం చౌటుప్పల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి పదవిపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు ఆయన చేశారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడి లాగా జానారెడ్డి వ్యవహారిస్తున్నారని, తన కుటుంబంలో ఒకరు ఎమ్మెల్యే, మరొక్కరు ఎంపీగా ఉన్నారన్న ఆలోచనలు మర్చిపోయి తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కన్న తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రజలకు ఇచ్చిన ఆంకాంక్షలను నెరవేర్చేందుకు >>2

## అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

### ఆయన ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ బిజెపి

### కేంద్ర మంత్రి బండి సంజయ్

### బైక్ ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి



ఆదివారం కరీంనగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద పాదాభివందనం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. ఆదివారం కరీంనగర్‌లో అంబేద్కర్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కోర్టు చౌరస్తా వద్దకు బీజేపీ నాయకులతో కలిసి చేరుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్.. జై బీజేపీ అంటూనినాదాలుచేశారు. అనంతరంమీడియాతో ఆయన మాట్లాడారు. >>2


### గోదావరి, కృష్ణ భారీ ప్రాజెక్టుల్లో

# పడిపోతున్న నీటి నిల్వలు

### గత యేడాదితో జూరాల, ఆలమట్టిలో తగ్గిన నీటి నిల్వలు

### డెడ్‌స్టోరేజిలో జూరాల, ఎస్సారెస్పీ జలాశయాలు

### ఎన్ఎస్‌పిలో డెడ్ స్టోరేజి కంటే 8 టిఎంసిల నీరు అధికం



**హైదరాబాద్,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** గోదావరి,కృష్ణ నదులపై నిర్మించిన భారీ ప్రాజెక్టులు, మధ్యతరహా, చిన్న ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు త్వరితగతంగా పడిపోతుండటంతో వేసవిలో తలెత్తే నీటి ఎద్దడిని పరిష్కారంపై ఉభయ తెలుగు రాష్ట్రాల పాలకుల్లో అనిశ్చితికి తెరలేపింది. గోదావరి, కృష్ణా నదిపై ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న12 భారీ జలాశయాలు జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్,పులిచింతల, కృష్ణాడెల్టా, నిజామ్‌సాగర్, శ్రీరామ్ సాగర్, మిడ్‌మానేరు, లోయర్ మానేరు, కడెం, శ్రీపాద ఎల్లంపల్లి, గోదావరి డెల్టా రిజర్వాయర్లలో 280.44 టిఎంసిల నీటి నిల్వలు ప్రస్తుతం ఉన్నాయి.గత యేడాది కంటే 56.52 టిఎంసిలు నీరు రిజర్వాయర్లలో అధికంగా ఉన్నాయి. 223.92 టిఎంసిలు నీరు గత ఏడాది రిజర్వాయర్లలో ఉన్నాయి. గోదావరి, కృష్ణ ఉపనదులపై ఉన్న రిజర్వాయర్లు, బాలెన్సింగ్ రిజర్వాయర్లలో కూడా నానాటికిని నీటి మట్టలు తగ్గిపోతున్నాయి. కర్నాటకు, మహారాష్ట్రనుంచి మొదలు కొని ఎపి వరకు కృష్ణా పరివాహక ప్రాంతంలో తొమ్మిది , గోదావరి పరివాహకంలో తొమ్మిది మేజర్ రిజర్వాయర్లు ఉన్నాయి. లాల్‌బహద్దూర్ శాస్త్రీ ఆలమట్టి, ప్రియదర్శిని జూరాల రిజర్వాయర్‌లో ప్రమాదకర స్థాయిలో నీటినీటినిల్వలు పడిపోయాయి. జూరాల ఆయకట్టు రైతులు చివరి దశలో నీటి తడుల కోసం రేయింబవళ్ళు శ్రమిస్తున్నారు. పంట కోత దశకుచేరిన నేపథ్యంలో >>2



భోపాల్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సహకార సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

## భూ భారతి కనీనం.. వందేళ్లుంటుంది

>> భూమి తమ ఆధీనంలో ఉన్నప్పటికీ ధరణి పోర్టల్‌లో సంబంధిత రైతు పేరు ఉండేది కాదని, దీంతో ఆ భూములను క్రయ విక్రయాలు చేయలేని దుస్థితి నెలకొందని, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు అమ్ముకోలేని పరిస్థితి నెలకొందని తెలిపింది. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో దీనిని ఒక అజెండాగా పెట్టుకుని తాము అధికారంలోకి వస్తే రైతులకు రైతుల పాలిట యమకింకరగా మారిన ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడు పీసీసీ అధ్యక్షుడు, ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అందులో భాగంగా ధరణి స్థానంలో భూ భారతి పేరున నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చింది. రెవెన్యూ చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చింది. ఈ క్రమంలో భూభారతి పోర్టల్‌ను సోమవారం నుంచి అమలులోకి తీసుకొస్తున్నారు.

## ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్న జానారెడ్డి

>> ఒకరు మంత్రి పదవిని త్యాగం చేస్తే మరొక్కరు తెలంగాణ ప్రజల డిమాండ్లను నెరవేర్చాల్చిందేనంటూ పార్లమెంట్‌లో పార్టీ అధిష్టానాన్ని దిక్కరించారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధిష్టానం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రిపై దుష్ప్రచారం చేస్తున్న విపక్షాల వైఖరిని ఎండగట్టే సత్తా ఉన్న తన లాంటి వ్యక్తికి మంత్రి పదవి రాకుండా అడ్డుకోవడం దురదుష్టకరమన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి పార్లమెంట్ నియోజవకర్గంకు ఒక మంత్రికి ఇంచార్జ్ ఇచ్చినా అనేక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కోల్పోందని, తాను ఒక ఎమ్మెల్యే అయినప్పటికీ భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించే బాధ్యతలను అధిష్టానం తన భుజాలపై పెట్టిందని, అధిష్టాన అదేశాలను వమ్ము చేయకుండా భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తిరుగులేని ఆదిక్యం సాధించేందుకు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేల సంపూర్ణ సహకారంతో ఘన విజయం సాధించి పెట్టామన్నారు. దారిన పోయే దానయ్యకు మంత్రి పదవి అడగడం లేదని, నిరంతరం కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌ను కాపాడుకోవడానికి రేయింబవళ్లు శ్రమించిన తనలాంటి వ్యక్తికి క్యాబినెట్‌లో సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కల్పిస్తుందని ఆయన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా స్తబ్దతగా ఉన్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఒక్క సారిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను కుదిపేసే తరహాలోఘాటైన వ్యాఖ్యలు చేయడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కినట్లైంది.

## 'ఎల్‌ఆర్‌ఎస్' స్పందన అంతంతే

>> రావడం లేదు. చాలా మందికి డబ్బులు చెల్లించాలని నోటీసులు పంపించినప్పటికీ సదరు మొత్తాలను చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. మరికొందరు చెల్లించేందుకు వచ్చినప్పటికీ సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. లేఅవుట్లకు సంబంధించి వేలాది దరఖాస్తులు రెండవ, మూడవ నిలిచిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిసింది. సాంకేతిక సమస్యలతో వివిధ దశల్లో జరగాల్సిన ప్రక్రియ ఆగిపోతుండటంతో దరఖాస్తుదారులకు సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయి సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాఫ్ట్‌వేర్ సమస్య కారణంగా చెల్లించేందుకు సిద్దమైనవారికి ఇబ్బందులు తప్పడం లేదు. లే అవుట్‌ల క్రమబద్ధీకరణకు సంబంధించిన 25 శాతం రాయితీతో అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి మార్చి 31వ తేది చివరి తేది ఉండగా, ఏప్రిల్ 30వ తేది వరకు పొడగించారు. లే అవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రక్రియ అమలులో భాగంగా రెవెన్యూ, నీటి పారుదల శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని మున్సిపాలిటీలలో ఉన్న సమాచారంతో సమన్వయం చేసేందుకు సిజిజి(సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్)తో ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ తయారు చేయించారు. మొదట దరఖాస్తుదారుడి నుంచి దరఖాస్తు అందించిన తరువాత ఈ స్థలం ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందా, నిషేదిత జాబితాలో ఉందా అనేది ఈ సాఫ్ట్‌వేర్ పరిశీలిస్తుంది. ఎఫ్‌టిఎల్, నిషేదిత జాబితాలో లేకపోతే దరఖాస్తు అధికారుల పరిశీలనకు వెళ్తుంది. వచ్చిన దరఖాస్తులు, ఫీజు చెల్లించాలంటూ ఇచ్చిన నోటీసులు, చెల్లించిన వాటిని పరిశీలిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. వన్‌టైం సెటిల్‌మెంట్ పథకానికి మార్చి 31 నాటికే గడువు విధించింది. ఆ తరువాత ప్రభుత్వం ఏప్రిల్ 30వ తేది వరకు గడువు విధించారు. గడువు పెంచి దాదాపు రెండు వారాలు అయినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని అధికారులు అంటున్నారు. లే అవుట్ క్రమబద్ధీకరణ కోసం మొత్తం 25,67,107 దరఖాస్తులు అందాయి. వాటిలో 20,00,495 దరఖాస్తు దారులకు ఫీజు చెల్లించాలంటూ సమాచారం అందించారు.
కానీ వారిలో మార్చి నెలాఖరు నాటికి 4,58,680 మంది మాత్రమే డబ్బులు చెల్లించారు. అయితే క్రమబద్ధీకరణ చేసుకోవడానికి చాలా మంది ఆసక్తి చూపించడం లేదు. ప్రధానంగా చెల్లించాల్సిన మొత్తం ఎక్కువగా ఉండటం కారణంగా తెలుస్తుంది. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. క్రమబద్ధీకరణ చేసుకోవాలంటూ మున్సిపల్ కార్యాలయాల నుంచి ఫోన్ చేసి సమాచారం అందిస్తున్న స్పందన రావడం లేదు.

## జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ లేవదు

>> రుణమాఫీ చేసి రైతులకు రుణమాఫీ చేశామని చెప్పుకోవడం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన అన్నారు. వడ్లు కొనమని అడిగితే నూకలు బుక్కమని అన్నది బిజెపి ప్రభుత్వం కాదా అని, నూకలు ఉన్న బియ్యం ప్రజలకు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. యంగ్ ఇండియా కూల్ బ్రాండ్ అని రేవంత్‌రెడ్డి అన్నారని, ఇచ్చిన హామీలు ఎగ్గొట్టుడు, అబద్దాలు చెప్పుడు, చెట్లు నరుకుడు ఇవి రేవంత్‌రెడ్డి బ్రాండ్‌లు కాగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బ్రాండ్‌లు మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా అన్నారు. గ్రామాల్లో సన్న బియ్యం ఇస్తున్నారని, అందులో 40 శాతం నూకలే ఉన్నాయన్నారు. సహపంక్తి భోజనం పేరిట తన ఇంటి నుండి క్యారేజీ తీసుకొని బిల్డప్ ఇస్తూ ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారన్నారు. నేడు కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

**రజతోత్సవ సభను విజయవంతం చేయాలి**

ఈనెల 27న వరంగల్‌లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గజ్వేల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ నేతలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపునిచ్చారు. గజ్వేల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతిష్టాత్మకంగా సుమారు 10 లక్షల మందితో సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రజతోత్సవ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పెద్దఎత్తున తరలిరావాలని, సభ వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రాజెక్టుల్లో పడిపోతున్న నీటి నిల్వలు

>> జూరాల జలాశయం నుంచి నీటిని మరో వారం రోజులు విడుదల చేయాలి అధికారులను రైతులు ప్రాదేయపడుతున్నారు కానీ అందులో 2.92టిఎంసిల నీరు మాత్రమే ఉండటతో అధికారులు నీటి నిర్వహణను కట్టడిచేస్తున్నారు. జూరాల ఆయకట్ట పరిధిలో ఈ యేడు 34వేల వరిమాత్రమే సాగు చేశారు. నీటిని పారుదలశాఖ అధికారుల హెచ్చరికలతో జూరాల ఆయకట్ట కింద కుడిఎడమల్లో తక్కుస్థాయిలో పంటలు సాగుచేసినా వారబందీ అమలు చేసినా నీటిమట్టంవేగంగా పడిపోతున్నది. నాగార్జున సాగర్, శ్రీశైలం జలాశయాల్లో తగ్గుతున్న నీటిమట్టం మరో ఐదు అడుగుల మేర దిగువకు వెళ్తే హైదరాబాద్ తాగునీటి కోసం జలమండలి అత్యవసర పంపింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. రెండు ఉమ్మడి జలాశయాల్లో నీటి పరిస్థితి గురించి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఎప్పటికప్పుడు ఆరా తీస్తోంది. అవసరాన్ని బట్టి రెండు రాష్ట్రాలకు సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది. పోయిన యేడాది ఏప్రిల్ మూడో వారం వరకు జలాశయంలో 3.09 టిఎంసిలనీరు ఉంది. ఆలమట్టిలో గత యేడాది 34.39 టిఎంసిల నీరు నిల్వ ఉంటే ఈ యేడాది ఏప్రిల్3వ వారం వరకు 30.43టిఎంసిలు మాత్రమే నీరు అందులో ఉంది. ఆలమట్టి 129.72టిఎంసిలు, జూరాలప్రియదర్శిని 9.66టిఎంసిలు గరిష్ఠనీటిని నిలుపుకొనే సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు కానీ అందులో పూడిక కూడా ఎక్కువగా వుంది. తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, కృష్ణా డెల్టాలో గత సంవత్సరంతో పోల్చితే నీటి నిల్వలు ఎక్కువగానే ఉన్నప్పటికి నైరుతి రుతుపవన కాలం వరకు కృష్ణా బేసిన్‌తోపాటు పెన్నాబేసిన్ వరకు తాగు నీటి అవసరాలు తీర్చేందుకు ప్రస్తుత నీటి నిల్వలు ఎంతమేరకు సరిపోతాయనే అనిశ్చితి తెలుగురాష్ట్రాల్లోని నీటిపారుదలశాఖలో మొదలైంది. రెండు రాష్ట్రాలు పోటా పోటి శ్రీశైలం ఎన్ఎస్‌పి నుంచి నీటిని డ్రా చేస్తుంటే ప్రజలకు నీటి నిల్వ తెలియకుండా దుబారా చేస్తున్నారు. నాగార్జున సాగర్‌లో గత యేడాది డెడ్‌స్టోరేజిలో 132.52 టిఎంసిలు ఉంటే ఈయేడాది డెడ్ స్టోరేజి కంటే ఎనిమిది టిఎంసిలు అధికంగా 140.40 టిఎంసిల నీరు అందులో నిల్వ ఉన్నాయి. శ్రీశైలంలో 34.10 టిఎంసిలు గత ఏడాది నీటినిల్వలు ఉన్నట్లు గణాంకాలు వివరిస్తుంటే ఈ యేడాది 39.55 టిఎంసిల నీరు జలాశయంలో ఉంది. పులిచింతలలో 34.11 టింసిలు ప్రస్తుతం నీరు ఉండగా 2.23టిఎంసిలు నీరు మాత్రమే ఉంది. క్రిష్ణడెల్టా సిస్టమ్‌లో 3.07 టిఎంసిలు నీరు ఈయేడాది ఉండగా గత యేడాది 1.67టిఎంసి నీరు మాత్రమే ఉండేది. గోదావరి నదిపై మహారాష్ట్ర గైక్వార్డ్ ప్రాజెక్టు నుంచి మొదలు కొని ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి డెల్టా సిస్టమ్ వరకు గత యేడాదితో పోల్చితే రిజర్వాయర్లలో నీటినిల్వలు అత్యధికంగా ఉన్నాయి. గైక్వార్డ్ ప్రాజెక్టులో గత యేడాది 39.02 టిఎంసిలు ఉండేది, ప్రస్తుతం 63టిఎంసిలు నీరు అందులో ఉంది. సింగూర్‌లో 19.83టిఎంసిలు, నిజామ్‌సాగర్‌లో 5టిఎంసిలు నీరు నిల్వ ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గత యేడాది 9.12 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం 11.86 టిఎంసిలు అందులో అందుబాటులో ఉన్నాయి. మిడ్‌మానేరులో 7.30టిఎంసిలు, లోయర్ మానేరు డ్యామ్‌లో 7.1 టిఎంసిలు, కడెంలో 3.6టిఎంసిలు నీరు అందులో ఉంది. శ్రీపాద ఎల్లంపల్లిలో గత యేడాది 7.23టిఎంసిలు నీరు ఉండగా ఈ యేడు 9.03టిఎంసిలు నీరు అందులో ఉంది. గోదావరి డెల్టా సిస్టమ్‌లో గత ఏడాది 2టిఎంసిలు ఉంటే ఈయేడాది 3 టిఎంసిలునీరు అందులో ఉంది.

## అంబేద్కర్ జయంతి నుంచే ఎస్సీ వర్గీకరణ అమలు

>> ముందున్న 26 కులాల జనాభా 33.963 ఉండగా వారికి 5 శాతం రిజర్వేషన్లను కేటాయించినట్లు ఆయన చెప్పారు. ఎస్సీ వర్గీకరణ పై భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జస్టిస్ షమీమ్ అక్తర్ ఎక్కసభ్య కమిషన్ ఛైర్మన్ గా నియమించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కమిషన్ వేసిందే తడవుగా ఎస్సీ ఉప కులాల సామాజిక ఆర్థిక స్థితి గతులపై లోతుగా అధ్యయనం చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 8,600 పైగా వినతులు స్వకరించినట్లు ఆయన వివరించారు. అంతే గాకుండా ఎస్సీ కులాల జనాభా ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి, విద్యా అవకాశాలపై సమగ్రమైన సమాచారాన్ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదే సమయంలో వివిధ వర్గాల నుండి అభ్యంతరాలు రావడంతో కమిషన్ గడువు వ్యవధిని అదనంగా మరో నెల పెంచి అందరి అభిప్రాయాలను సేకరించినట్లు ఆయన చెప్పారుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆ తరువాత క్రమంలో కొత్తగా ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ డిమాండ్ దశాబ్దాలుగా నానుతూ వచ్చిందన్నారు. సుదీర్ఘ కాలంగా చట్టసభలలో ప్రాతినిధ్యం వహించిన తాను ఈ అంశాన్ని 1999 ప్రాంతంనుండి ప్రతీ శాసనసభ సమావేశాలలో ప్రత్యక్షంగా చూశానన్నారు. 1
అదే ఎస్సీ వర్గీకరణ పై మొన్నటి శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వర్గీకరణను ఖచ్చితంగా అమలులోకి తెస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించి చిత్తశుద్ధిని చాటు కున్నామన్నారు. అందుకు అనుగుణంగానే తెలంగాణా శాసనసభలో ఎస్సీ వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించుకోవడంతో పాటు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదించిన విషయాన్ని ఆయన ఉటంకించారుఅదే సమయంలో కమిషన్ ప్రతిపాదించిన క్రిమిలేయర్ ప్రతిపాదనను సైతం తిరస్కరించినట్లు ఆయన తేల్చి చెప్పారు. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఉప కులాల హక్కులను హరిస్తే ఏర్పడబోయే పరిణామాలను గమనించిన మీదట వర్గీకరణ ధర్మబద్ధంగా ఉండేలా తుది రూపు నిచ్చినట్లు ఆయన చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో ఎస్సీ ల జనాభా 17.5 శాతానికి చేరిందని 2026 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం ఎస్సీ లకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను పెంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం యోచన చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

## అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

>> దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే అని తెలిపారు. మనలోని అజ్ఞానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే, ఆయన ఆశయాలను కొనసాగించడమే అని అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. బీజేపీ క్రుషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చిందన్నారు. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల చేస్తామన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే అన్నారు. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33 శాతం) రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం, ఆర్టికల్ 370 రద్దు చేయడం బీజేపీ ఘనతే అన్నారు. కానీ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించిందన్నారు. 1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయ సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారన్నారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్ ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దే అన్నారు.

# జరగని మీటింగ్..

>> చేసిన ఎస్సీ గురుకుల సొసైటీ విద్యార్థులు వివక్షకు గురవుతున్నారు. ఎస్సీ గురుకుల సొసైటీలో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహించాల్సిన బోర్డు మీటింగ్‌ను గత 16 నెలలుగా నిర్వహించ లేదు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎస్సీ గురుకుల సొసైటీకి కొత్తగా బోర్డును ఏర్పాటు చేయలేదు. బోర్డు ఏర్పాటు కాకపోవడంతో అందులో తీసుకోవల్సిన విధాన నిర్ణయాలు తీసుకోకపోవడంతో విద్యార్థుల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటు.. కొత్తగా చేపట్టాలనుకున్న ఇన్షియేటీవ్స్‌ను కూడా సొసైటీ విద్యా సంస్థల్లో అమలు చేయలేకపోతున్నారు. చివరికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ( సీఎస్ఆర్) కింద ప్రముఖ టెక్ సంస్థ ఇవ్వాలనుకున్న కంప్యూటర్లను సైతం విద్యార్థులకు అందించలేకపోతున్నారు సొసైటీ అధికారులు. గత 35 ఏళ్లుగా కొనసాగుతున్న సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ ద్వారా లక్షలాది మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పిల్లలతోపాటు ఇతర బిసి, ఎస్టీపిల్లలకు సైతం విద్యను అందిస్తున్నారు. అయితే ఎస్సీ గురుకుల సొసైటీకి సంబంధించి ఏమైనా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలంటే సొసైటీ బోర్డు మీటింగ్‌లోనే తీసుకోవల్సి ఉంటుంది. బోర్డుకి సోషల్ వెల్ఫేర్ మినిష్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి వైస్‌ఛైర్మన్‌గా గురుకుల సొసైటీ కార్యదర్శి మెంబర్ సెక్రటరీగా ఉంటారు. సుమారు 9 మంది అధికారులు కమిటీ సభ్యులుగా ఉంటారు వారితోపాటు విద్యారంగానికి చెందిన ఇద్దరిని ప్రభుత్వం నామినేట్ చేయాల్సి ఉంటుంది. ఇద్దరు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేసిన తరువాత బోర్డు ఏర్పాటవుతుంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి.. 2023 డిసెంబర్ 9న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 16 నెలలు పూర్తయింది. అయితే ఇప్పటి వరకు బోర్డును ఏర్పాటు చేయలేదు.. దాంతో ఇప్పటి వరకు ఒక్క బోర్డు మీటింగ్ కూడా జరగలేదు. బోర్డు మీటింగ్ జరగకపోవడంతో గురుకుల సొసైటీలో విధానపరమైన నిర్ణయాలు ఏమీ కూడా తీసుకోలేకపోతున్నారు. గురుకులాలకి సంబంధించి ఏమైనా యంత్రపరికరాలను కొనుగోలు చేయాలన్నా .. కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందని సొసైటీ ఉద్యోగులు, సిబ్బంది.. విద్యార్థులు, సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి కొద్దిరోజుల క్రితం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన టెక్ సంస్థ ఇన్ఫోసిస్ సుమారు 4వేల కంప్యూటర్లను సొసైటీకి ఇవ్వడానికి సిద్ధపడింది. వాటిని ఇన్ఫోసిస్ సంస్థ నుంచి గురుకుల సొసైటీ సంస్థ తీసుకొని తమ గురుకుల విద్యార్థులకు పంపిణీ చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయిందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురుకుల సొసైటీకి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సొసైటీ నుంచి లేఖ రాసి కూడా సుమారు 7 నెలలు దాటినట్టు తెలుస్తోంది. సొసైటీ బోర్డుకి ఛైర్మన్‌గా సోషల్ వెల్ఫేర్ మంత్రి వ్యవహరిస్తారు. ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ శాఖను మంత్రివర్గంలో ఎవరికీ కేటాయించకపోవడంతో.. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి దగ్గరే ఉంది. అయితే ముఖ్యమంత్రి రాష్ట్ర పరిపాలనతో బిజీగా ఉండటం మూలంగా బోర్డు మీటింగ్‌ను నిర్వహించలేకపోతున్నారనే వాదనలు ఉన్నాయి. ముఖ్యమంత్రికి ఉన్న పనుల రీత్యా సమయాన్ని కేటాయించలేకపోతున్నప్పటికీ రెగ్యులర్‌గా జరగాల్సిన విధాన నిర్ణయాలను తీసుకోవడానికి బోర్డు మీటింగ్ కనీసం 3 నెలలకొకసారైనా సమావేశం కావల్సి ఉంటుంది. కానీ బోర్డే ఇప్పటి వరకు ఏర్పాటు కాకపోవడంతో.. అక్కడ తీసుకోవల్సి నిర్ణయాలు ఏవీ తీసుకోవడం లేదు. దీంతో సాధారణంగా జరగాల్సిన పనులు సైతం కొన్నింటిని వాయిదా వేసుకోవల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు చెబుతున్నారు. బోర్డు మీటింగ్ జరగకపోవడంతో ఈ ఏడాది వేసవిలో నిర్వహించాల్సిన ఇంటర్ స్పోర్ట్స్ లీగ్‌ను సైతం నిర్వహించలేకపోతున్న పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది ఎస్టీ గురుకుల సొసైటీ నిర్వహించగా.. ఈ ఏడాది ఎస్సీ గురుకుల సొసైటీ నిర్వహించాల్సి ఉంది. అయితే ఇందుకు సంబంధించిన అప్రూవల్‌ను బోర్డు మీటింగ్‌లో తీసుకోవల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు బోర్డు మీటింగ్ జరగకపోవడంతో ఈ ఏడాది నిర్వహించాల్సి ఇంటర్ స్పోర్ట్స్ లీగ్‌ను నిర్వహించలేకపోయే పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తోంది. తెలంగాణ ఎస్సీ గురుకుల సొసైటీ గత 35 సంవత్సరాలుగా తమ సేవలను కొనసాగిస్తోంది. షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, గ్రాడ్యుయేషన్ వరకు ఇంగ్లీష్ మీడియంలోనే విద్యా బోధన కొనసాగుతోంది. 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు రెసిడెన్షియల్ విధానంలో విద్య కొనసాగుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 268 విద్యా సంస్థలు గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్నాయి. వాటిలో సుమారు 1,55,000 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. అణగారిన వర్గాల పిల్లలకు ఇంకా చేయూత ఇవ్వాలంటే వెంటనే గురుకుల సొసైటీ బోర్డును ఏర్పాటు చేసి.. వెంటనే బోర్డు మీటింగ్‌ను నిర్వహించాలని అధికారులతోపాటు విద్యార్థులు సైతం కోరుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే బోర్డును ఏర్పాటు చేసి సమావేశాలను నిర్వహించి.. 2025-26 విద్యా సంవత్సరానికి అవసరమైన నిర్ణయాలను తీసుకోవాలని కోరుతున్నారు.



రాజస్థాన్‌లోని కోటాలో ఆదివారం ప్రతిపాదిత కాన్‌స్టిట్యూషన్ పార్క్ స్థలాన్ని పరిశీలిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

# నేల నానిందట.. పిల్లర్ కూలిందట

>> అందులో భాగంగానే కట్టిన నాల్గుపిల్లర్లున్న ప్యాసేజ్‌లోని ఒక పిల్లర్ గంగలో కలిసింది. ఇప్పుడు దీనిపైని శ్లాబ్ కేవలం మూడుపిల్లర్ల మీదనే బలహీనంగా నిలబడి ఉన్నది. ఇది జరిగి రోజులు గడుస్తున్నా ఆదివారం మధ్యాహ్నం దాకా బయటి ప్రపంచానికి తెలియనీయకుండా దాచిపెట్టడానికి నీటిపారుదల పెద్దలు ఉక్కిరిబిక్కిరైన్నట్లు తెలిసింది. మా వార్త ప్రతినిధులకు ఉప్పందడంతో అక్కడికి వెళ్ళి పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పిల్లర్ పూర్తిగా కూలిపోయింది. తిరిగి విధ్వంసానికి మేకప్ కొట్టి సమాజాన్ని మళ్ళీ దగా చేసేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. నేలకొరిగిన పిల్లర్ తీసేసి దాని స్థానంలో కొత్త నిర్మాణం పూర్తిచేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఐతే ఇది పడిపోయి ఎన్నిరోజులైంది ? ఈవిషయాన్ని గుట్టుగా ఎందుకుంచారు ? తదనంతర పరిస్థితులేమిటి ? ఇంజనీర్లు చెబుతున్న కారణాలు ఎంతవరకూ సహేతుకంగా ఉన్నాయి ? అనే అంశాలను చర్చిద్దాం

**నేల నానిందట-అందుకే కూలిందట**

ఓ ఇంజనీర్‌ని దీనిపై ఆదివారం సాయంత్రం 4.45 గంటలకు ఫోన్‌ద్వారా వివరాలు కోరింది. "కాలువలో ఇప్పుడు కూలిన పిల్లర్ కింది నేల భాగం నానింది అందుకే అది కూలింది". ఇదీ వారిచ్చిన సమాధానం. అంటే సాగునీటి కాలువల్లోని నేల అడుగుభాగం తడవకూడదో ఏమో మరి. ఇదసలు సాధ్యమేనా. పైగా ఆయన నెపాన్ని పూర్తిగా "సాయల్ క్యారెక్టర్" మీదకి నెట్టేశారు. ఇక్కడి మట్టిస్వభావం బలహీనంగా ఉన్నదన్నారు. అదేంటండీ., ఇంతపెద్ద కాలువలమీద పిల్లర్లు వేసేప్పుడు "సాయల్ టెస్ట్ చేయరా" అని. "ఎందుకు చేయలేదండీ చేశాం., ఈ పరీక్ష వల్ల అక్కడి నేల లూజ్‌గా ఉందని గ్రహించాకే గైడ్‌వాల్ కూడా కట్టాం కదండీ" అన్నారు. ఈ ఇంజనీర్లు ఇక్కడే దొరికిపోయారు. పిల్లర్ కూలిన ప్రాంతపు కింద నేల నానితే కాంక్రీట్ పోర్షన్ నిలబడదని, ఇక్కడి మట్టి స్వభావం బలహీనంగా ఉన్నదని వీళ్ళకి ముందే తెలుసనేది వాళ్లే అంగీకరించారు. అందుకనే ప్రివెంటివ్‌గా గైడ్‌వాల్ కట్టామంటున్నారు. అడవుల్లో అడ్డగోలు నిర్మాణాలు సాగిస్తూ దగా చేస్తున్నారని, గోదావరి ఇసుకకి బదులు పనికిమాలిన సరుకు వాడేసి పనికానిచ్చేస్తున్నారని వీలుచిక్కినప్పుడల్లా ఆధారాలతో వెల్లడిస్తున్నాం. మారుమూల ఎవడు చూస్తాడులే అనే ధీమాతో వీళ్ళు వీళ్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ అవినీతిపై వరుసకథనాలను అందించడం జరుగుతుంది.
ఈమధ్యన 10రోజుల క్రితం ట్రయల్‌రన్ వేసిన సందర్భంలో ఈ సూపర్‌ప్యాసేజ్ పిల్లర్ కూలిందని ఓ ఇంజనీర్ శెలవిచ్చారు. ట్రయల్‌రన్ అంటే గంటో రెండు గంటలో ఉంటుంది. లేదా ఐదారుగంటలనుకుందాం పోనీ. మరి ఈ కొద్దిపాటి సమయపు ప్రవాహానికే ఇలా కూలిపోతే., మరి రేపు నిరంతరం ఈ కాలువల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. అప్పుడు ఇంకెన్ని కూలిపోతాయో., ఇంకెంత విధ్వంసం జరుగుతుందో అనే అనుమానాలు రాకుండా ఉంటాయా? ఇది నిజం కూడా. పైగా ఇప్పుడు ఏదైతే పిల్లర్ నేలకొరిగిందో అక్కడి కిందినేల భాగం బలహీనంగా ఉందని అన్నారు కదా., మరి తత్తిమా 3 పిల్లర్ల భవిష్యత్తేంటో ఇంజనీర్లు బయటికొచ్చి చెప్పాలి. వీటికేం ప్రమాదం లేదని భరోసా ఇవ్వాలి. అంతే కదా మరి. ఇదే విధంగా కాలువ పొడుగూతా నాణ్యత ఏవిధంగా ఉంటుందో ఏంటో అంతా గందరగోళం. పోయిన వర్షాకాల వరదల్లో పాల్వంచ-ముల్కలపల్లి మండలాల మధ్యన ఇదే కాలువకి గండి పడ్డ విషయాన్ని మరచిపోరాదు.

**కూలినా మళ్ళీ నిలబెడతాం: సిఇ అర్జున్**

ఈ నాసిరకం నిర్మాణాలపై ముందుగా ఛీఫ్‌ఇంజనీర్ శ్రీనివాసరెడ్డిని పలుకరించే ప్రయత్నం చేయగా ఆయన వాట్సాప్‌లో స్పందించారు. తాను అమెరికాలో ఉన్నానని, అయినా అసలేం జరిగిందో తెలుసుకుంటానని మెసేజ్ పెట్టారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఈఈ అర్జున్ తో ప్రభాతవార్త మాట్లాడినప్పుడు ఆయన కొన్ని విషయాలు చెప్పారు. కూలిపోయిన మాట నిజమని, అయినా మొక్కవోని దీక్షతో తిరిగి దాన్ని నిలబెడతామన్నారు. అందుకోసం యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేశామని, ఈ ఖర్చంతా కా ంట్రాక్టరే భరించాల్సి ఉంటుందని, అయినా ఇంకా ఫైనల్ కాలేదని ఆయన పేర్కొన్నారు. ఎర్తనానడం వల్ల ఇలాంటివి సహజమని కూడా సాంకేతిక అంశాన్ని ప్రస్తావించారు.

## 16 నుంచి సిఎం రేవంత్ జపాన్ టూర్

### వెంట శ్రీధర్‌బాబు, అధికారుల బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్13:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 16న జపాన్ పర్యటనకు బయల్దేరుతున్నారు. సిఎం వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం ఈ పర్యటనలో పాల్గొంటారు. ఏప్రిల్ 16 నుండి 22 వరకు తెలంగాణ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన కొనసాగుతుంది. టోక్యో, మౌంట్‌ఫుజి, ఒసాకా, హీరోషిమాలో ముఖ్యమంత్రి బృందం పర్యటిస్తుంది. ఒసాకా వరల్డ్ ఎక్స్పో-2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తుంది. ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధుల తో ముఖ్యమంత్రి బృందం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు నిర్వహించనున్నారు.

## 30 మందికిపైగా పౌరులు మృతి!

>> సామాజిక మాధ్యమాల వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడులు నిలిపివేతకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిన తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించారని రష్యా, ఉక్రెయిన్ అగ్ర దౌత్యవేత్తలు పరస్పరం ఆరోపించుకున్న వేళ దాడులు చోటుచేసుకు న్నాయి. సుమీ నగరంపై దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకున్నారని, ఈ దాడుల్లో నివాస భవనాలు, విద్యాసంస్థలు, కార్లు వంటివి ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. పదుల సంఖ్యలో పౌరులు మృతి చెందారని చెప్పారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని డిమాండ్ చేశారు. మాస్కో సరిగ్గా ఇటువంటి ఉగ్రచర్యలనే కోరుకుంటోందని, యుద్ధాన్ని లాగుతోందని ఆరోపించారు. రష్యాపై ఒత్తిడి లేకుండా.. శాంతి స్థాపన అసాధ్యమన్నారు. మాస్కో విషయంలో చర్చలు ఎప్పుడూ క్షిపణులు, వైమానిక దాడులను నిలువరించలేకపోయాయని, ఓ ఉగ్రవాది ఏ విధంగా వ్యవహరిస్తారో.. రష్యా పట్ల అటువంటి వైఖరి అవసరమన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-04-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి ఉ.8.25
స్వాతి రా.12.13
వర్జ్యం ఉ.6.30-8.18
దు.మ.12.34-1.24, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.9.20-10.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఋణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. ఖర్చులు పెరుగుతాయి.

**కర్కాటకం :**అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు. వస్తుసేకరణ.

**సింహం:** కీలక నిర్ణయాలలో నిర్లక్ష్యం తగదు. ఖర్చులు పెరిగినా అధిగమించి ముందుకుసాగుతారు.

**కన్య :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆకస్మిక ధన, వస్తువులు లాభిస్తాయి. వాహనయోగం.

**తుల :**వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. కొత్తకార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:**సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఊహించని సంఘటనలు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మకరం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**మీనం :** బంధువర్గంతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకుంటారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 28న ఎస్ఎస్‌సి ఫలితాలు

## రేపటితో ముగియనున్న మూల్యాంకనం

### కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన పాఠశాల విద్య డైరెక్టర్ నరసింహారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 21 నుంచి ప్రారంభమైన ఎస్ఎస్‌సి పరీక్షలు ఈ నెల 4 వరకు ప్రశాంతంగా జరిగాయి. 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 7న ప్రారంభించగా రేపటి(మంగళవారం)తో ముగియనుంది. మూల్యాంకనం ముగిసిన తరువాత మిగిలిన పనులను పూర్తి చేసుకుని ఈ నెల 28న ఫలితాలను విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మూల్యాంకనం అనంతరం పనులు త్వరగా పూర్తయితే.. ఈ నెల 25న అయినా ఫలితాలను వెలువరించే అవకాశం ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగుతున్న నేపథ్యంలో.. ఈ నెల 15తో ముగింపులని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. మార్చి 21 నుంచి ఈ నెల 4 వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు.

రాష్ట్రవ్యాప్తంగా 19 సెంటర్లలో స్పాట్ వాల్యుయేషన్ కొనసాగుతోంది. 10వ తరగతి పరీక్షలకు 5.05 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించగా.. వారిలో 99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రంలో 19 కేంద్రాల్లో కొనసాగుతున్న మూల్యాంకనాన్ని పాఠశాల విద్య డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డి కొన్ని సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. రేపటితో మూల్యాంకనం ముగియనుండగా.. 28న ఫలితాల విడుదలకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# మామను చంపి తలతో పోలీసులకు లొంగిపోయిన అల్లుడు!

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఒడిశాలో దారుణం వెలుగు చూసింది. స్థానిక కియోంఝర్‌లో సొంత మామను పాత కక్షల కారణంగా దారుణంగా చంపిన అల్లుడు.. అనంతరం తలతో పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. స్థానికంగా కొనసాగే దండా నాచా అనే సంప్రదాయ నృత్యం గ్రామంలో కొనసాగుతున్నవేళ కబీ దెహురి అనే వ్యక్తి తన మామ హరిని సమీపంలో గల వ్యవసాయ పొలంలోకి తీసుకెళ్లాడు. అనంతరం తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో మామపై దాడిచేసి హత్య చేశాడు. అనంతరం మొండెం నుంచి తలను వేరు చేశాడు. దీని తరువాత తలను ఒక సంచిలో పెట్టుకుని నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి తాను తన మామను చంపానని చెప్పి లొంగిపోయాడు. అనంతరం నిందితుడిని పోలీసులు అరెస్టుచేసి తలతో పాటు వ్యవసాయ పొలంలో వున్న మొండాన్ని మార్చురీకి తరలించి విచారణ చేపట్టారు. పాత కక్షల కారణంగానే ఈ హత్య జరిగిందని నిందితుడు చెబుతున్నా ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయేమోనని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# త్రినాయ్ ఆర్థోపెడిక్ సెంటర్‌ను ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 13:** చిత్రపురి కాలనీ,పవన్ సెరెనిటీ స్క్వేర్ భవనంలో ఆదివారం త్రినాయ్ ఆర్థోపెడిక్ సెంటర్,సిరమ్ లక్స్ క్లినిక్‌లను తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సుప్రీం కోర్ట్ మాజీ సీజే జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. నిష్ణాతులైన వైద్యులతో అత్యంత నాణ్యమైన ఆధునిక వైద్యం అందించడమే ధ్యేయంగా డాక్టర్ దినేష్ సుంకర, డాక్టర్ పి.లక్ష్మి మోనిక, డాక్టర్ బి. సుస్మిత రెడ్డి ఈ ఆసుపత్రులను నిర్మించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహా దారుడు వేం నరేంద్రరెడ్డి,కేంద్ర మాజీ మంత్రి, ఏపీ శాసన సభ్యులు సుజనా చౌదరి, తెలంగాణ శాసన సభ్యులు అరికపూడి గాంధీ,సుధీర్ రెడ్డి,రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. లక్ష్మీ నారాయణ, సినిమా దర్శకుడు కె. రాఘవేంద్రరావు, బోయపాటి శ్రీను, నటులు రాజేంద్ర ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

## బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** హెచ్‌సియు భూముల మీద మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. టిజిఐఐసికి భూములు ఇచ్చిన మాట వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. టిజిఐఐసికి బాండ్స్ రూపంలో ఐసిఐసిఐ వద్ద అప్పు తెచ్చిందా లేదా? అన్నారు. ద్వైపాక్షిక ఒప్పందం చేసుకొని రుణం తీసుకున్న మాట వాస్తవం కాదా అన్నారు. ప్రభుత్వం నుండి నేరుగా రుణాలు తీసుకుంటే ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోకి వస్తాయని, అలా రాకుండా టిజిఐఐసి నుంచి రుణాలు తెచ్చారన్నారు. నిన్న కాక మొన్న కూడా 2వేల బాండ్స్ ద్వారా లోన్లు తెచ్చారని అన్నారు. హరీష్ రావు, పన్నే రావు పి అండ్ పి ఎకరాకు 74 కోట్ల నుండి 53 కోట్లకు తగ్గించారని అన్నారు. గతంలో బోఫోర్స్ కుంభకోణం ద్వారానే మీ ప్రభుత్వం కూలిపోయిన సంగతి మీకు తెలుయదా అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ఆది మాయని మచ్చగా మారిందని అన్నారు. ఇప్పుడు 170 కోట్ల కమిషన్ ఎలా ఇచ్చారో మంత్రి శ్రీధర్ బాబు చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఏ పని చేయకుండా 10 వేల కోట్ల రూపాయలు ఇచ్చారంటున్న మంత్రి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అంటూ ప్రశ్నించారు. అప్పు తీసుకోలేదు అని శ్రీధర్ బాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, వెంటనే మంత్రి క్షమాపణలు చెప్పాలన్నారు. గత 18 రోజులుగా సిఎం దీనిమీద స్పందించడం లేదన్నారు. అసెంబ్లీలో హెచ్‌సియు భూముల్లో గుంట నక్కలు ఉన్నాయన్నారు. అలా అయితే వారు ఎవరో చెప్పడం లేదన్నారు. బిఆర్ఎస్ వాళ్ళకు కేవలం బట్టకాల్చి మీద వేయడానికి బిజెపి ఎంపి ఉన్నారని చెబుతున్నారని, ఇంత వరకు ఎందుకు పేరు చెప్పలేదని ప్రశినంచారు. బిఆర్ఎస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే పేరు చెప్పాలన్నారు. మద్రాస్ చీకటి ఒప్పందంలో భాగంగానే రెండు పార్టీలు బిజెపిని బదనాం చేయాలని చూస్తున్నాయన్నారు.

# మున్నూరుకాపులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

## ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్‌పటేల్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సర్కార్ మున్నూరు కాపులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్‌పటేల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మున్నూరు కాపు మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి శ్రీనివాస్‌పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటుచేసి, ఐదు వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మున్నూరుకాపులకు మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేటలో మున్నూరుకాపులకు కేటాయించిన ఐదు ఎకరాలు, ఐదు కోట్ల నిధులు భవన నిర్మాణానికి సరిపోవని, మరో 20కోట్లు కేటాయించి, భవన నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాన్ని ఎండోమెంట్ పరిధి నుండి తొలగించి, మున్నూరుకాపులకు అప్పగించాలని, మున్నూరుకాపుల పేరు చివర పటేల్ అని ప్రభుత్వమే గెజిట్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, పరిష్కరించాలని, లేనిపక్షం పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద భారత రాజ్యాంగ పీఠికను ఉద్యోగులు, విద్యార్థుల చేత మంత్రి పఠనం చేయించారు. రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులను స్మరిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సామాజిక సాధికారత ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. పోరాడి సాధించిన హక్కులను కాపాడుకోవాలన్నారు. విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని, విద్యకు ఉండే విలువను అంబేద్కర్ ఆ రోజుల్లోనే గుర్తించారని పేర్కొన్నారు. సమాజాన్ని నిర్మించడానికి, చైతన్య పరచడానికి విద్యనే సరైన మార్గమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీ అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సి వచ్చినా తప్పకుండా అందుబాటులో ఉంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యాప్తికి, పేదల అభ్యున్నతికి అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. పేదల అభివృద్ధికి పాటు పడుతున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి ఉందని, కొత్త భవనాలకు నిధులను కేటాయించిందని, ఆ నిధులను త్వరలో విడుదల చేసేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విసి విజ్ఞప్తి చేశారు.


# బిఆర్ఎస్‌తో బిజెపి అనైతిక పొత్తు.. సర్కారుపై దుష్ప్రచారం

## బండి సంజయ్‌పై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తో బిజెపి అనైతిక పొత్తుతోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ పై టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారం గాంధీభవన్‌లో మహేష్ విలేఖరులతో మాట్లాడుతూ కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులపై చర్చకు సిద్ధమా అని బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. సన్నబియ్యం పంపిణీని బిజెపిపాలిత రాష్ట్రాల్లో ఇవ్వాలని మోడీకి లేఖ రాసే దమ్ముందా? బిసిల 42 శాతం రిజర్వేషన్ల చట్ట బద్ధత కోసం మోదీని అడిగే ధైర్యం ఉందా? దేశ వ్యాప్తంగా జనగణన తో పాటు కుల గణన చేపట్టాలని మోడీకి లేఖ రాయగలవా? అంటూ ప్రశ్నలతో మహేష్ బండిని నిలదీశారు. కేంద్రమంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడు గడుగునా అడ్డుపడడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కళ్ల సిద్ధాంతంతో అభి వృద్ధి, సంక్షేమం పనిచేస్తున్నా నిరాధార ఆరో పణలు చేస్తే సహించేది లేదు అని హెచ్చరించారు. మా సహనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దు అని సూచించారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వేల కోట్లు పన్నుల వెళ్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులు గుండు సున్నా అని ఆయన అభివర్ణించారు. కేంద్రమంత్రిని అని మర్చిపోయి సంజయ్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని ప్రకటనలో పేర్కొన్నారు. సామాన్యుల పాలిట గుదిబండలా మారిన గ్యాస్ బండ ధరలు అని వాపోయారు. పేదల కడుపులను కొట్టి కార్పోరేట్స్ కి దోచిపెట్టడమే బీజేపీ సర్కార్ విధానం అని ఆరోపించారు. తెలంగాణ సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం అని ప్రకటించారు. స్వతంత్ర భారత చరిత్రలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. సన్నబియ్యం పంపిణీకి ప్రభుత్వం ఏడాదికి 13 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలపై నిర్లక్ష్యం వీడాలి

## సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరివెద మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రాథమిక ఉన్నత పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరివెద మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎస్‌జీటీ యూనియన్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ పదివేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను భర్తీ చేయాలని, అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను యధావిధిగా అమలుచేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఏపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన వారికి వెంటనే స్థానికతను కేటాయించాలని, ఐదు డిఏలు మరియు పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలని కోరారు.

జీవో నెంబర్ 2,3,9ల ద్వారా పండిత ప్రమోషన్లలో నష్టపోయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు న్యాయం జరగాలని, 2003 డిఎస్‌సీ ద్వారా ఎంపికయిన ఉపాధ్యాయులందరికీ మెమో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌జీటియూ సంఘం ఏర్పడిందే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసమని, ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేయటంలో ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయం, సంక్షేమానికి రూ.2,273 కోట్లతో ప్రతిపాదనలు

## కేంద్రం నుండి అధిక నిధులు రాబట్టడంపై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రానికి 2,273 కోట్ల రూపాయల మేర రాబట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు దీనికి సంబంధించిన ప్రతిపాదనలను వ్యవసాయ శాఖ రూపొందించింది. తద్వారా కేంద్రం నుండి వీలైనన్ని ఎక్కువ నిధులు రాబట్టడంపై రాష్ట్ర సర్కార్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. కేంద్రం అమలు చేస్తున్న రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధపెట్టిన వ్యవసాయ శాఖ ఇందుకు 2,273 కోట్ల రూపాయలతో రూపొందించిన ప్రతిపాదనలను రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ డాక్టర్ గోపి ఢిల్లీలో కేంద్రానికి సమర్పించే పనిలో నిమగ్నమయ్యారు. తద్వారా ఈ ప్రతిపాదనలకు ఆమోదింప చేసే ప్రయత్నాలు చేయనున్నారు. కాగా రాష్ట్రాలు తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించటానికి కేంద్ర ప్రభుత్వం సౌలభ్యం కల్పిస్తోంది. రాష్ట్రాలు తయారు చేసిన సంబంధిత ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసి 60:40 నిష్పత్తిలో (కేంద్రం:రాష్ట్రం) నిధులు మంజూరు చేస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు అతంత మాత్రంగా ఉండటంతో తెలంగాణలో ఈ పథకం అమలు నిలిచిపోయింది. ఈ పథకం వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి సహాయపడుతుంది, వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది, వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి సహకరిస్తుంది. అలాగే వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధిని ప్రోత్సహించడం, వార్షిక వృద్ధిని సాధించడం, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం, వ్యవసాయ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ యొక్క వివిధ పథకాలను విలీనం చేయడమే లక్ష్యంగా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. 2015–16 నుండి ఈ పథకం యొక్క నిధుల సరళిని కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య 60:40 నిష్పత్తిలో మార్చారు. ఈశాన్య రాష్ట్రాలు మరియు హిమాలయ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో నిధులు కేటాయిస్తారు. అదే కేంద్రపాలిత ప్రాంతాలకు 100 కేంద్ర గ్రాంట్ కేటాయిస్తారు.

# రాజ్యాంగం రక్షణ, అమలు బిజెపికే సాధ్యం

## మెదక్ ఎంపి రఘునందన్‌రావు



మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేది అమలు చేసేది నూటికి నూరు శాతం బిజెపి పార్టీయేనని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్‌తో కలిసి జ్యోతులను వెలిగించి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సమున్నత అశయాలను బిజెపియే కొనసాగిస్తుందన్నారు. కుల గణన చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కారు మంత్రి వర్గంలో 10 మందికి గానూ ఇద్దరికి ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.

కేంద్ర కేబినెట్‌లో మోడీ 27 మంది ఓబిసిలు, 12 దళితులు, 8 మంది మహిళలకు అవకాశం కల్పించారని తెలిపారు. దళితున్ని సిఎం చేస్తానని మోసం చేసిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంతో దళిత, మైనార్టీ, గిరిజన బిడ్డలను రాష్ట్రపతిగా అవకాశం కల్పించిందన్నారు. పేదలకు న్యాయం చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. 5 దశాబ్ధాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కారు అంబేద్కర్‌కు భారత రత్న ఇవ్వకుండా విస్మరించిందన్నారు. వాజ్‌పాయ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు భారత రత్న ఇవ్వాలని పోరాటం చేసింది బిజెపియేనని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తు గడువును పొడిగించాలి

## ప్రభుత్వానికి డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ యువతకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువును మరొకసారి పొడిగించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ప్రభుత్వం డిమాండ్ చేసింది. సర్టిఫికెట్ జారీలో ఆలస్యం అవుతున్నందున గడువును మరోసారి పొడిగించాలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని, ఆది, సోమవారాలు సెలవులు కావడంతోపాటు సైట్ ఓపెన్ కాకపోవడంతో యువత ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక రోజులుగా యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నా సైట్ మొరాయించటం, సర్వర్ బిజీ వల్ల కొద్ది మందికి మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం దొరుకుతుందన్నారు. యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవ, మీ సేవ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు పడికాపులు కాస్తున్నారని అన్నారు. ఏమైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. రెవెన్యూ అధికారులు సైతం కుల, ఆదాయ సర్టిఫికెట్‌లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలని కోరారు. దరఖాస్తు గడువు నేటి(ఏప్రిల్ 14)తో ముగుస్తుండడంతో యువత ఆందోళన చెందుతున్నారని.. కావున ప్రభుత్వం స్పందించి దరఖాస్తు తేదీని మరొకసారి పొడిగించాలని రమేశ్, వెంకటేష్ డిమాండ్ చేశారు. పథకం అమలులో దళారీలు,రాజకీయ పార్టీల నేతలకు అవకాశం లేకుండా అర్హులైన యువత అందరికీ పారదర్శకంగా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.



ధన్వాడలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

# అధికలోడ్ నియంత్రణకు ప్రభుత్వం కృషి

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వేసవిలో అధిక లోడ్‌ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం మంత్రి శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడ సబ్‌స్టేషన్‌లో అదనపు 5ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సుమారు కోటి రూపాయలతో అందన వేసి పనులు పూర్తి కాగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్‌ఈ మల్లులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భూపాలపల్లి డిఈ పాపిరెడ్డి, ప్రొటెక్షన్ ఏడీఈ ప్రశాంత్, కాటారం ఏడీఈ నాగరాజు, కాటారం ఏఈ ఉపేందర్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కాంత్, ధన్వాడ మాజీ సర్పంచ్‌లు కొరెంగల తిరుపతిరెడ్డి, జంగిలి నరేష్, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య శాంతిచర్చలు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు శాంతి సంభాషణ కమిటీ కీలక లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** ఛత్తీస్‌గఢ్‌తో పాటు మొత్తం ఐదు రాష్ట్రాల పరిధిలోని మావోయిస్టులు, భద్రతా బలగాలు కాల్పుల మోత మోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిపిఐ(మావోయిస్టు) పార్టీ, భద్రతా బలగాల మధ్య కాల్పుల విరమణ,శాంతి చర్చలకు శాంతి సంభాషణ కమిటీ ఏర్పడింది. ఈ మేరకు ఈ కమిటీ కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. కమిటీకి చెర్మన్‌గా జస్టిస్ చంద్రకుమార్(రిటైర్డ్ జడ్జీ), ఉపాధ్యక్షుడుగా జంపన్న అలియాస్ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ప్రొ.హరగోపాల్, కన్వీనర్‌గా దుర్గా ప్రసాద్, కో కన్వీనర్లుగా జయ వింధ్యాల, డాక్టర్ తిరుపతయ్య, బాలకిషన్‌రావు,కందుల ప్రతాప్‌రెడ్డి ఉన్నారు. లేఖలో శాంతి సంభాషణ కమిటీకి తాము కన్వీనర్తమని పేర్కొన్నారు. శాంతి సంభాషణ కమిటీ పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. మావోయిస్టు పార్టీ, భద్రతా బలగాల మధ్య కాల్పుల విరమణ,శాంతి చర్చలు జరపడమే ఉద్దేశంగా కమిటీ ఏర్పడిందని పేర్కొన్నారు. సెంట్రల్ ఇండియాలో మావోయిస్టు పార్టీ సాయుధ సభ్యులు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ దళాలకు మధ్య జరుగుతున్న హింస కారణంగా సాధారణ పౌరులు,గిరిజన వర్గాలు తమ జీవించే హక్కును కోల్పోతున్నాయని లేఖలో ప్రస్తావించారు. ఐదు రాష్ట్రాల పరిధిలో ప్రజలు నిరంతరం రక్తపాతం మధ్య జీవిస్తున్నారనే వార్తలతో కలవరపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిని కోరుకునే ప్రజాస్వామ్యవాదులుగా మావోయిస్టు పార్టీ గెరిల్లాలకు ప్రభుత్వ దళాలకు మధ్య జరుగుతోన్న సంఘర్షణను నివారించడానికి కాల్పుల విరమణ,శాంతి చర్చలు మాత్రమే ఏకైక మార్గామని తాము నమ్ముతున్నామని అన్నారు. ఇరు పక్షాల కాల్పుల విరమణకు కట్టుబడి ఉండేందుకు శాంతి చర్చల మార్గంలోకి రావడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాలని హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నట్లుగా తెలిపారు.

# పథకం ప్రకారమే మజ్లిస్‌తో తలపడుతున్న బిజెపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో బిజెపి ఓ పథకం ప్రకారం మజ్లిజ్‌తో తలపడుతోంది. ఎంఐఎం, బీజేపీ మాత్రమే బరిలో ఉన్నా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ సీటును దక్కించుకోవాలని బిజెపి విశ్వప్రయత్నం చేస్తోంది. ఈ ఎన్నికలో పోటీకి దూరంగా ఉండడంతో పరోక్షంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఎంఐఎంకు మద్దతుగా నిలుస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 112 ఓట్లు ఉన్నాయి. మెజార్టీ ఓటర్లు జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లే. ఇందులో బీజేపీ తరపున గెలిచిన వారు 23 మంది ఉండగా, వాళ్ళలో నలుగురు పార్టీని వదిలేసి వెళ్ళిపోయారు. ఇక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎక్స్ అఫిషియో రూపంలో బీజేపీకి ఆరుగురు సభ్యుల బలం ఉంది. అలా మొత్తంగా చూసుకుంటే బీజేపీ బలం 29గా కనిపిస్తున్నా, దానిలో నుంచి పార్టీ మారిన వారిని తీసేస్తే కాషాయ దళానికి నికరంగా 25 ఓట్లు ఉన్నాయి. అదే సమయంలో అటు ఎంఐఎంకు 50 మంది సభ్యుల బలం ఉంది.

బీజేపీకి సరిపడా సంఖ్యా బలం లేకున్నా అభ్యర్థిని పోటీకి పెట్టింది. గెలవకపోయినా తమకు ఉన్న బలం కంటే ఎక్కువ ఓట్లు తెచ్చుకోవాలన్నది బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. ఎంఐఎంతో పోటీపడి అందరి దృష్టిని ఆకర్షించడం ద్వారా బిజెపి మరింత ప్రజాదరణ పెంచుకోవాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అంతే కాకుండా ఎంఐఎంకు వ్యతిరేకంగా ఇతర పార్టీల కార్పొరేటర్లను వీలైనంత వరకు తమ అభ్యర్థికి ఓటేయాలని కోరే అవకాశం ఉంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ ముందుకెళుతున్న తీరు రోజు రోజుకీ చర్చనీయాంశంగా మారుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం తమ అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండీ(మాజీ ఎమ్మెల్సీ)ని బరిలోకి దింపితే, ఆయనకు పోటీగా బీజేపీ గౌతమ్ రావును అభ్యర్థిగా నిలబెట్టి రంగంలో దింపింది. ఈ ఎన్నికతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నిజస్వరూం ఏంటో ప్రజలు తెలిసిపోతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సైతం చెప్పారు. మరో వైపు ఈ ఎన్నికను హిందుత్వం, ఎంఐఎంగా చూడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కూడా బిజెపీ వ్యూహం ఏమిటనేది వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ విషయంలో బీజేపీ తన అభ్యర్థిని ప్రకటించగానే గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రగా వ్యతిరేకించారు. పార్టీ రాష్ట్ర నేతలపైనా విమర్శలు చేశారు. రాజాసింగ్‌లో ఉన్న అసంతృప్తిని చల్లార్చి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం పని చేయాలని బండి సంజయ్ కలిసి చర్చించడం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భేటీ తర్వాత తమకు పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని బండి సంజయ్ తనకు పెద్దన్నలాంటి వారు అని రాజాసింగ్ వ్యాఖ్యానించడంతో అసంతృప్తిని చల్లార్చినట్లు అయ్యింది. రాజాసింగ్, బండి సంజయ్‌లు హిందుత్వం పేరుతో ముందుండి నడిపించేందుకు అవగాహన చేసుకున్నారని, ఈ దిశగా ఇద్దరు కలిసి పనిచేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలుస్తోంది.

# అంబేద్కర్ పేరెత్తే అర్హత బిజెపి నేతలకు లేదు : బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, ఏప్రిల్13, ప్రభాతవార్త:** పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అంబేద్కర్ ను అవమానించారని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత బిజెపి నేతలకు లేదనిఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ అన్నారు.దేశం యావత్ బిజెపి నేతల తీరును, అహంకారాన్ని, నిరసించాయని గాంధీభవన్‌లో విలేఖరులతో ఆదివారం మాట్లాడుతూ అన్నారు.దేశ ప్రజలంతా నిరసనలు వ్యక్తం చేయడం, రాజకీయంగా విమర్శలు రావడంతో బిజెపి మళ్ళీ అంబేద్కర్ జపం పట్టుకుందని అన్నారు.ఎన్ని జిమ్మిక్కులు చేసినా,మీరు రాజ్యాంగ వ్యవస్థలను, రాజ్యాంగ నిర్మాతను ఏ విధంగా అవహేళన చేస్తున్నారో దేశ ప్రజలంతా చూస్తున్నారని తెలిపారు..ఇప్పుడు అంబేద్కర్ విగ్రహాలకు బిజెపి నేతలు పాలాభిషేకం చేయడం, శుద్ధి చేయడం విడ్డూరంగా ఉంది అని ఆయన ఎకసెక్కాలు చేశారు.ముందు అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు.ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహాలకు శుద్ధి కార్యక్రమం చేయాలని సూచించారు.

వార్త

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.

- మహాత్మాగాంధీ

# చరిత్రాత్మకం


నాలుగు దశాబ్దాలుగా సంక్లిష్టమైన ఆయా రాష్ట్రాల గవర్నర్ల వ్యవస్థాగత సంక్షోభాల పరిష్కారంలో ఈ దేశ అత్యున్నత ధర్మాసనం కీలక ముందడుగు వేసింది. పరిశీలనకు గవర్నర్లకు రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులు పరిష్కారానికి, ఒకవేళ అక్కడి నుండి రాష్ట్రపతికి పంపితే వాటి పరిష్కారానికి తగిన గడువులను నిర్ణయిస్తూ సుప్రీం కోర్టు ధర్మాసనం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలు సజావుగా పాలించుకునే అవకాశం చిక్కింది. రామ్ లాల్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఎన్టీయార్ ప్రభుత్వాన్ని కూల్చినప్పటి నాటి నుంచి ఇప్పటి వరకు ఆ వ్యవస్థలో ఎందుకో అనవసర సంక్షోభాలు మొదలయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200, 201లకు సహేతుకమైన భాష్యంతో సుప్రీమ్ కోర్టు ఐదు రోజుల క్రితం ఇచ్చిన శుక్రవారం నాడు రాత్రి సుప్రీంకోర్టు వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి విషయాలలో తేడాలు అంతకు ముందు కూడా ఉన్నా పట్టింపులు ఉండేవి కావు. హుందాగా ఉండీ లేనట్లు ఉపసంహారణ జరిగేవి. అప్పట్లో వివాదమనబడే స్థాయిలో ఏ అంశమూ బయట పడలేదు. ఎన్టీఆర్ తిరుగుబాటుతో అసలా వ్యవస్థ అనవసరమన్న వాదన బలంగా వినిపించింది. విపక్ష పార్టీలు గొంతెత్తి అరిచాయి. నిజానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను సజావుగా నడిపించే చోదక శక్తిగా పని చేయాల్సిన గవర్నర్ వ్యవస్థ తమకు ఉన్నాయనుకుని భావించే ప్రత్యేక అధికారాలను చేత బుచ్చుకొని అభివృద్ధి నిరోధక నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఆ వ్యవస్థ వివాదాస్పదమౌతూ వచ్చింది రాజకీయ పార్టీల ప్రస్తావన, నేపథ్యమూ లేకుండా ఉనికిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ పెద్దదిక్కుగా ఉంటారు. ఆ వ్యవస్థ అలా నడవవలసిందే. కానీ తమకేవో అధికారాలు ఉన్నందున తమ జోక్యంతో ఏదైనా చేయగలమన్న ధోరణితో గవర్నర్లు వ్యవహరించడం వల్ల ప్రభుత్వాలకు, గవర్నర్లకు మధ్య ఓ సున్నితమైన విభజన రేఖ ఏర్పడి పోయింది. అది ఇరు వర్గాలకు ప్రతిష్ఠాత్మకంగా దారి తీసిన సందర్భాలు లేక పోలేదు. వారి మధ్య మౌన పోరాటాలు సాగిన విషయమూ తెలిసిందే. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు తానున్నానని భరోసా కల్పిస్తూ గవర్నర్ల పెద్దరికపు వ్యవస్థగా ఉండే స్థాయి నుంచి రాను రాను అలాంటి గౌరవప్రదమైన పరిస్థితులు మారిపోయాయి. రాజకీయ నాయకులే గవర్నర్‌లుగా నియమితులవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయనే అపప్రధ కూడా లేక పోలేదు. కేంద్ర ప్రభుత్వంతో అంటకాగే వారే గవర్నర్లుగా ఉండటం వల్లనే వారి ఆలోచనా విధానం గవర్నర్ వ్యవస్థను చికాకు పెట్టాయనే ఆరోపణలు ఉన్నాయి. కాగా నిన్న మొన్నటి తమిళనాడు ప్రభుత్వ పాలనకు గవర్నర్ పాత్ర ద్వారా కలిగిన అడ్డంకులతో అక్కడి డిఎంకె ప్రభుత్వం సుప్రీంకోర్టు తలుపు తట్టింది. అసలు సిసలు కీలకం ఇక్కడే మొదలైంది. కాగా ఈ తీర్పు పట్ల సర్వత్రా హర్షామోదాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వాలు ప్రతిపాదించే బిల్లులు ఆమోదించే విషయంలో గవర్నర్లు అత్యుత్సాహం చూపరాదని వారికున్న పరిమితులను సుప్రీంకోర్టు నిర్దేశించడం ఇక్కడ చెప్పుకోదగిన విషయం. సంక్షోభానికి పూరా పరిష్కారంగా ఈ అంశానికి సంబంధించిన అన్ని విషయాలను కూలంకషంగా చర్చించి ఆఖరికి రాష్ట్రపతికి కూడా డెడ్ లైన్ విధిస్తూ తీర్పునిచ్చిన న్యాయమూర్తులు అభినందనీయులు. దీంతో గవర్నర్ వ్యవస్థకు సంబంధించి మరే అంశమూ వివాదాస్పదమయ్యే వీలులేని పరిస్థితిని చేరుకోవడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదిత బిల్లులు గవర్నర్లకు పంపినప్పటికీ ఆ బిల్లు రాష్ట్రపతికి పంపితే మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీం ధర్మాసనం రాష్ట్రపతికి గడువు విధించింది. బిల్లులకు నిర్దేశిత గడువునిస్తూ సుప్రీంకోర్టు ఈ తరహా తీర్పు నివ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. సుప్రీం తీర్పు నేపథ్యంలో తమిళనాడు శాసనసభలో పెండింగ్‌లో ఉన్న బిల్లులకి ఆ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. పూర్తి స్థాయిలో వాటిని ఆమోదించుకోవచ్చని సుప్రీమ్ కోర్టు ఆదేశించడంతో తమిళనాడు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ తీర్పు గవర్నర్ల వ్యవస్థలోఉండే అస్పష్టమైన అంశాలకు సరైన క్లారిటీనిచ్చింది. రాష్ట్రపతి వద్ద ఒకవేళ మూడు నెలలు దాటి ఏదైనా ఆలస్యం జరిగితే అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రాలకు తెలియజేయాలి. రాష్ట్రాల సైతం గవర్నర్లు రాష్ట్రపతికి సహకరించాలని బిల్లులపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించింది. రాష్ట్రపతి, గవర్నర్‌లు ఇలా తమ పరిశీలనకు వచ్చే బిల్లులను ఆమోదించకుండా నిలిపి ఉంచితే తప్పనిసరిగా న్యాయసమీక్షకు అవకాశం ఇచ్చినట్లేనని సుప్రీమ్ కోర్టు వ్యాఖ్యానించింది. రాజ్యాంగ చరిత్రలోనే ఈ రకమైన సూచనలు సుప్రీం కోర్ట్ నుండి రావడం తొలిసారి. సుప్రీం తీసుకున్న ఇలాంటి నిర్ణయాలు కారణంగా తమిళనాడులో రెండేళ్లుగా నిలిచి ఉన్న చట్ట సవరణలు ఇప్పుడు కార్యరూపం దాల్చడం శుభ సూచికం. నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేనప్పుడు కూడా ఆయా రాష్ట్ర ప్రభు త్వాలు మాండమస్ రిట్ దాఖలు చేసుకోగల అవకాశమూ ఇచ్చింది. సమస్య, పరిష్కారము, దానికి కూలంకష విశ్లేషణా ఈ తీర్పులోనే ఉండడం వలన ఇక గవర్నర్ల వ్యవస్థ ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చేయుతగా ఉంటుందని ఆశిద్దాం!

నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.



ఆల్బర్ట్ కామూ

మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప జ్ఞానం అతని కోసం అన్వేషించదు.



పాస్కల్

# ప్రజావాక్కు



## అతివేగం ప్రమాదకరం

**అతివేగం**, మద్యంసేవించి వాహనంనడపడం ఇలా ఎన్నో ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. సీసీటీవీ కెమెరాలు, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటిప్రమాదాలకు సంబంధించిన ఎన్నో వీడియోలు సోషల్ మీడియాలో వేదికగా వైరల్ అవుతున్నాయి. అయినా ప్రజలలో మార్పు రావడంలేదు. ఈ మధ్య కాలంలో యువత బైక్‌లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకుకేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖవారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగంతో తమ మోటార్ బైక్‌లను నడుపుతూ పలు ప్రమాదాలకు కారణమవుతున్నారు. సెల్‌ఫోన్‌డ్రైవింగ్, ముగ్గురు, నలుగురుప్రయాణించడం వంటివి సర్వ సాధారణమైపోయాయి.

- సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సుప్రీం తీర్పు

**గవర్నర్**కు రాష్ట్రాలకు మధ్యజరుగుతున్న ఘర్షణ పూర్వక వాతావరణంలో సుప్రీమ్‌కోర్టు ఒకతీర్పునుఇచ్చింది. అయితే ఇది ఒంటెద్దు పోకడపోతున్న కేంద్ర ప్రభుత్వానికి షాక్ లాంటిది. తమిళనాడు, ఢిల్లీ, కాశ్మీర్, కేరళ, లాంటి రాష్ట్రాలలో అపరిమితమైన అధికారాలు చేలాయించవచ్చు అని, తామే సర్వం అని భావించి పని చేసిన గవర్నర్‌ల తీరుపై విమర్శలు గుప్పిస్తూనే వారి అధికార పరిమితులను మరొకసారి గుర్తు చేసింది, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే మిన్నఅని తన తీర్పు ద్వారా మరొకసారి రుజువు చేసింది అందుకుతనకుగల అసామ్యమైన అధికరణ142ను వాడుకొని తీర్పును ఇవ్వడం గొప్పతనాన్ని స్ఫూర్తిని చాటింది.

-భారత అవినాష్, జనగామ

## మద్దతు ధర కల్పించాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన కందులు, వేరుశనగ మార్కెట్ యార్డ్‌లకు తీసుకు రావడం జరిగింది. రైతులు మార్కెట్ యార్డులలో మద్దతుధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎదురు చూస్తున్నారు. కానీ సరైన ధరలేదని వాపోతున్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి రైతులనుంచి మద్దతుధరకుకొనుగోలు చేసేవిధంగా సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## బస్సులకు అనుమతి ఇవ్వాలి

**హన్మకొండ** జిల్లా నయీమ్ నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతో నిర్మితమైన బ్రిడ్జి పనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెలరోజుల నుండి రాకపోకలుసాగిస్తున్నాయి. కానీ అధికారులు ఆర్టీసీ బస్సులను ఈబ్రిడ్జి మీద నుండి నడపకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హనుమకొండ నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్, సిద్దిపేట, సిరిసిల్ల, కరీంనగర్ వేములవాడకు వెళ్లే బస్సులు వయా ములుగు రోడ్డు పెద్దమ్మ గడ్డ హనుమాన్ నగర్ నుండి వెళ్లడం వల్ల అదనంగా డబ్బులు చెల్లించడంతోపాటు సమయం అంతా వృధా అవుతుంది. బ్రిడ్జి పనులు పూర్తయి అన్ని వాహనాలు నడుస్తుంటే ఆర్టీసీ బస్సులు ఎందుకు అనుమతించడం లేదో అర్థంకావడం లేదు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నయీమ్ నగర్ బ్రిడ్జి మీద నుండి బస్సులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లి జిల్లా

## పెన్షన్ పెంచండి

**పంతొమ్మిదివందల** యాభైనాలుగు చట్టం పార్లమెంట్ సభ్యులకు జీతాలు పెన్షన్ పెంచుటకు రూపొందించబడినది. సీనియర్ సిటిజన్స్‌కు రైల్వేరాయితీలను పునరుద్దించుటకుఇప్పటికే రైల్వే టికెట్లలలో ఎక్కువ రాయితీలు కల్పిస్తున్నామనిపలు సందర్భాల్లో తెలియజేస్తున్నారు. ఉద్యోగుల జీతభత్యాలు పెంచుటకు రకరకాల కమిటీలను వేసి వాటి నివేదికలను పరిశీలించి పెంచుట సాధ్యంకాదని తెలియజేస్తుంటారు. కనీసం కరవు భత్యం కూడా సమయానికి ఇవ్వడంలేదు. 1998 బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలు చేయటంలో శ్రద్ధ చూపడం లేదు. ప్రతి మూడేళ్లకు ఒకసారి పెన్షన్ సమీక్ష చేసి పెంచుటకు నిర్ణయం తీసుకున్నా 27సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఒక్కసారి కూడా పెన్షన్ పెంపుదల చేయలేదు.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## కోనోకార్పస్ చెట్లను తొలగించాలి

**కరీంనగర్** కార్పొరేషన్‌లోని ఆయా రోడ్లప్రాంతాల్లోఉన్న ప్రమాదకరమైన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని వాటి స్థానంలో మంచిపూలు, పండ్లమొక్కలు నాటాలన్నారు. పచ్చదనం కోసం మొక్కలు నాటడం బాగుందని, కానీ కోనో కార్పస్ వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వీటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

-సింగు. లక్ష్మీనారాయణ చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# సాంకేతిక ప్రపంచం సంభ్రమాశ్చర్యం

*ప్రపంచ జనాభాలో సుమారు 60 శాతం మంది సోషల్ మీడియా ఉపయోగిస్తున్నట్టు తాజా నివేదికలు సూచిస్తున్నాయి. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి శతవిధాలా ప్రయత్నించినా దక్కని ఫలితం సోషల్ మీడియాకు మాత్రం దక్కింది. డిజిటల్ ప్రపంచంలో నిరక్షరాస్యులు కూడా భాగస్వామ్యం వహించడం ఆశ్చర్యకరమైనా, ప్రజల ఆసక్తి డిజిటల్ ప్రపంచాన్ని అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్‌ఫోన్లను ఎలా వినియోగించుకోవాలో, అలా వినియోగించుకోవడం లేదు. విలాసాలకు, వినోదాలకు, రాజకీయ కార్యకలాపాలకు, శృంగార దృశ్యాల వీక్షణకు, బెట్టింగులకు వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను, మొబైల్ ఫోన్లను, నిర్మాణాత్మకంగా, సమాజ ప్రగతికి, వ్యక్తి గత అభివృద్ధికి, విద్యకు, ఉపాధికి, ఉన్నతమైన కెరీర్ నిర్మాణానికి సక్రమమైన పద్ధతిలో వినియోగించుకోవచ్చు.*



సుంకవల్లి సత్తిరాజు

చందమామ, బొమ్మరిల్లు కథల పుస్తకాల్లో చదివిన ఊహాత్మకమైన కథలు, కల్పనలు, మన చిన్నతనంలో మన పెద్దలు చెప్పిన విచిత్రమైన కథలు వర్తమానంలో వాస్తవ రూపం ధరిస్తున్నాయి. సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నాయి. వైర్‌లెస్ టెలికమ్యూనికేషన్ వ్యవస్థలు మానవాళిని ఒక అద్భుతమైన ప్రపంచంలోకి తీసుకుపోతున్నాయి. కొన్నిదేశాలకు, కొన్ని నగరాలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక సాంకేతిక సేవలు నేడు ప్రపంచమంతా చక్కర్లు కొడుతున్నాయి. సాంకేతిక రంగం అందిస్తున్న పలు సేవలను ఆస్వాదిస్తున్న ప్రజల అనుభవాలను, అనుభూతులను గురించి వర్ణింపశక్యంకాదు. ఒకప్పుడు ఉత్తరాలద్వారా సమాచారం తెలుసుకునేవారు. టెలిఫోన్ ఆవిష్కరణతోకొంత వరకు సమాచార సేకరణ సాధ్యమైనప్పటికీ, అది కూడా పూర్తిగా అందరికీ అందుబాటులో ఉండేదికాదు. ఏది ఏమైనప్పటికీ టెలిఫోన్ ఆవిష్కరణ తర్వాత కాలక్రమంలో కమ్యూనికేషన్ వ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుత ప్రపంచం డిజిటల్ యుగంలోకి ప్రవేశించింది. కృత్రిమ మేథ (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్) వేళ్లూనుకుంటున్నది. డీప్ సేక్ ఎన్ విడియాకు పోటీగా సాంకేతిక విప్లవం సృష్టిస్తున్నది. గ్రోక్ సాంకేతికంగా ఇతర కృత్రిమ మేథస్సు సంబంధించిన సంస్థలకు సవాళ్లు విసురుతున్నది. ఎన్నో యూట్యూబ్ ఛానెళ్లు విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఫుడ్ యాప్‌లు, రోడ్డు, రైల్వే, విమాన ప్రయాణాల కోసం ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థకు మొబైల్ ఫోన్లు వినియోగపడుతున్నాయి. ఆర్థిక వ్యవహారాల కోసం బ్యాంకులకు వెళ్ళవలసిన అవసరం లేదు. ఎ.టి.యం కార్డులతో పనిలేదు. బ్యాంకులకు వెళ్లి గంటల తరబడి క్యూలలో నిలబడే అవసరం అంతకంటే లేదు. ఆన్లైన్ ట్రాన్సాక్షన్ల కోసం నెట్ బ్యాంకింగ్, పేటీయం, ఫోన్ పే, గూగూల్ పేలు అందుబాటులోకి వచ్చి, అరక్షణం ఆలస్యం కాకుండా ఆర్థిక వ్యవహారాలు చక్కగా జరిగిపోతున్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో ఫేస్బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రాం, ట్విట్టర్, ఎక్స్ మొదలైనవి ప్రపంచాన్ని క్షణాల్లో మన ముందుంచుతున్నాయి. జరిగిన, జరుగుతున్న సంఘటనలపై ప్రపంచ ప్రజల అభిప్రాయాలను పంచుకోవడంలో సామాజిక మాధ్యమాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. నేడు సోషల్ మీడియాను ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వినియోగిస్తున్నారు. ఇది ప్రపంచ జనాభాలో సగం కంటే ఎక్కువ. ఇంత బహుళ ప్రాచుర్యం పొందిన సోషల్ మీడియాను సుమారు 59శాతం మంది వివిధ అవసరాలకు వినియోగిస్తున్నారు. 80శాతం పైగా అమెరికన్లు సాంఘిక మాధ్యమాన్ని ఉపయోగిస్తున్నారు. చైనాలో 100కోట్లమంది సోషల్ మీడియా యూజర్లున్నారు. చైనాలో ఫేస్‌బుక్ యూజర్ల సంఖ్య మిలియన్ల సంఖ్యలో ఉంది. అయితే ఇతర దేశాల్లో దీని వినియోగం ఎంతో అధికం. సోషల్ మీడియా ప్లాట్ ఫాం వ్యాపారాభివృద్ధి కోసం, వాణిజ్య ప్రకటనల ద్వారా ఆదాయం సమకూర్చుకోవడం కోసం, ఉపాధి అవకాశాల కోసం, కెరీర్‌ను తీర్చిదిద్దుకోవడం కోసం ఉపయోగపడుతున్నది. తమ ప్రతిభ కేవలం నాలుగు గోడల మధ్య నలిగిపోకుండా ప్రపంచానికి పరిచయం చేయడం కోసం చాలామంది సాంఘిక మాధ్యమాలను వినియోగిస్తున్నారు. సాంఘిక మాధ్యమాల ద్వారా ధనార్జన చేస్తున్న వారు కోకొల్లలు. అవకాశాల కోసం ఎదురు చూసే వారికి సోషల్ మీడియా ఒక కొంగుబంగారం. స్మార్ట్‌ఫోన్ వినియోగదారుడు ప్రతీ రోజు సగటున సుమారు 2 గంటల సమయం వెచ్చిస్తున్నాడు. ప్రతీనెలలో సుమారు 70 గంటల సమయాన్ని సోషల్ మీడియాయాప్స్ కోసం వినియో



గిస్తున్నారు. 448కోట్ల జనాభా అనగా ప్రపంచ జనాభాలో సుమారు 55శాతంమంది ప్రజలు సోషల్ మీడియా ఎక్కౌంట్లు కలిగిఉన్నారు. ప్రతీరోజు బిలియన్ల సంఖ్యలో ప్రపంచంలోని పలువురితో ఆత్మీయంగా కలిసే అవకాశం సోషల్ మీడియా సుసాధ్యం చేస్తున్నది. యాపిల్ ఐ ఫోన్ సోషల్ మీడియా జాతకాన్ని ఓ మలుపుతిప్పింది. ఇప్పుడు దాదాపు అన్నిబ్రాండెడ్ ఫోన్లలో వివిధ అప్లికేషన్లు యూజర్లను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. సోషల్ నెట్‌వర్కింగ్ యాప్స్ ద్వారా లభిస్తున్న రెవిన్యూలో సగానికిపైగా ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్ లదే. యు.ఎస్‌లో ఫేస్‌బుక్ తర్వాత స్థానం ఇన్‌స్టాగ్రాందే. సోషల్ మీడియాలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, యూ ట్యూబ్, టిక్‌టాక్, వాట్సప్, స్నాప్‌చాట్, ట్విట్టర్, పిన్ టెరెస్ట్, లింక్‌డ్ ఇన్‌లు బాగాప్రాచుర్యం పొందాయి. ఎవరికి వారు సోషల్ మీడియా సామ్రాజ్యానికి రారాజుల్లా వెలిగిపోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. సోషల్‌మీడియా ప్లాట్‌ఫాంలను సృష్టించి, తమ వ్యాపారాలను బిలియన్ల కోట్ల డాలర్లకు పెంచేసుకుంటూ కుబేరులుగా మారిపోయిన వారిని ఊహించుకుంటూ, మన సమయాన్ని వృథా చేస్తున్నాం. జి.బి.ల కొద్దీ డేటాను కొనుగోలు చేసి, అవసరం లేకున్నా మన ఖర్చులను పెంచేసుకుంటున్నాం. ఒకప్పుడు కారు చౌకగా లభించిన మొబైల్ డేటా నేడు విపరీతంగా పెరిగింది. అపరిమితమైన వాయిస్ కాల్స్ నేడుఖరీదైన వ్యవహారంగా మారిపోయాయి. సెల్‌ఫోన్ ఖర్చులు సామాన్య ఫోన్ వినియోగదారులకు, స్మార్ట్‌ఫోన్ వినియోగ దారుల జేబులకు చిల్లుపెడుతున్నాయి. దూరాన్ని దగ్గర చేసి, టెక్నాలజీ సహాయంతో ప్రపంచాన్ని మన చెంతకు చేర్చి, మన అభిప్రాయాలను, మన సంస్కృతీ సాంప్రదాయాలను, మన ఆచార వ్యవహారాలను మిగతా ప్రపంచానికి తెలియ చేసే దగ్గర దారి సోషల్ మీడియా. సాంఘిక మాధ్యమాలను వినియోగించడానికి మనకొక ఎలక్ట్రానిక్ పరికరం అవసరం. అది కంప్యూటర్ కావచ్చు. ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్ కావచ్చు లేక ట్యాబ్, మొబైల్ కావచ్చు. ఏదిఏమైనా నేటి కాలానికి అత్యంత సౌకర్యవంతమైన సాంకేతిక సాధనంగా మొబైల్ జన హృదయాలను దోచుకుని, మనల్ని ఒక అద్భుతమైన ప్రపంచానికి తీసుకుపోయింది. ఈ సంవత్సరం ప్రారంభానికి ప్రపంచంలో 5.5 బిలియన్ల మంది ఇంటర్నెట్ వినియోగిస్తున్నారని ఒక అంచనా. ఇది ప్రపంచ జనాభాలో 64శాతంగా ఉంది. ప్రపంచ జనాభాలో సుమారు 60 శాతం మంది సోషల్ మీడియా ఉపయోగిస్తున్నట్టు తాజా నివేదికలు సూచిస్తున్నాయి. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి శతవిధాలా ప్రయత్నించినా దక్కని ఫలితం సోషల్ మీడియాకు మాత్రం దక్కింది. డిజిటల్ ప్రపంచంలో నిరక్షరాస్యులు కూడా భాగస్వామ్యం వహించడం ఆశ్చర్యకరమైనా, ప్రజల ఆసక్తి డిజిటల్ ప్రపంచాన్ని అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్‌ఫోన్లను ఎలా వినియోగించుకోవాలో, అలా వినియోగించుకోవడం లేదు. విలాసాలకు, వినోదాలకు, రాజకీయ కార్యకలాపాలకు, శృంగారదృశ్యాల వీక్షణకు, బెట్టింగులకు వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను, మొబైల్ ఫోన్లను, నిర్మాణాత్మకంగా, సమాజ ప్రగతికి, వ్యక్తిగత అభివృద్ధికి, విద్యకు, ఉపాధికి, ఉన్నతమైన కెరీర్ నిర్మాణానికి సక్రమమైన పద్ధతిలో వినియోగించుకోవచ్చు. వర్తమాన ప్రపంచంలో చోటుచేసుకుంటున్న నేరాల్లో అత్యంత ఆధునిక నేరంగా 'సైబర్ క్రైమ్' పేరుగాంచింది. ఈ మాట వింటుంటే ముచ్చెమటలు పట్టకమానవు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరగాళ్ళకు కాసుల పంటగా మారింది. కోట్లు దండుకునే ఘరానా మోసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎక్కడో విదేశాల్లో కూర్చుని, చెమట పట్టకుండా, విద్యాధికులకు సైతం ముచ్చెమటలు పట్టించే వికృతమైన క్రీడా విన్యాసానికి పర్యాయపదంగా 'సైబర్ క్రైమ్' పేరుగాంచింది. అశ్లీల దృశ్యాలను సాంఘిక మాధ్యమాల్లో పెడతామని బ్లాక్ మెయిల్‌చేసి, సామాన్యుల నుండి సెలబ్రిటీలను సైతం మోసం చేసి, డబ్బులు గుంజుకోవడం చూస్తున్నాం. ప్రభుత్వ పథకాలపేరుతో, బ్యాంకు అధికారుల పేరుతో వివిధరకాలుగా బెదిరింపులకు పాల్పడుతూ, ఎటియం పిన్ చెప్పమంటూ అజ్ఞాత వ్యక్తులు మాయమాటలు చెప్పడం, కెవైసి అప్ డేట్ కోసమంటూ ఓటిపి అడగడం, మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపడం, వాట్సాప్‌లలోలింకులు పంపించి, క్లిక్ చేయమనడం ద్వారా డబ్బులు కాజేయడం వంటి సంఘటనలు పలుచోట్ల చోటుచేసుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వలన లాభాల కంటే నష్టాలే అధికమని చెప్పక తప్పదు. భవిష్యత్తులో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ మనిషిని మనిషిగా కాకుండా మరమనిషిగా మార్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రపంచ దేశాలు కళ్ళు తెరవాలి. మనిషిని మానసికంగా నాశనం చేసి, మరమనిషిగా తయారు చేస్తున్న సాంకేతిక పరమైన ఆవిష్కరణల విషయంలో జాగరూకత వహించాలి. ●

# ఆర్థిక వనరుల సమీకరణకు ఏది దారి?

గుర్రం రాంమోహన్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక వనరులు సమీకరణకు దారి కన్పించడంలేదు. ఎన్ని మార్గాలు అన్వేషించినప్పటికి మార్గాలు దొరకడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పీకల లోతు కష్టాలు ఎదుర్కోంటోంది. రూపాయి, రూపాయి ఓడిసి పట్టుకొని ఆర్థిక వనరులు ఖర్చుచేసినప్పటికీ నెల వచ్చేసరికి ఖజాన పెట్టే ఖాళీ ఏర్పడుతోంది. అప్పులు కట్టేందుకు మళ్ళీ అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆర్థిక క్రమశిక్షణ పాటించి ఖర్చులు గణీయంగా తగ్గించుకున్నప్పటికీ, ఖజానాలో మిగులు కన్పించేపరిస్థితిలేదు. సంక్షేమ పథకాల అమలు కోసం, అప్పులకు వడ్డీ కట్టేందుకు ప్రభుత్వంకు అప్పులు తప్ప వేరేమార్గం కన్పించడంలేదు. వచ్చే ఆదాయం, ఖర్చులకు వ్యత్యాసం భారీగా ఉంటుంది. మార్కెట్లో అప్పులు పుట్టడంలేదు. అప్పులు ఇచ్చేందుకు ఎవరు ముందుకు రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం రథసారధి స్వయంగా ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టపరిస్థితి ఉందో విశదమోతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి నెలనెల వచ్చే 18 వేల కోట్ల రూపాయలు వస్తోంది. ఖర్చు మాత్రం అధికంగా అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి నెలనెలకు 25వేల కోట్లనుంచి 30వేల కోట్లకు పైగా ఆదాయం వస్తే తప్ప ప్రభుత్వాన్ని నడిపించే పరిస్థితి లేదు. ప్రభుత్వం అబ్కారిశాఖ, రిజిస్ట్రేషన్స్ స్టాంపు శాఖ, వాణిజ్య పన్నులశాఖ, రవాణశాఖ నుంచి మాత్రమే ఆదాయం సమకూరుతోంది. ప్రభుత్వానికి వస్తున్న 18వేల కోట్ల ఆదాయంలో అప్పులకు వడ్డీ రూపేణ నెలనెల 6వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు నెలనెల 6వేల కోట్లు అంటే ఇక్కడే 12 వేల కోట్ల రూపాయలుపోతుంది. మిగిలిన 6 వేల కోట్ల రూపాయలు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, ఇతర సంక్షేమ పథకాల కోసం, నీటి పారు దలు, విద్యా, వైద్యం, పంచాయతిరాజ్, రోడ్ల భవనాల శాఖ వంటి అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చుఅవుతుంది. గత ప్రభుత్వం 7లక్షల 50వేల కోట్ల రూపాయలు అప్పులు తేవడం వల్ల అప్పులు పెరిగాయని



వడ్డీ భారం అధికంగా పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలకాలం వరకు దాదాపు ఒక లక్ష 52వేల కోట్లు తెచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెచ్చిన అప్పుల్లో 80 వేల కోట్ల రూపాయలు అప్పులకు వడ్డీ చెల్లించగా, మిగత 72వేల కోట్ల రూపాయలు వివిధ ప్రభుత్వ పథకాలకు ఖర్చుచేసింది. నాలుగు శాఖల్లో అధిక ఆదాయం అబ్కారి శాఖ నుంచి వస్తోంది. రమారమి 36 వేల కోట్లనుంచి 40వేల కోట్ల రూపాయలు అబ్కారి నుంచి ఆదాయం వస్తున్నట్లు తెలుస్తోంది. భూముల క్రయ, విక్ర యాలు తగ్గిపోవడం, రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కావడంతోపాటు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ 6వేలకోట్ల రూపాయలు తగ్గిపోయాయి. విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ క్రింద 5వేల కోట్లు రైతు భరోసా, రైతు రుణమాఫీ క్రింద ఇంకా రైతులకు చెలించాల్సివుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెల 1000 మందికి పైగా పదవి విరమణ పొందుతున్నారు. ఉద్యోగులకు 8వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. వేతన సవరణ, డి.ఎ.లు చెల్లించాలంటే వేలకోట్ల రూపాయలు కావాల్సి ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత రవాణ సౌకర్యం కల్పిస్తోం ది. ప్రతిరోజు రోడ్డు రవాణ సంస్థకు 14 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుండగా ఉచిత బస్సుప్రయాణంవల్ల ఆర్.టి. సి.కి ప్రతిరోజు 4కోట్ల రూపాయలు ఆదాయం వస్తోంది. ఆర్.టి.సికి రాష్ట్ర ప్రభుత్వం నెలకు 300కోట్ల రూపాయలు అంటే ఇప్పటివరకు దాదాపు 4వేల కోట్లరూపాయలు చెల్లించడంతో భారంగా మారింది. 3లక్షల కోట్ల రూపాయలు భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికి ఆదాయ మార్గం మాత్రం కన్పించడంలేదు. ఆదాయం లేకపోవడంవల్ల కేటాయింపులు, వ్యయంలో సైతం వ్యత్యాసం కనిపిస్తోంది. ఆదాయం సమాకూర్చుకోవడానికి అన్నిమార్గాలను ప్రభుత్వంసీరియస్‌గా అన్వేషించినప్పటికి ద్వారాలు కన్పించడంలేదు. భూములు విక్రయించడం, లీజుకు ఇవ్వడం, అప్పులు తెచ్చుకోవడం ప్రభుత్వానికి అనివార్యమైంది. గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలంవేసి వనరులు సమీకరించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించగా, ఆదిలోనే హంసపాదంఅన్నట్టుగా అవరోధాలు ఎదురవుతున్నాయి. ఆదాయ మార్గాలు కన్పించడంలేదు. ఎన్నిమార్గాల్లో ప్రయత్నించినా ఆదాయంలేక ప్రభుత్వానికి వనరులసేకరణ గుదిబండగా మారింది. ●

# మాటల్లోనే మహిళా రక్షణ!



నాదెండ్ల శ్రీనివాస్

మహిళలపై జరుగుతోన్న హింస ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఎత్తున సాగుతోన్న మానవ హక్కుల ఉల్లంఘన అంటోంది ఐక్యరాజ్య సమితి. ప్రతి పదకొండు నిమిషాలకు ఓ మహిళ లేదా బాలిక మరణంఆమె సన్నిహితుల చేతుల్లోనే జరుగుతోం దంటున్నాయి ఐరాస నివేదికలు. మహిళలపై అనేక రూపాలలో జరిగే హింసలో అంతగా చర్చకు రానిది మాతృత్వ హింస. భారతదేశంలో అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు ఆందోళనకర స్థాయికి పెరిగాయి. దీనివల్ల గౌరవప్రదమైన మాతృత్వహక్కు ప్రమా దంలో పడుతున్నది. మద్రాసు ఐఐటి జరిపిన ఒక పరిశో ధన ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రులలో సిజేరియన్ ప్రసవాలు 40.9శాతం నుండి 47.4శాతానికి 6.6 శాతం పెరిగాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం అసోం, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని ప్రైవేట్ అనుపత్రు లలో ఇవి 70శాతాన్ని మించిపోయాయి. సిజేరియన్ ప్రాణ రక్షక చికిత్స కానీ అనవసరపు సిజేరియన్ వల్ల తల్లీబిడ్డలకు పలు సమస్యలు ఎదురవుతాయి. రక్తం కోల్పోవడం, ఇన్ఫె క్షన్, కోలుకోవడానికి ఎక్కువ రోజులు పట్టడం, బిడ్డలకు పాలివ్వడంలో ఆలస్యం, తరువాతి గర్భధారణలో సమస్యలు వంటివి. ప్రతి వైద్యశాలలో గత సంవత్సరం సిజేరియన్ ప్రసవాల శాతాన్ని నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్న నిబంధన విధిస్తే ఈ అంశంపై గర్భవతి విజ్ఞతతో కూడిన నిర్ణయం తీసుకొనే అవకాశం కలుగుతుంది. అయితే మహిళలపై భౌతికంగానే కాదు ఆన్లైన్లోనూ వేధింపులు పెరుగుతున్నాయి. కట్టుబొట్టూ నడత అన్నింటినీ జడ్జ్‌చేస్తూ ట్రోలింగ్ చేస్తున్నారు. ఈ తరహా వేధింపులు స్త్రీలను మానసికంగా కుంగదీస్తూ, కొన్నిసార్లు చావుఅంచుల వరకూ తీసుకెళ్తున్నాయి. కృత్రిమ మేధస్సు(ఎఐ)ను కూడా మహిళలను వేధించేందుకు దుర్వినియోగం చేస్తున్నారు. ఇందుకు డీప్ ఫేక్‌ట్రెండ్ ఒక ఉదాహరణ. నగ్నచిత్రాలతో వేధింపులు ఎక్కువ కావటం వల్ల మహిళలు, ముఖ్యంగా బాలికలు, ఆత్మహత్య



చేసుకుంటున్న ఉదంతాలు పెరుగుతున్నాయి. భారతదేశంలోని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఆర్థిక నేరాలతోపాటు నగ్నచిత్ర వేధింపులపై కూడా మరింత దృష్టి పెట్టాలి. సోషల్ మీడియాను ఒక సాధనంగా వాడుకుంటూ మహిళలను రాజకీయాల నుంచి దూరం చేయాలనే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అజ్ఞాతంగా కామెంట్ చేయగలిగే అవకాశం ఉండటంతో, ట్రోలర్లు ధైర్యంగా ఎలాపడితే అలా రాస్తున్నారు. మహిళల గురించి రాసేప్పుడు ఈధైర్యం ఇంకా ఎక్కువ ప్రదర్శిస్తున్నారు. కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో యువత తమ జీవిత భాగస్వామిని స్వేచ్ఛగాఎంపిక చేసుకునే హక్కును హరించారు. కులం లేదా ఆస్తి కారణంగా ప్రేమ వివాహాల విషయంలో మోసం చేసినా నేరంగా పరిగణించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. లవ్ జిహాద్ పేరిట మతాంతర వివాహాలపై కేసులు నమోదుచేసి జైలుకు పంపుతున్నారు. ఉత్తరప్రదేశ్తోపాటు దేశంలో, మన రాష్ట్రంలో కూడా పరువు హత్యలు పెరిగాయి. కుల, మత ఉన్మాదాలు వ్యాప్తి చెందుతున్నాయి. స్త్రీలపై అత్యాచారాలు, హింస పెరుగుతున్నాయి. దాంతో ఆడపిల్లల చదువుకు, ఉపాధికి ఆటంకాలు వస్తున్నాయి. యునెస్కో ప్రకారం ఆడపిల్లలు చదువును మానేయడానికి ముఖ్యమైన కారణం హింస అనిచెప్పింది. ఆడపిల్లలు చదువుకోవడానికి మంచి విద్యావ్యవస్థ, భద్రత అవసరం. స్త్రీలపై ఆధిపత్యం కుటుంబ హింసను పెంచుతోంది. ఫలితంగా స్త్రీలు హింసకు గురవుతున్నారు. పైగా కుటుంబ నిర్వహణ భారం కూడా మహిళలపైనే పడుతోంది. దానితో వారుఅప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇక చట్టాల విషయానికి వస్తే సెక్సువల్ అఫన్సివ్ యాక్ట్ 2012, క్రిమినల్ లా అమండ్ మెంట్ యాక్ట్2013, నిర్భయ చట్టం2013, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013, లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ చట్టం 2012, బాల్య వివాహ నిరోధక చట్టం 2006, ఇలా ఎన్నోచట్టాలు. అయితే ఇవన్నీ ఎంతవరకు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయన్నది ప్రశ్నార్థకమే. మన రాజ్యాంగం మత విశ్వాసాల ఆధారంగానే స్త్రీలకు పర్సనల్ లా హక్కులు కల్పించింది. పితృస్వామ్యం, మతం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి రూపంలో మహిళల పట్ల అమలవుతున్న వివక్షనుకాదని స్త్రీలకు సమానత్వ హక్కులను కల్పించలేకపోయింది. వీటన్నిటికీ లోబడే చట్టాల రూపకల్పన జరుగుతోంది. అందుకనే గృహహింస నుండి రక్షణ చట్టం మొదలు నిర్భయ చట్టం దాకా ఎన్ని చట్టాలు చేసినా వివక్షను తొలగించలేకపోతున్నాయి. ●

# కాలుష్య కాసారాలుగా భారత్‌నగరాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** వాయు కాలుష్యం దేశంలోని అనేక నగరాల్లో వర్షపాతాన్ని మరింత ఆమ్లంగా మారుస్తున్నట్లు తేలింది. దేశంలోని పలు నగరాల్లో వాయు కాలుష్యంపై భారత వాతావరణ సంస్థ (ఐఎండి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ(ఐఐటీఎం) కలిసి కీలక విశ్లేషణ చేశాయి. విశాఖపట్నం, అలహాబాద్, మోహన్ బారి (అసోం) వంటి నగరాల్లో వాయుకాలుష్యం వర్షపాతాన్ని మరింత ఆమ్లంగా మారుస్తుందని విశ్లేషణలో తేలింది. థార్ ఎడారి నుంచి వచ్చే దుమ్ము జోధ్‌పూర్, పుణె, శ్రీనగర్ లో వర్షపాతాన్ని మరింత క్షారంగా మారుస్తున్నట్లు అధ్యయనంలో తేలింది. దేశంలోని పది నగరాల్లో నమోదయ్యే వర్షపాత తాలూకు ఆమ్లత్వం, క్షారత్వాన్ని కొలిచే పీహెచ్ విలువలను ఐఎండి క్రోనికల్ మోనోగ్రాఫ్‌గా తెలిపింది. వాతావరణ పరిస్థితులు, స్థానిక ఉద్గారాలు వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయని చెప్పిన ఐఎండి ఆమ్ల, క్షార వర్షం రెండూ విషపూరిత ప్రభావాలను కలిగిస్తాయని పేర్కొంది. 'ఆమ్ల, క్షార వర్షాలు జలచరాలు, వృక్షజాల జీవితంపై ప్రభావితం చేస్తాయి. చమురు శుద్ధి కర్మాగారం, విద్యుత్ ప్లాంట్, ఎరువుల కర్మాగారం వల్ల విశాఖపట్నంలో కురిసే వర్షాల్లో ఆమ్లత్వం ఉంటుంది. మోహన్ బారిలో అక్కడి నేల ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంది. థార్ ఎడారి నుంచి వచ్చే దుమ్ము వల్ల జోధ్ పూర్, శ్రీనగర్‌లోని వర్షపు నీరు ఆమ్ల స్వభావంతో ఉంటుంది. తద్వారా ఈ నగరాల్లో వర్షాల పీహెచ్ విలువ పెరుగుతుంది. వర్షాకాలం కంటే ఎండాకాలంలో వర్షపాతం కొంచెం ఎక్కువ ఆమ్లం స్వభావంతో ఉంటుంది. అయితే దేశంలోని పది నగరాల్లో వర్షపాతం కాలక్రమేణా మరింత ఆమ్లంగా మారింది.' అని పరిశోధనలో తేలింది. ఐఎండి అనాలసిస్ ప్రకారం 1987-2021 వరకు 10 గ్లోబల్ అట్మాస్ఫియర్ వాచ్ స్టేషన్లలో నిర్వహించిన పరిశోధనలో చాలా ప్రదేశాల్లో కాలక్రమేణా వర్షపు పీహెచ్ విలువ తగ్గుతోంది. ఈ ధోరణి వర్షపు నీరు మరింత ఆమ్లంగా మారుతున్నట్లు సూచిస్తుంది. ముఖ్యంగా అధిక వాయు కాలుష్యం ఉన్న పారిశ్రామిక, పట్టణ ప్రాంతాల్లో ఈ మార్పు కన్పిస్తోంది. వైజాగ్, మోహన్ బారి, అలహాబాద్ వంటి గ్లోబల్ అట్మాస్ఫియర్ వాచ్ స్టేషన్లు ఎక్కువ ఆమ్ల సగటు పీహెచ్ విలువలను నమోదు చేస్తున్నాయి. జోధ్ పూర్, శ్రీనగర్ ఎక్కువ ఆల్కలీన్ విలువలను కలిగి ఉన్నాయి. ఇది వాతావరణ పరిస్థితులలో వైవిధ్యాన్ని, వర్షపు నీటిని ప్రభావితం చేసే విలువలను సూచిస్తుంది అని అనాలసిస్‌లో తేలింది.

వర్షపాతం సైతం ఆమ్లభరితంచేస్తున్న వాయుకాలుష్యం




## యుఎస్ సందర్శన ఓ హక్కు కాదు
### వీసా విధానంపై విదేశాంగమంత్రి మార్కోరుబియో



**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసా నిబంధనలను మరింత కఠినంగా మార్చిన సంగతి తెలిసిందే. చిన్నచిన్న తప్పులను ఎత్తి చూపుతూ అక్కడి ప్రభుత్వం వీసాలను రద్దు చేస్తోంది. దీంతో ఎన్నో ఆశలతో చదువుకునేందుకు విదేశాల నుంచి అక్కడికి వెళ్లిన విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలోనే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో స్పందించారు. వీసా విధానంపై తన వైఖరిని తెలియజేశారు. 'అమెరికా భద్రత విషయంలో ట్రంప్ విధానం సరైనదే. మా దేశాన్ని సందర్శించడం ఒక హక్కు మాత్రం కాదు. మా చట్టాలు, విలువలు గౌరవించే వారికి మాత్రమే ఇది ప్రత్యేక సౌకర్యం. విదేశాంగమంత్రిగా ఈ విషయాన్ని నేనెప్పటికీ పాటిస్తూనే ఉంటా. అమెరికా చట్టప్రకారం ఉగ్రవాద సంస్థలు, తీవ్రవాదాన్ని ప్రోత్సహించడం, మద్యం తాగి వాహనాలు నడపడం, చట్టవిరుద్ధంగా ప్రవర్తించడం, అమెరికన్ల రక్షణకు భంగం కలిగించినా వారి వీసాలను రద్దు చేసేందుకు హక్కు ఉంది. అమెరికా జాతీయ భద్రతను కాపాడడంతోపాటు చట్టబద్ధంగా మా దేశాన్ని సందర్శించే వారిని రక్షిస్తాం. ఎవరైనా హాని కలిగించాలని భావిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడం' అని రుబియో 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. కాగా భారత్ సహా విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని పలు అమెరికా కథనాలు పేర్కొన్నాయి. వారిలో చాలామందికి క్యాంపస్‌లలో జరుగుతోన్న పాలస్తీనా అనుకూల ఆందోళనలతో ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ గతంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణం చూపించి వీసాలను రద్దు చేసినట్లు ఇటీవల మీడియా కథనాలు వెల్లడించాయి. గతంలో చేసిన తప్పులను ఎత్తి చూపి వీసాలను అక్కడి ప్రభుత్వ యంత్రాంగం రద్దు చేస్తోంది. తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశిస్తోంది. దీంతో విద్యార్థుల్లో ఆందోళనలు మొదలవుతున్న నేపథ్యంలో స్పందించిన మార్కో రుబియో వీసా విధానంపై తమ వైఖరిని వెల్లడించారు.

# ట్రంప్ కేబినెట్ మీట్‌లో మస్క్ 'టాప్‌సీక్రెట్' నోట్?




**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీకి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సారిథిగా వ్యవహరిస్తున్నారన్నది తెలిసిందే. ఇటీవలే ట్రంప్ క్యాబినెట్ సమావేశం నిర్వహించగా అందులో పాల్గొన్న మస్క్ షాకింగ్ నోట్ రాశారు. ముఖ్యంగా టాప్ సీక్రెట్ అని తన నోట్ ప్యాడ్‌పై రాసి పెట్టుకున్నారు. ఇది కాస్తా మీడియా కంట్లో పడగా క్లిక్ మనిపించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అయితే అలా ఎందుకు రాశారని మస్క్‌ను అడగ్గా.. షాకింగ్ రిప్లై ఇచ్చారు. అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ వ్యయాలను తగ్గించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్)ని ఏర్పాటు చేసి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను అధినేతగా ప్రకటిం చారు. అయితే ఈశాఖ ఇచ్చిన సలహాలతో అమెరికాలోని అనేక మంది ఫెడరల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను తొలగించారు. ఇలా పెద్ద మొత్తంలో వ్యయాన్ని తగ్గించగల్గారు. దీంతో తమ ఉద్యోగాలు పోవడానికి మస్క్ కారణం అంటూ అనేక మంది ఆయనపై విమర్శలు గుప్పించారు. ఆయనకు సంబంధించిన టెస్లా కంపెనీలపై దాడులకు తెగబడ్డారు. టెస్లాను బహిష్కరించాలని కోరుతూనే మరోవైపు ఆ కార్లను తగుల బెట్టారు. ఇంత వ్యతిరేకతగా వస్తుండగా ఆయన్ను ట్రంప్ పదవి లోంచి తొలగించ బోతున్నారంటూ పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. అయితే అవి నిజమేనని తెలుస్తోంది. ముఖ్యంగా మస్క్ పదవీ కాలం వచ్చే నెలతోనే ముగియబోతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా తాజాగా డొనాల్డ్ ట్రంప్ క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. అయితే ఆ మీటిం గ్‌కు వెళ్లిన మస్క్ మీడియా కళ్లన్నీ తనవైపుకు తిప్పుకున్నారు. అధికారులు అంతా చర్చిస్తుండగా మస్క్ మాత్రం తన వద్ద ఉన్న నోట్ ప్యాడ్ పై టాప్ సీక్రెట్ అని రాసి పెట్టారు. దాన్ని గుర్తించిన మీడియా ప్రతినిధులు ఫొటోలు తీయగా ప్రస్తుతం అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ.. దానికి అర్థం ఏంటని అడుగుతున్నారు. మరి కొందరు అయితే కావాలనే మస్క్ ఇలా రాసిపెట్టారని, ఎప్పుడూ మీడియాను ఆడుకోవడం ఆయనకు ఇష్టం అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే తాజాగా మస్క్ దీనిపై స్పందించారు. దీన్ని రీపోస్ట్ చేస్తూ.. నవ్వుతున్న ఎమోజీని పెట్టారు. అసలు ఆయన అలా ఎందుకు పెట్టారు, టాప్ సీక్రెట్ అని రాయడానికి కారణం ఏంటా అని అనేక మంది ఆలోచిస్తున్నారు.

## నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తునకు ఇడి నోటీసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** కాంగ్రెస్‌కు సంబంధించిన నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూలో ఉన్న రూ. 661కోట్ల విలువైన స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు రిజిస్ట్రార్లకు నోటీసులు పంపింది. ఈ మేరకు ఢిల్లీలోని హెరాల్డ్ హౌజ్, ముంబయిలోని బాంద్రా, లఖ్‌నవూలోని బిశ్వేశర్ నాథ్ రోడ్‌లోని మూడు ప్రాంతాలకు శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు ఈడీ పేర్కొంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం 2002 రూల్ 5(1), సెక్షన్ 8 ప్రకారం జారీ చేసినట్లు వివరించింది. కాగా, 2023లోనే ఈ స్థలాలను ఈడీ అటాచ్ చేసుకుంది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంబంధిచిన ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (తిరిలి) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ తిరిలి సంస్థకు చెందిన రూ. 2000 విలువైన స్థలాలను కేవలం రూ. 50 లక్షలకే దక్కించుకున్నట్లు తేలింది. నేషనల్ హెరాల్డ్ బకాయి ఉన్న రూ. 90.25 కోట్లను వసూలు చేసుకునే హక్కును పొందేందుకు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నేరపూరితమైన కుట్ర పన్నారని బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి గతంలో ఆరోపించారు. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన షేర్ హోల్డర్లుగా ఉన్నారు. వీరిద్దరికి 38శాతం వాటా ఉంది.




# వక్ఫ్ బిల్లుపై ఆగని నిరసనలు: బెంగాల్‌లో ముగ్గురు మృతి, 150 మంది అరెస్టు

**కోల్‌కతా, ఏప్రిల్ 13:** వక్ఫ్ బిల్లుకు పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారినప్పటికీ దానిపై ఇంకా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ బిల్లు విధ్వంసం సృష్టిస్తుంది. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా రెండు రోజుల క్రితం అనగా శుక్రవారం నాడు పశ్చిమబెంగాల్.. ముర్షిదాబాద్, మాల్దా, హుగ్లీ, దక్షిణ 24 పరగణా జిల్లాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ముర్షిదాబాద్ ప్రాంతంలో ఇప్పటికీ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లాలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. విధ్వంసకర ప్రాంతాల్లో పారామిలిటరీ బలగాలు మోహరించేలా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే కేంద్ర బలగాల రాకను రాష్ట్ర ప్రభుత్వం తప్పు పట్టగా హైకోర్టు మాత్రం స్వాగతించింది. పశ్చిమ బెంగాల్లోని పలు జిల్లాల్లో జరుగుతున్న విధ్వంసం గురించి నివేదికలు అందాయి. వాటిని చూశాక కూడా కళ్లు మూసుకుని ఉండలేమని వ్యాఖ్యానించింది. ఇక ఇప్పటి వరకు జరిగిన అల్లర్లలో ముగ్గురు చనిపోయారని.. సుమారు 150 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం సుతి, ధులియాన్, సంసెర్ గంజ, జంగీపూర్ ప్రాం తాలలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని పోలీసులు తెలిపారు.

నిరసనలపై బెంగాల్ ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో హిందువులు "సురక్షితంగా లేరని" ఆరోపించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శాంతి భద్రతల కోసం విజ్ఞప్తి చేస్తూనే.. కొన్ని రాజకీయ పార్టీలు" "రాజకీయ లాభ్ధి కోసం మతాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని" ఆరోపణలు చేయడం ఆమె వక్రబుద్ధికి నిదర్శనం అంటూ విమర్శించారు. ఇక మృతి చెందిన వారిలో ఇద్దరు తండ్రీకొడుకులు ఉండగా వారిని హార్‌గోబింద్ దాస్, చందన్ దాస్‌గా గుర్తించారు.



కొందరు దుండగులు వీరిని నరికి చంపినట్లు పోలీసులు తెలిపారు. మరోక నిరసన కారుడు బుల్లెట్ గాయాలతో మరణించిట్లు పోలీసులు వెల్లడించారు. ఇక ముర్షిదాబాద్ ప్రాంతంలో 300 మంది బీఎస్ఎఫ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. హైకోర్టు అత్యంత సున్నిత ప్రాంతాల్లో పారామిలిటరీ బలగాలను మోహరించేలా ఆదేశాలు జారీ చేసింది.

## ఆఫ్ఘన్ శరణార్థులను తిప్పిపంపిస్తున్న పాకిస్థాన్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 13:** తమదేశంలో అక్రమంగా నివసిస్తున్న ఆఫ్ఘన్‌దేశస్తులపై పాకిస్థాన్ బహిష్కరణ వేటు వేస్తోంది. 2023 సెప్టెంబరులో తొలిసారి ఈప్రక్రియ ప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకూ దాదాపు 8.60 లక్షల మందికి పైగా ఆఫ్ఘన్ శరణార్థులు పాకిస్థాన్‌ను వీడినట్లు తెలుస్తోంది. వీరిలో సుమారు ఐదు లక్షలమంది ఖైబర్ ఫక్తూంఖ్వాలోని రెండు సరిహద్దుక్రాసింగ్‌లద్వారా స్వదేశానికి తరలివెళ్లినట్లు పాకిస్థాన్ విదేశాంగశాఖ వెల్లడించింది. దేశంలో అక్రమంగా నివసిస్తున్న ఆఫ్ఘన్ శరణార్థులను దశలవారీగా వారి స్వదేశానికి తిరిగి పంపించేయాలని పాకిస్థాన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా 2023లో మొదటిదశ ప్రారంభించింది. సరైన ధృవపత్రాలు లేకుండా అక్రమంగా ఉంటున్నవారిని మాత్రమే తొలిదశలో తిరిగి పంపినట్లు పాక్ హోంమంత్రి తలాల్ చౌదరి ప్రకటించారు. అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఎంవో) వివరాలను ప్రస్తావించిన పాక్ 2023 సెప్టెంబ 15నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకూ ఉన్న లెక్కలను పరిశీలిస్తే మొత్తం 8,61,763 మంది ఆఫ్ఘన్ దేశస్తులు పాకిస్థాన్‌ను వీడి తమ స్వదేశం వెళ్లిపోయినట్లు తేలింది. ఆఫ్ఘన్ సిటిజన్ కార్డు ఉన్నవారంతా మార్చి 31నాటికి తమ దేశం విడిచి వెళ్లాలని లేదంటే వారిపై బహిష్కరణ వేటు తప్పదని జనవరిలో పాకిస్థాన్ హెచ్చరించింది. తాజాగా వారిని బహిష్కరించే చర్యలను ఏప్రిల్ ఒకటినుంచి ప్రారంభించింది. దీనికింద ఇప్పటి వరకూ 16 వేలమందికిపైగా ఆఫ్ఘన్ సిటిజన్ కార్డుదారులు పాకిస్థాన్ వీడివెళ్లారు. వారిలో తొమ్మిదివేలమందికిపైగా స్వచ్ఛందంగానే వెళ్లపోగా ఆరువేలమందిపై పాకిస్థాన్ బహి ష్కరణ వేటువేసింది.

# కొత్తచట్టం వచ్చాక దర్గా వక్ఫ్ భూమిపై దర్యాప్తు

**సంభాల్, (యుపి), ఏప్రిల్ 13:** దేశంలో వక్ఫ్ భూముల ప్రాముఖ్యత వేరే చెప్పనక్కరలేదు. ప్రస్తుతం ఈ భూములపై చాలా సమస్యలు వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలోనే సంభాల్ జిల్లాలోని చందౌసి వద్ద ఉన్న ఒక దర్గా వక్ఫ్ భూమి ఆక్రమణపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇటీవల సంభాల్ జిల్లాలోని జానెటా గ్రామ పంచాయతీ వద్ద ఉన్న దాదా మోజ్మియా షా దర్గా, వక్ఫ్ భూమిని అక్రమ ఆక్రమణ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ భూమిపై షాహిద్ మియాన్ అనే వ్యక్తి అనధికారంగా ప్రవేశించి, అక్కడ వైద్య క్లినిక్ నిర్వహిస్తున్నాడని ఫిర్యాదుదారు జావేద్ తెలిపారు. 2019 నుంచి ఈ భూమి "ముతవల్లి" లేకుండా ఖాళీగా ఉందని, అక్కడ జరిగే వార్షిక ఉర్స్ పండుగ నుంచి ఆదాయం పొందుతున్నారనే విషయాలు వెల్లడయ్యాయి. సంభాల్ జిల్లా తహసీల్దార్ ధీరేంద్ర ప్రతాప్ సింగ్ ఈ అంశంపై వివరణ ఇచ్చారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం, ఈ భూమి వక్ఫ్ భూమిగా నమోదు కాలేదని ఆయన పేర్కొన్నారు. అక్కడి నుంచి జరిగే ఆర్థిక లావాదేవీలు ఇప్పుడు దర్యాప్తు దృష్టిలో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా,



ఈ భూమి వక్ఫ్ భూమిగా ఎందుకు క్లెయిమ్ చేయబడిందనేది కీలక ప్రశ్నగా మారింది. ఏప్రిల్ 3, 2019 నుంచి వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చింది. అందులో కీలకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. వక్ఫ్ భూముల అక్రమ ఆక్రమణ, అన్యాయ వాడకంపై కఠిన చర్యలు తీసుకోవడం అనేది ఈ చట్టం లక్ష్యం. ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత, వక్ఫ్ భూములపై వచ్చే ప్రతి ఫిర్యాదు తీసుకుని, సంబంధిత పత్రాలను పరిశీలించి, సమగ్ర దర్యాప్తు చేపట్టడం ప్రారంభమైంది. ఫిర్యాదు చేసిన జావేద్ ప్రకారం, వక్ఫ్ భూమిపై అక్రమంగా వైద్య క్లినిక్ నిర్వహించబడుతున్నప్పుడు, అది అనేక ప్రశ్నలను వెలుగులోకి తెస్తుంది. ఈ విషయంపై దర్యాప్తు కొనసాగుతున్నప్పుడు, షాహిద్ మియాన్ దగ్గర నుంచి అవసరమైన పత్రాలు సమర్పించాలని అధికారులు కోరారు. ఈ పత్రాలను పరిశీలించడంతో తరువాతి చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ విషయం దర్యాప్తు సమయంలో మరింత క్లారిటీ ఇచ్చేందుకు, భూమి గత లావాదేవీలు, అక్కడ జరిగే ఆర్థిక కార్యకలాపాలు వంటి అంశాలపై కసరత్తు చేయనున్నారు. వక్ఫ్ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలు, సమాజంలో తీవ్ర దుష్ప్రభావాలను కలిగిస్తాయి. ఇది ముస్లిం సమాజానికి సంబంధించిన ఆస్తి కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం కాకుండా, సామాజిక సేవల కోసం కూడా ఉపయోగపడాలి. కానీ, ఈ ఆక్రమణల వల్ల, నిజమైన వారికి ఈ భూములు అందుబాటులోకి రావడం లేదు.

ఈ క్రమంలో వక్ఫ్ భూముల విషయంలో సమాజంలో అవగాహన పెంచడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే అనేకచోట్ల కూడా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశం ఉంది.

## తజకిస్థాన్‌లో భూకంపం: రిక్టర్‌స్కేలుపై 6.4గా నమోదు




**దుషాన్‌బే(తజకిస్తాన్), ఏప్రిల్ 13:** తజికిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.4గా నమోదైంది. ఉదయం 9.54 గంటలకు ఇది సంభవించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. మయన్మార్‌లో మరోసారి భూకంపం సంభవించింది. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, ఆదివారం ఉదయం మయన్మార్‌లోని చిన్న నగరమైన మెయిక్టిలా సమీపంలో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. వాస్తవానికి గత నెలలో సంభవించిన భూకంపం ధాటికి దెబ్బతిన్న మాండలే, రాజధాని నగరం నేపిడా మధ్య తాజా భూకంప కేంద్రం ఉన్నట్లు సమాచారం. మార్చి 28న మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం కలిగించింది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 3,649 మందికి పైగా మృతి చెందగా, 5,018 మంది గాయపడ్డారని మయన్మార్ సైనిక ప్రభుత్వ ప్రతినిధి మేజర్ జనరల్ జా మిన్ తున్ తెలిపారు. తీవ్ర భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌లో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మాండలే, నేపిడాలో రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా శోధిస్తున్నారు. సహాయక చర్యల కోసం ఇప్పటికే "ఆపరేషన్ బ్రహ్మను" ప్రారంభించిన భారత్, తాజాగా రెస్క్యూ ఆపరేషన్ కోసం నాలుగు కాళ్లుండే రోబోటిక్స్ మ్యూల్స్‌ను, నానో డ్రోన్లను పంపింది. వీటి సాయంతో శిథిలాల కింద వెతుకుతున్నారు. సిబ్బంది వెళ్లలేని చోటుకి వీటిని పంపి గాలిస్తున్నారు. భారత్ ఇప్పటికే ఆపరేషన్ బ్రహ్మలో భాగంగా 31 టన్నుల సామగ్రిని సీ17 గ్లోబ్‌మాస్టర్ విమానంలో మయన్మార్‌కు పంపింది. మాండలేలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భారత ఆర్మీ ఆసుపత్రికి అవసరమైన సామగ్రిని కూడా అందజేసింది. భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ ఆసుపత్రి భూకంప క్షతగాత్రులకు వైద్య సేవలను అందిస్తోంది. భారత నౌకాదళానికి చెందిన "ఐఎన్ఎస్ ఘరియాల్" వందల టన్నుల ఆహారాన్ని తిలావా ఓడరేవుకు చేర్చింది. మరోవైపు క్వాడ్ దేశాలైన భారత్, ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్‌లు మయన్మార్‌ను ఆదుకునేందుకు ఇటీవల 20 మిలియన్ డాలర్ల మానవతా సాయాన్ని ప్రకటించాయి.

# ఉక్రెయిన్‌లోని భారత్ మందుల కంపెనీపై రష్యాదాడులు



**కీవ్, ఏప్రిల్ 13:** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని భారతదేశానికి చెందిన ఓ ఔషధ కంపెనీ గోదాముపై రష్యా దాడి చేసింది. కుసుమ్ అనే కంపెనీకి చెందిన గోదాముపై శనివారం ఈ దాడి జరిగిందని ఢిల్లీలోని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం పేర్కొంది. రష్యా కావాలనే ఇండియన్ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించింది. ప్రధానంగా పిల్లలు, వృద్ధుల కోసం ఔషధాలు నిల్వ చేసిన గోదాములపై రష్యా ఇలా దాడులు చేస్తోందని విమర్శించింది. భారత్‌కు తాము మిత్రులము అని చెప్పుకుంటున్న రష్యా, కావాలనే ఇలా దాడులు చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించింది. అంతకుముందు ఉక్రెయిన్‌లోని బ్రిటన్ రాయబారి మార్టిన్ హారిస్ కూడా రష్యా చేసిన దాడిని ధ్రువీకరించారు. రష్యా డ్రోన్ల దాడిలో ఫార్మా కంపెనీ గోదాము పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్‌తో సహా 29 దేశాల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని కుసుమ్ హెల్త్‌కేర్ వెబ్‌సైట్‌లో ఉంది. గత కొన్ని రోజులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్, రష్యాలు కాల్పులు విరమణ చేయాలని ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. అయినప్పటికీ రష్యా, ఉక్రెయిన్‌లోని అనేక లక్షిత ప్రాంతాలపై దాడులు చేస్తూనే ఉంది. కాల్పుల విరమణపై చర్చించడానికి అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిశారు. అమెరికా ప్రతిపాదించిన తాత్కాలిక కాల్పుల విరమణను రష్యా నిరాకరించి నేటికి సరిగ్గా నెల రోజులు అయ్యింది. దీనితో రష్యా చేస్తున్న దాడులే శాంతికి ఏకైక అడ్డంకి అని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా ఆరోపించారు. జెడ్డాలో అమెరికా మధ్యవర్తిత్వం వహించిన శాంతి చర్చలను సిబిహా ప్రస్తావిస్తూ, కాల్పుల విరమణకు ఉక్రెయిన్ అంగీకరించింది. కానీ రష్యా మాత్రం దీనికి నిరాకరించింది. బదులుగా షరతులు, డిమాండ్లను మా ముందు ఉంచిందని అన్నారు. ఈ మార్చి 11 నుంచి ఏప్రిల్ 11 వరకు రష్యా, ఉక్రెయిన్‌పై ఏకంగా 70 రకాల క్షిపణులను, 2,200 కంటే ఎక్కువ షాహెద్ డ్రోన్‌లను, 6,000 కంటే ఎక్కువ గైడెడ్ వైమానిక బాంబులను ప్రయోగించిందని సిబిహా అన్నారు.

## రాజ్యాంగేతర శక్తిగా ఢిల్లీ సిఎం భర్త మనీష్ గుప్తా
### మాజీ సీఎం అతిశి సోషల్‌మీడియా ఫొటో వైరల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** దేశరాజధాని ఢిల్లీ రాజకీయాలు ప్రస్తుతం మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖగుప్తా భర్త మనీష్ గుప్తాపై ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేత మాజీ సీఎం అతిషి సోషల్ మీడియాలో ఒక ఫోటోని షేర్ చేశారు. అందులో, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, ఢిల్లీ జల్‌బోర్డు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ , ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న వ్యక్తి రేఖ గుప్తా భర్త మనీష్ గుప్తా అని అతిషి పేర్కొన్నారు. మనీష్ గుప్తా ప్రభుత్వ అధికారులు సమావేశంలో పాల్గొన్నట్లు కనిపిస్తున్నారు. ఈ క్రమంలో అతిషి తన పోస్టులో ఇలా పేర్కొన్నారు. ఒక మహిళ గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి తర్వాత, ప్రభుత్వ పనులన్నీ ఆమె భర్తే చూసుకుంటారని ఇది వరకు చూశాం. కానీ ఇప్పుడు ఢిల్లీకి ఒక మహిళ ముఖ్యమంత్రి కావడం, ప్రభుత్వ పనులన్నీ ఆమె భర్తే చూసుకోవడం ఇదే మొదటిసారి అని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలకు ఢిల్లీ బీజేపీ స్పందించింది. బీజేపీ నేత వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ అతిషి స్వయంగా ఒక మహిళ అయినప్పటికీ, మహిళా నాయకురాలిని అవమానించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అయితే రేఖ గుప్తా భర్త మనీష్ గుప్తా ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త. రేఖ గుప్తా ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం, వృత్తిరీత్యా వ్యాపారవేత్త అయిన మనీష్‌గుప్తా సంస్థ పేరు నికుంజ్ ఎంటర్‌ప్రైజెస్. మనీష్ గుప్తా కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఏజెన్సీ అసోసియేట్ కూడా. ఈ సంవత్సరం ప్రారంభంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత, రేఖ గుప్తా తన విజయానికి తన భర్తే కారణమని చెప్పుకొచ్చారు. ఈ వివాదం మరింత పెరుగుతుందా లేదా అనేది చూడాలి మరి.

# జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి

### మూడు పైలట్ మండలాల ఎంపిక
### నేడు జాతికి అంకితం
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అందరి భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, భూభారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి సోమవారం ఈ భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ఈ ప్రభుత్వానిదే.ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.అధికారంలో వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని మేమిచ్చిన హామీని విశ్వసించి ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం ఇందులో రెవెన్యూశాఖ మంత్రిగా తనకు భాగస్వామ్యం అయ్యే అవకాశం వచ్చినందుకు తన జన్మ ధన్యమైందన్నారు. రాష్ట్రంలో తొలుత మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ప్రయోగాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలుచేయబోతున్నామని,ఈ మూడు మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. భూభారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రిఫరెండమని గతంలో శాసనసభ లోనే ప్రకటించామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూములపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఒక భరోసా,భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించామన్నారు.గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే మా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించాం.గతంలో చెప్పినట్లుగానే భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని తెలిపారు.ఒకే సారి పోర్టల్‌లో ప్రవేశించవద్దు ఒకేసారి భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటివిజ్ఞప్తి చేశారు. దీంతో మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు.అంతేగాక కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను స్లో చేయాలని భావిస్తే తగు చర్యలు తీసుకోవాలని ఇప్పటికేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారని మంత్రి తెలిపారు. కేంద్రప్రభుత్వ ఎన్ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించే పోర్టల్ లో ఉండాల్సిన అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది.వచ్చేనెల మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను అమలులోకి తెస్తామని,ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించామన్నారు. గతంలో ధరణిని తీసుకువచ్చిన సమయంలో దాదాపు 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని,ఇప్పుడాపరిస్థితి లేకుండా క్రమక్రమంగా పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా భూ భూభారతి చట్టం, పోర్టల్ అమలుకు సంబంధించి ఎంపిక చేసిన ప్రయో గాత్మక గ్రామాలలో స్వయంగా తాను పర్యటిస్తానని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఆదేవిధంగా సంబంధిత మంత్రులు కూడా పర్యటిస్తారని తెలిపారు.అదేవిధంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వ హించేందుకు నిర్ణయించామన్నారు. భూభారతిలో ఎమ్మా ర్వో స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు ఐదు స్థాయి ల్లో భూ సమస్యల పరిష్కారానికి వీలుగా అధికారాలు వికేం ద్రీకరణ చేశాం. అంతిమంగా ప్రజల నుండి వచ్చే ఫిర్యా దుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. తర్వాత కాలంలో సమస్యలు తగ్గితే ట్రిబ్యు నల్స్‌ను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉండే 33 మా డ్యూళ్లను ఆరు మాడ్యూల్స్‌కు తగ్గించామని దీంతో అంద రికీ ఈ పోర్టల్ సులభతరంగా ఉంటుందన్నారు.



సన్నబియ్యం భోజనం చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

## సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం

### సరఫరాలో అక్రమాలకు పాల్పడితే
### కఠినచర్యలు: మంత్రి శ్రీధర్‌బాబు

**కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఆదివారం కాటారం మండలం, కొత్తపల్లి తండా గ్రామ నివాసి అయిన వాంకుడోతు సమ్మక్క ఇంట్లో సన్నబియ్యంతో చేసిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ కార్డులున్న నిరుపేదల కుటుంబాలు సన్నబియ్యం ఆహారాన్ని భుజించాలనే సంకల్పంతో ఉగాది పండుగ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాంకు దోతు సమ్మక్క కుటుంబ సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయి, దొడ్డు బియ్యానికి సన్నబియ్యానికి తేడా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పేదలు కడుపునిండా సన్నబియ్యంతో భోజనం చేయాలని అందుకు సన్న రకం ధాన్యం అవసరమని భావించిన ప్రభుత్వం సన్నరకం ధాన్యం సాగు చేసిన రైతులకు బస్తాకు రూ.500 బోనస్ చెల్లించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, ఎంపివో వీరస్వామి కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కెకె మనవడు వీరంగం

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు మనువడు ధృవ్ విప్లవ్ హల్‌చల్ చేశారు. మద్యం మత్తులో ఆదివారం ర్యాష్ డ్రైవింగ్ చేశారు.ఓ ట్రాలీ ఆటోను ఢీకొట్టి..అలాగే దూసుకెళ్లారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ధృవ్ కారును ఛేదించారు. అనంతరం ధృవ్‌ను అదుపులోకి తీసుకొని బ్రీత్ అనలైజర్‌తో బంజారాహిల్స్ పోలీసులు టెస్టులు నిర్వహించారు. ఈ బ్రీత్ అనలైజర్ టెస్టులో 150కి పైగా పాయింట్లు వచ్చినట్లు నిర్ధారణ కావడంతో కారును సీజ్ చేసి ధృవ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## బిపి మండల్ కమిషన్ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాజ్యాంగ బద్ధంగా నియమించిన బిపి మండల్ కమిషన్ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా అమలు చేయాలని, రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ చేసిన 40 సిఫార్సుల్లో కేవలం 3 సిఫార్సులు మాత్రమే అమలు చేస్తున్నారని, మిగతా సిఫార్సులను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. బిపి మండల్ వర్ధంతిని పురస్కరించుకొని యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బిపి మండల్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలోని బిసిలను ప్రభుత్వాలు బిచ్చగాళ్లుగా చేశారని ధ్వజమెత్తారు. బిసిల కోసం దేశవ్యాప్తంగా పర్యటించి 40 సిఫార్సులను రూపొందించిన బిపి మండల్ కే ంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సమావేశంలో బిపి మండల్ మనువడు ప్రొఫెసర్ సూరజ్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్, బిసి నాయకులు చిన్న శ్రీశైలంయాదవ్, రాందేవ్, రామకృష్ణ, లింగస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిజిపిఎస్సీకి క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదు: రాకేశ్‌రెడ్డి


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** పూర్తి ఆధారాలతో గ్రూప్1 అవకతవకలు బయట పెట్టామని,టిజిపిఎస్సీకి క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి అన్నారు. అవకతవకలపై ప్రశ్నలకు టిజిపిఎస్సీ సమాధానాలు చెప్పట్లేదని,నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపాలని విమర్శించారు. తానే టిజిపిఎస్సీపై పరువు నష్టం దావా వేయబోతున్నానని తెలిపారు.టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేదు? ప్రిలిమ్స్,మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టిక్కెటున ఎందుకిచ్చారు? మహిళ,పురుషులకు వేర్వేరు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేశారు? మొత్తం 16 సెంటర్లుంటే 2, 3 సెంటర్ల నుంచే టాపర్స్ ఎందుకు వచ్చారు? రిటైర్డ్,కాంట్రాక్ట్ లెక్చరర్లతో గ్రూప్1 పేపర్లు దిద్దిస్తారా? అని ప్రశ్నించారు. గ్రూప్1 అవతవకలపై పోరాటం కొనసాగిస్తాం, దీనిపై న్యాయ విచారణ జరిపిస్తే అన్ని ఆధారాలు చూపిస్తాం అని పేర్కొన్నారు.

## బాలనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల నిరక్ష్యానికి వాహనదారుడు మృతి

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రోడ్డుపై రన్నింగ్‌లో ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ చలాన్ విధించేందుకు ఆపే క్రమంలో అదుపుతప్పి ద్విచక్రవాహనం కింద పడింది. దీంతో వెనుక నుండి వచ్చిన ఆర్టీసీ బస్సు అతనిపై నుండి వెళ్లడంతో వాహన చోదకుడు మృతి చెందిన సంఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివేకానంద నగర్ ప్రాంతానికి చెందిన కార్పెంటర్‌గా పని చేసే జోష్ బాబు (37) ఆదివారం షాపూర్ నగర్ నుండి బాలనగర్‌కు వెళుతుండగా ఐడిపిఎల్ వద్ద విధుల్లో ఉన్న కానిస్టేబుల్ బైకును చలన్ వేసేందుకు ఆపే ప్రయత్నం చేశారు. కానిస్టేబుల్‌కి జోష్‌బాబుకు మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారి తీసింది. దీంతో బైక్ నడుపుతున్న జోష్ బాబు కింద పడడంతో బాలనగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు జోష్ బాబు తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో స్థానికంగా ఉన్న వాహన చోదకులు ట్రాఫిక్ పోలీసుల నిరక్ష ్యం వల్ల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తూ రోడ్డుపై ధర్నాకు దిగారు. ఆందోళన కారణంగా బాలానగర్ నుండి నర్సాపూర్ వెళ్లే రహదారిలో పూర్తిగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ట్రాఫిక్ పోలీసుల తీరుపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అకారణంగా చలాన్ కోసం ఓ వ్యక్తి మరణానికి కారణమైన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలని, అలాగే పోలీసులు ప్రజలపై అమానుషంగా ప్రవర్తించి లాఠీచార్జి చేసేందుకు ప్రయత్నించారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వక్ఫ్ చట్టానికి నిరసనగా 19న నిరసన బహిరంగ సభ

### బిజెపి ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకం: ఎంపి అసదుద్దీన్‌ఓవైసీ



**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింలకు వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ఎటువంటి లాభం కలగదని ఐఎంఐఎం అధ్య క్షులు, హైదరాబాద్ ఎంపి అసదు ద్దీన్ ఓవైసీ అన్నారు. దారు సలాం లోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యా లయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఈ నెల 19వ తేదీన రాత్రి 7 గంటలు నుంచి 10 గంటలు వరకు దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో నిరసన బహిరంగ సభ జరగుతుందని తెలిపారు.దారుసలాంలో జరగనున్న నిరసన బహిరంగ సభలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు,ముస్లిం మత ప్రముఖు పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చిందని,వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లింలకు ఎటువంటి ఉపయోగం లేదని ఆయన తెలిపారు. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లింలు తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉందని,కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా పని చేస్తున్నదని ఆయన తెలియజేశారు. ఈ నెల 19వ తేదీన రాత్రి ఏడు గంటలు నుంచి పది గంటలు వరకుదారుసలాంలో ప్రశాంతంగా వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన సభను నిర్వహించనున్నామని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తెలియజేశారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించేంత వరకు ఉద్యమం





బషీర్‌బాగ్‌లో రోడ్డుపై బైఠాయించిన ముస్లింలు

### వేలాది మంది ముస్లింలు భారీ ర్యాలీ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ముస్లింలు ఆదివారం బషీర్‌బాగ్‌లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది జాతీయ జెండాలను, నల్ల జెండాలను చేబూని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బషీర్‌బాగ్‌లోని డా.బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో ముస్లింలు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని, బిజెపి, ప్రధాని నరేంద్రమోదీ డౌన్, డౌన్ అంటూ బషీర్‌బాగ్ దద్దరిల్లేలా నినాదాలు చేశారు. బషీర్‌బాగ్‌లో కొంత సేపు రోడ్డుమీద, అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు మీద బైఠాయించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను వివిధ మార్గాలకు మళ్లించారు. ర్యాలీలో కా ంగ్రెస్ పార్టీ నాయకుడు ఉస్మాన్ బింగ్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌ఆలీ, పార్లమెంట్ సభ్యుడు ఉస్మాన్‌బింగ్ మహ్మద్‌ఆల్‌అబ్జి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ తదితరులు మాట్లాడారు. దేశంలోని కోట్లాది మంది ముస్లింలకు అన్యాయం జరిగేలా వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ఉందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ముస్లింలు ఈ చట్టాన్ని వ్య తిరేకిస్తున్నారని వారు తెలిపారు. బిల్లును ఉపసంహరించేంత వరకు ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పేదల పక్షపాతి.. పాలనలో మహిళలకు ప్రాధాన్యం

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని మరోసారి నిరూపితమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. సిద్దిపేట జిల్లా అర్బన్ మండలం బూర్గుపల్లిలో గ్రామంలోని దళిత కుటుంబం సడిమెల పద్మ బాలయ్య దంపతుల ఇంట్లో రేషన్ కార్డు ద్వారా తీసుకున్న సన్న బియ్యం భోజనాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కడుపు నింపడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు నిరంతరం కృషి చేస్తుందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సర్కారు నిరంతరం కొనసాగిస్తుందన్నారు.

కాంగ్రెస్ సర్కారు మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హారికృష్ణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకలు పూజల గోపికృష్ణ, కలీం, భిక్షపతి, ఎల్లం యాదవ్, అంజయ్య, వాహబ్, రేణుక, రజిని, మమత, నవీన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం.. వనజీవి జీవితం



### ఆయన మరణం బాధాకరం, తీరని లోటు
### కుటుంబసభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** వనజీవి రామయ్య మొక్కలు నాటి, చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షి ంచి సమజానికే ఆదర్శవంతంగా నిలిచా రని, ఆయన మరణం తీరని లోటని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలోని వనజీవి స్వగృహంలో ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి మంత్రి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి నివాళు లర్పించారు. రామయ్య రెండు రోజుల క్రితం గుండెపోటుతో మర ణించిన విషయం విదితమే. ఆయన అంత్య క్రియల కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి.. వనజీవి కుటుంబ సభ్య లను పరా మర్శించారు. సమాజ హితంకోరీ రామయ్య జీవించి ఉన్నంతకాలం పర్యావరణ పరిరక్షణ లో తన వంతు పాత్ర పోషించిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాటా ్లడుతూ... వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తి దాయకమని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం లో దివంగత పద్మశ్రీ వనజీవి(దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరమని అన్నారు. ప్రభుత్వ పక్షాన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన, స్థానిక శాసనసభ్యునిగా తన పక్షాన వనజీవి రామయ్య ఆత్మ శాంతించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న, వాటన్నిటినీ అధిగమించి, కోటి మొక్కలకు పైగా నాటారని అన్నారు. వేలాది కోట్ల విత్తనాలను, వందలాది ఎకరాల్లో జీవం పోశారన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చిత్రంలో విసి ప్రొ.కుమార్

## మహనీయుల సామాజిక స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల బిల్లు తెచ్చాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** నాలుగు రోజులుగా ఒయులో జరుగుతున్న మహనీయులు జయంత్యుత్సవాలు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ మహనీయుల జీవితాలు, వారు చూపిన మార్గాలపై లోతైన చర్చ జరగాలన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే, జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ల జీవితం, వారు నడిచిన మార్గం పై విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలని కోరారు. మహనీయులు ఇచ్చిన సామాజిక స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ, 42శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాల నుంచి పరిశోధనాత్మక కలిగిన విద్యావంతులు ఎన్ని కల ద్వారానే సాధ్యమని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల అభ్యున్నతి, ఉద్యోగ కల్పన, నైపుణ్యాల అభివృద్ధి తోనే తెలంగాణ రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్... ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. నాలుగు రోజులపాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా జరిగిన మహనీయుల జయంత్యుత్సవాల కార్యక్రమాలను ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారం వివరించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే జీవితంపై ఓయూ లోని పూలే పరిశోధన కేంద్రం తీసుకొచ్చిన పలు పరిశోధనా పత్రాలతో కూడిన తొమ్మిది పుస్తకాలను మంత్రి పొన్నం ప్రభాకర్, ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం చేతులమీదుగా ఆవిష్కరించారు.

## పవన సుతునికి భక్తజన హారతులు

### కొండగట్టులో అర్ధరాత్రి పోటెత్తిన అంజన్న దీక్ష స్వాములు
### ముగిసిన చిన్నహనుమాన్ జయంతోత్సవాలు

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త :** రామ లక్ష ్మణ జానకి.. జై బోలో హను మాన్‌కి.. జైశ్రీరామ్ జై హను మాన్ నినాదాలతో తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లాలోని కొండ గట్టు అంజన్న క్షేత్రం దద్దరిల్లిపోయింది. హనుమాన్ చిన్న జయంతి ఉత్స వాల సందర్భంగా వేలాదిగా దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణకు శనివారం రాత్రి నుండి వేలాదిగా వాహనాలలో కొండపైకి చేరడంతో అంజన్న క్షేత్రం కాషాయ దండు తో పులకరించిపోయింది, తమ దీక్ష విరమణ కోసం వందలాది కిలోమీటర్ల నుండి పాదయాత్రలు చేస్తూ నగర సంకీర్తనలతో హనుమాన్ నామస్మరణతో కొండపైకి వచ్చిన భక్తులతో శనివారం రాత్రి 8 నుండి తెల్లవారు 4 గంటల వరకు అంజన్న క్షేత్రం ఒక్కసారిగా రద్దీమయం కాగా, దీక్షల విరమణ, కోనేరులో స్నానం, శ్రీ స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్నారు,, జయంతి పురస్కరించుకొని దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణకు వేల సంఖ్యలో కొండగట్టు చుట్టుముట్టడంతో ఒకవైపు భక్తుల రద్దీ, మరొకవైపు దీక్ష స్వాములతో పోటెత్తగా, అదుపు చేసేందుకు అర్ధరాత్రి వేళ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ జయంతిని సాఫీగా కొనసాగించే దుకు ఎప్పటికప్పుడు వాకీ టాకీలతోచర్యలు తీసుకున్నారు, దొంగల మరి రోడ్డు నుండి వైద్య జంక్షన్ వారికి అర్ధరాత్రి వేళ వాహనాలు భక్తులతో ట్రాఫిక్ జామ్ ఏర్పడగా పోలీసులు వాటిని నియంత్రించేందుకు రెండు గంటలు పట్టింది, గుంపులుగా వచ్చిన దీక్ష చేపట్టిన స్వాములు మాల విరమణ చేసుకుని ముడుపులు చెల్లించుకుని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా సుమారు రెండు లక్షలకు పైగానే భక్తులు శ్రీ స్వామివారి దర్శించుకున్నట్టు అంచనా వేస్తున్నారు,,

### అంజన్న భక్తుల నగర సంకీర్తన హోరు


జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్షలు చేపట్టిన భక్తులు కొండపైకి చేరే సమయంలో నగర సంకీర్తనలు, జైశ్రీరామ్ ,,జై హనుమాన్ నినాదాలతో హోరెత్తించారు, వివిధ ప్రాంతాల నుండి బైక్ ల ద్వారా హనుమాన్ జంటలతో నినాదాలు చేస్తూ ర్యాలీ ద్వారా చేరుకున్నారు, కాలినడకన వచ్చే భక్తులు, సోదర ప్రాంతాల నుండి వాహనాలను వచ్చిన కాషాయ దండు కొండగట్టు శనివారం రాత్రి ఆలయం చుట్టూ ముట్టడంతో కొండగట్టు అంజన్న నామస్మరణతో భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.

### శ్రీస్వామివారికి విశేష పూజలు పూజలు

అంజన్న జయంతి ఉత్సవాల భాగంగా మూడవరోజు ఆదివారం శ్రీ స్వామివార్లకు ఆలయ అర్చకులు వేద పండి తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా మూల విరాట్ కి పట్టు వస్త్రాలు అలంకరణతో పాటు ప్రత్యేక అభిషేకాలు, సహస్ర పుష్పాలంకరణ, అరటి పండ్లు సమర్పించి, సహస్ర నాగవల్లి అర్చన, విశేష పూజలను నిర్వహించారు, అదేవిధంగా ఆలయ క్షేత్ర పాలకుడు శ్రీ బేతల స్వామి వారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు బేతల స్వామి వారిని కూడా దర్శించుకున్నారు. అక్కడే ఉన్న అల్లుబండ వద్ద కూడా తమ కోరికలను నెరవేరాలని భక్తులు రూపాయి బిళ్ళతో అల్లు బండతో తమ బహారాన్ని స్వామివారికి సమర్పించుకున్నారు,

### కొండగట్టులో మకాం వేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

కాగా జయంతి సందర్భంగా ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య



ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్లు శనివారం అర్ధరాత్రి నుండి కొండగట్టులోనే మకాం వేశారు, అర్ధరాత్రి పోటెత్తిన భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు, ఆయనతోపాటు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, డిఎస్పి రఘు చందర్ సిఐ నీలం రవి మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ లతోపాటు 900 మంది సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది అహర్నిశలు ఉత్సవాల విధుల్లో కృషి చేశారు,

### భక్తుల సేవలో ఉత్సవ కమిటీ సభ్యులు

అంతేకాకుండా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు ఎండోమెంట్ కమిషనర్ నియమించిన జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు సంతప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష ్మణ చారిలు కూడా ఉత్సవానికి హాజరైన భక్తులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి తమ సేవలందించారు.

# సన్నబియ్యం పంపిణీ, సంక్షేమంలో దేశానికే రాష్ట్రం ఆదర్శం

## యేడాదికి రూ.13,525 కోట్లతో 3.10 కోట్ల మందికి లబ్ధి

## మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మధిర ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** పేదలకు సన్న బియ్యం పంపిణీ,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా మధిర మండలంలో పర్యటించారు. మండలం, మధిర మున్సిపాలిటీలో రూ.128 కోట్ల తో అండర్ గ్రౌండ్ పనులకు, రూరల్ పరిధిలో రూ 13 కోట్ల తో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే రూ.8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని తిరిగి అప్పగించారని అన్నారు. అప్పులన్నింటినీ సరి చేసుకుంటూఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇస్తామని పదేళ్లు పది సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. ఉగాది నుంచి రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు, 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. త్వరలో కొత్తగా మంజూరు చేయబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్ కార్డు దారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.

పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, చిత్తశుద్ధి,అంకిత భావాన్ని ఈ పథకం తెలియచేస్తున్నదని అన్నారు. కనీ వినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు రావడంతో పాటు ఆయా రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేసే దిశగా యోచిస్తున్నాయని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తు సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని ఆయన



అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పైరాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తున్నదని తెలిపారు. గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రజలను ఆయన కోరారు. రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ కోసం రూ.21 వేల కోట్లు, రైతు భరోసా కు రూ.18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా రూ.2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం రూ. 12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని,సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 2,675 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్టు వివరించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్ ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు.

రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం 3 నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు వెల్లడించారు. నిరుద్యోగ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లాలో వడగండ్ల బీభత్సం

### అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలు

### వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** జనగామ జిల్లాలో పలుచోట్ల వడగండ్ల వర్షం ఈదురుగాలులతో బీభత్సం సృష్టించింది. ఆదివారం మధ్యాహ్నం కురిసిన వడగండ్ల వర్షంతో జిల్లాలోని లింగాలఘణపురం, రఘునాథపల్లి, దేవరుప్పుల, చిల్పూరుతోపాటు తదితర ప్రాంతాల్లో వడగండ్ల వర్షం రైతులను నట్టేటా ముంచింది. అలాగే జనగామ వ్యవసాయ మార్కెట్యార్డులో వడగండ్ల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనగామ మండలం పెంబర్తి, ఎల్లంలతోపాటు తదితర గ్రామాలలో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షంతో వరికంత భారీగా నష్టపోయిందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని పలు మండలాల్లోని మామిడితోటల్లో కాయలు నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లినట్టు తెలిసింది. అకాల రాళ్లవర్షంతో రైతులకు జరిగిన నష్టం వాటిల్లిందని, అధికారులు పంటనష్టం ను సర్వేద్వారా అంచనా వేయనున్నట్లు తెలిపారు. ఈదురుగాలులతో పలుచోట్ల రోడ్లపై చెట్లు నేలకూలడంతోపాటు విద్యుత్ తీగలు తెగిపోయాయి. జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో ఈదురుగాలులతో కూడిన వర్షంతో అకస్మాత్తుగా విద్యుత్ వైరు తెగిపడడంతో స్థానికులు అప్రమత్తమై విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా విద్యుత్‌సరఫరా నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు.

## అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్‌గారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు ఆయన అవిశ్రాంతంగా కృషిచేశారని వివరించారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్‌గారు భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాధ్యం చేసింది అంబేద్కర్ రాజ్యాంగమేనని గుర్తుచేశారు. బాబా సాహెబ్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికి మార్గదర్శకంగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టంచేశారు. అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొంది, ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్‌గారి పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య, రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మోడీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా?

### గ్రామాల్లో అభివృద్ధి పైసలన్నీ కేంద్రానివే

### 'గావ్ చలో' కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "నేను అడుగుతున్నా...మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొ?"అని ప్రశ్నించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంతకాలం మంచి బియ్యం ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ... మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. "మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా?"అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. 'మేం అడుగుతున్నదేంది? రేషన్ షాపులవద్ద ప్రధాని ఫొటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటున్నాం. ఇదేమైనా తప్పా?'అని ప్రశ్నించారు. బీజేపీ చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీనగర్ లో పర్యటించారు. ఊరంతా తిరిగి కేంద్ర సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో సమావేశమై కేంద్ర పథకాల అమలు, గ్రామ సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలోని 84వ బూత్ లో స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పచ్చదనాన్ని కాపాడాలంటూ మొక్కలు నాటారు. అంతకుముందు కేంద్ర సంక్షేమ పథకాల లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు.

## భారత్‌కు రాకుండా ఉండేందుకు రాణా నక్కజిత్తులు.. తిప్పికొట్టిన యుఎస్

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** 2008 ముంబాయి మారణకాండ సూత్రధారి తహవూర్ హుస్సేన్ రాణా 13 ఏళ్ల పాటు అమెరికా జైల్లో బందీగా వుంటూ భారత్‌కు రాకుండా అక్కడే శాశ్వతంగా వుండి పోయేందుకు ఎన్ని నక్కజిత్తులు వేసినా అగ్రరాజ్య విదేశాంగ శాఖ తిప్పికొట్టింది. ఈ నెల పదవ తేదీన రాణాను భారత్ కు తీసుకురావడం తెలిసిందే. అయితే రాణాను భారత్‌కు పంపవద్దని అతని తరపున వాదించిన న్యాయవాది జాన్ డి క్లైన్ ఎన్ని ఎత్తులు వేసినా ట్రంప్ సర్కారు వాటి ని ఖాతరు చేయలేదు. రాణాను భారత్‌కు అప్పగిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట ఇచ్చినట్లుగా దానిని నిలుపుకున్నారు. ఇక రాణా వరకు వస్తే అమెరికా చట్టా లలో వున్న అన్ని లొసుగులను వాడుకునేందుకు న్యాయవాది డిక్లైన్ యత్నించాడు. రాణాకు అనేక రకాల వ్యాధులు వున్నాయని, ఇందులో టిబితో పాటు పార్కిన్సన్, అస్తమా, థైరాయిడ్ సహా 33 రకాల జబ్బులు వున్నాయని న్యాయవాది కోర్టుకు తెలిపాడు. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, వినికిడి లోపం పెరిగిపోవడం, బ్లాడర్‌లో పెరుగుతు న్న కండరం క్యాన్సర్‌గా అనుమానిస్తున్నామని న్యాయవాది డిక్లైన్ కోర్టుకు వివరించాడు. దీంతో పాటు మూత్ర పిండాల వ్యాధితో రాణా బాధపడుతున్నాడని, అమెరికా జైళ్లతో పోలిస్తే భారత్‌లోని జైళ్లలో దారుణమైన పరిస్థితులు వుంటాయని, రాణాను చిత్రహింసలకు గురిచేస్తారని అతని తరపున వాదించిన న్యాయవాది ట్రంప్ సర్కాకు కు విన్నవించాడు.

రాణా ఒక పాకిస్తానీ కావడమే ఇందుకు ఒక కారణమని న్యాయవాది డిక్లైన్ తెలిపాడు. అయితే రాణా తరపు న్యాయవాది వాదనలతో ట్రంప్ సర్కా రు విభేధించింది. దీనిపై ఆ దేశ విదేశాంగ శాఖ స్పందిస్తూ రాణా ఆరోగ్యం బాగానే వుందని, అతను సాధారణ నేరగాడు కాదని, అమాయకులను ఊచకోత కోసిన ఉగ్ర కుట్రలో నిందితుడని, అతన్ని భారత్‌లోని చట్టాల ప్రకారం విచారించి, శిక్షించాల్సిన అవసరం వుందని పేర్కొంది. ఇక భారత్ వరకు వస్తే అంతర్జాతీయ చట్టాలను ఆ దేశం గౌరవిస్తోందని, ఈ విషయమై ఐరాసలో సంతకం కూడా చేసిందని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది.

**రాణాకు సహకరించిన ముగ్గురు ఉగ్రవాదులు ఎవరు?**

ఇదిలా వుండగా ముంబాయి మారణకాండలో రాణాకు ముగ్గురు ఉగ్రవాదులు సహకరించారని తాజాగా వెల్లడయ్యింది. ఇలియాస్ కాశ్మీరీ, అబ్దుర్ రహమాన్, జకీ యూర్ రెహ్మాన్ లఖ్వీలు రాణాకు సహకరించారని తాజాగా వెలుగు చూసింది. ఈ ముగ్గురు పాక్‌లోని కరాచీ లేదా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు చెందిన వారుగా అనుమా నిస్తున్నారు. రాణాను వీరి గురించి ప్రశ్నించే వీలుంది.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఘన నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కేసీఆర్ కొనియాడారు. భారతరత్న,రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు. భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని కేసీఆర్ పేర్కొన్నారు. ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం, దళిత బంధు సహా పలు పథకాల రూపంలో అమలు చేసిందని, పదేండ్ల కాలంలోనే సత్ఫలితాలనిచ్చాయని అన్నారు. పాలనలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించేందుకు, తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి, బి ఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామన్నారు. భారత జాతి గౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించేందుకు, ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా 125 అడుగుల అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహ రూపాన్ని రాష్ట్రంలో నిలుపుకున్నామన్నారు. అంబేద్కర్ ఆకాంక్షలకు అనుగుణంగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన పథకాలను నేటి ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని, అప్పుడే మనం వారికి ఘన నివాళి అర్పించిన వారమోతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

## ఏజన్సీలో నకిలీలపై నిఘా

### రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ వర్గాలు

### దొంగనోట్ల ముఠాపై రహస్య విచారణ

### నిఘా వర్గాల అదుపులో అనుమానితుడు?

**చర్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఏజన్సీలో నకిలీలు గుట్టుచప్పుడు కాకుండా సర్దేస్తున్నారు. అమాయక ఆదివాసీలు వలస కూలీలే లక్షంగా ఏజన్సీ ప్రాంతంలో నకిలీ నోట్ల చలామనీ వ్యవహారంపై వార్త పత్రికలో ప్రధాన శీర్షక కథనం ప్రచురణ అయిన విషయం విదిత మే....వార్త కథనానికి అనుగుణంగా ఏజన్సీలో జరుగుతున్న చీకటి దందాపై నిఘా వర్గాలు రహస్యంగా ఆరాతీస్తున్నట్లు తెలిసింది.ఈ నకిలీ నోట్ల వ్యవహారంలో ప్రత్యక్షంగా కాని పరోక్షంగా సంభందాలు ఉన్న వ్యక్తులపై నిఘాను పెంచినట్లు వినికిడి.ఇప్పటికే నోట్ల మార్పిడికి పాల్పడిన ఓ వ్యక్తిని ఇంటిలిజెన్సీ వర్గాలు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం...దేశ ఆర్ధిక వ్యవస్థతో ముడిపడి ఉన్న నకిలీ నోట్లపై మరింత లోతైన విచారణ చేపడితే ఇందులో ప్రమేయం ఉన్న మరికొన్ని గద్దల బాగోతం బయటపడే అవకాశం లేకపోలేదు.. ప్రతి సంవత్సరం ఏజన్సీలోని గోదావరి పరివాహక ప్రాంతంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరుణంలో దొంగనోట్ల వ్యవహారం వెలుగులోకి రావడం నిఘా వర్గాలను ఈ ప్రాంత ప్రజానికాన్ని వి స్మ య ా ని కి గురిచేస్తుంది..నకిలీ నోట్ల ముఠా వ్యవసాయ సీజనల్ ఆరు నెలల కాలంలో కూలీలకు డబ్బులు చెల్లించే క్రమంలో కోట్లల్లో నగదు బదిలీ జరుగుతుంది.ఇదే అదునుగా భావించిన




నకిలీ నోట్ల మార్పడికి పెద్దెత్తున తెరలేపుతున్నారు. వలన కూలీలు ఉండే రెండునెలల కాలంలో కోట్లాది రూపాయలు సర్దేస్తున్నారు..

**అసలుకు నకిలీ..**

దొంగనోట్ల ముఠా ప్రధానంగా బంగ్లాదేశ్ గుంటూరు రాజమండ్రి విజయవాడ ఒరిస్సా చత్తీస్‌గఢ్ ప్రాంతాల నుండి ఈ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆరోపనలు ఉన్నాయి.అసలు నోట్లు ఇరవై వేల రూపాయలు ఇస్తే లక్ష రూపాయల నకిలీ నోట్లు ఇస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.పెద్ద ఎత్తున సాగుతున్న వ్యవహారంలో పెద్దలుగా చెలామని అవుతున్న అనేక మంది ఈ వ్యవహారంలో ఉన్నట్లు తెలుస్తుంది. నిఘా వర్గాలు లోతైన విచారణ చేస్తే మరికొందరి బాగోతం బయటపడే అవకాశం ఉంది.

## చివరి రోజున సలేశ్వరం యాత్రకు పోటెత్తిన జనసంద్రం

### జాతరకు అంచనాకు మించి తరలివచ్చిన భక్తులు

### నడకదారిలో తాగునీటి ఇబ్బందులు

**లింగాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** దక్షిణాది అమర్ నాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం యాత్రకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. చివరి రోజు, సెలవు రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దక్షిణ అమర్ నాథ్ యాత్ర...సలేశ్వరం యాత్రగా పిలుస్తారు. అమర్‌నాథ్ యాత్ర హిమాంలో మంచులో కనిపిస్తుంటే...ఇక్కడ మాత్రం కొండలు, కోనలు, రాళ్ళు రప్పల మధ్య నడక సాగిస్తూంటే గుహాలో దర్శనమిస్తాడు లింగమయ్య. ఏడాదికి ఒకసారి మాత్రమే రెండు ఆలయాల్లో భక్తులకు దర్శన అవకాశం ఉంటుంది. అంతటి సామిప్యత, పవిత్రమైన ఆలయం కాబట్టి పెద్ద



ఎత్తున తరలివస్తున్నారు. ఏడాది ఒకసారి మాత్రమే వచ్చే అవకాశం ఉంటుందని భక్తులందరూ సలేశ్వరం లింగమయ్య సన్నిధికి దర్శన భాగ్యం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. అటవీశాఖ అధికారులు మూడు రోజులు మాత్రమే అనుమతి ఇవ్వడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శన భాగ్యం కోసం వస్తున్నారు. ముఖ్యంగా భక్తులు అటూ హైదరాబాద్, శ్రీశైలం, ఫరహాబాద్ మార్గం ద్వారా వస్తే లింగాల మండలం అప్పాయిపల్లి మార్గం ద్వారా రెండు మార్గాల సలేశ్వరం యాత్రకు ఒక జంక్షన్ ఏరియా చెప్పవచ్చు. రాంపూర్ పెంట నుంచి సలేశ్వరం లోయలోకి 6 కిలోమీటర్ల మేర కొండలు, కోనల్లో రాళ్ళు, రప్పల మధ్య నడుచుకుంటూ వస్తున్నారు. సలేశ్వరం లోయ ఒక శంకాకారంగా ఉంటుంది. ఎదురుగా గంగమ్మ తల్లి, కృష్ణమ్మ పాలువారే జాలపాతం లాగా జాలువారుతుంటే శివుడు లింగమయ్య దర్శనమిస్తాడు.సలేశ్వరం గుహాలోని దృశ్యాలను కనువిందు చేస్తున్నాయి. లోయలో లింగమయ్య దర్శనం కోసం వెళ్తున్న భక్తులు.. వస్తున్నాం... లింగమయ్య..వస్తున్నాం.. దర్శనం ముగించుకుని వెళ్ళుతున్న భక్తులు పోతున్నాం..లింగమయ్య... పోతున్నాం....అంటూ లింగమయ్యను స్మరించుకోవడం అనాతీగా వస్తుంది.ఏడాది ఒకసారి మాత్రమే వచ్చే దర్శన భాగ్యం కోసం ప్రతి ఒక్కరూ స్వామి దర్శనం కోసం వస్తున్నారు.సలేశ్వరం అనేది ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం.ఈ క్షేత్రానికి వెళ్ళాలంటే అడవీప ప్రాంతంలో కృరమృగాలు సంచరించే ప్రాంతం కాబట్టి కేవలం ఫారెస్ట్ అధికారులు చైత్ర పౌర్ణమి రోజున మాత్రమే అనుమతి ఇస్తారు. అప్పుడు భక్తులు లింగమయ్య దర్శన భాగ్యం చేసుకోవాలి.

**భారీగా ట్రాఫిక్ జామ్..**

ఆ లింగమయ్య దర్శన భాగ్యం కోసం పెద్ద ఎత్తున తరలి వస్తున్న నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయినది. గతంతో పోలిస్తే ఈ ఏడాది భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. లక్షాలాది భక్తులు తరలివస్తున్నారు. ఒక రోజు లక్ష మంది వస్తున్న సలేశ్వరం లోయలో దాదాపుగా మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు తరలివస్తున్నారు.మన్ననూర్ హాజీపూర్ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్‌తో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రెండు వైపులా ట్రాఫిక్ జామ్ కావడం వల్ల కంట్రోల్ చేయడానికి పోలీసులు ఇబ్బందులు పడ్డారు.

**అడ్డగోలుగా టోల్ చార్జీలు వసూలు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు**

ఫారెస్ట్ అధికారులు భక్తుల నుంచి భక్తజనం నుంచి కూడా బైక్‌కు రూ.100 చొప్పున, కార్లకు రూ.500,లారీలకు రూ.1000 చొప్పున వసూలు చేశారు. ఫారెస్టు మెయింటెనెన్స్ పేరుతో వసూలు పర్వం కొనసాగుతోంది. లోపల మాత్రం సౌకర్యాలు, కానీ వసతులు గాని చాలా తక్కువగా ఉన్నాయి. తాగునీటి కోసం లోయ ప్రాంతంలో 6 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్ళి, మళ్ళి తిరిగి రావాలంటే గంటల ప్రయాస ఉంటుంది. ఆ మధ్యలో ఊపిరాడని పరిస్థితులు గతంలో చాలా ప్రమాదాలు జరిగాయి.

## తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న కెటిఆర్

### తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 13:** రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వస్తామని కెటిఆర్ పగటి కలలు కంటున్నారని తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతై కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై బురదజల్లే ఆలోచన చేస్తోందని మండిపడ్డారు.

ప్రస్తుతం టిజిఐఐసి పరిధిలో ఉన్న భూములను పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే కంపెనీలకు కేటాయిస్తే... భవిష్యత్తులో ఆ భూములను లాక్కుంటామని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆరోపించారు.

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ అంటూ నిత్యం సోషల్ మీడియాలో ప్రచారం చేసుకునే కెటిఆర్ కంచ గచ్చిబౌలి భూముల విషయంలో నోటికొచ్చినట్లుగా ఆరోపణలు చేసి అదే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తూ చులకన అయ్యారంటూ వ్యాఖ్యానించారు. కెటిఆర్ కక్షపూరిత ధోరణి,బిఆర్ఎస్ పార్టీ హెచ్‌సియు విద్యార్థులను రెచ్చగొడుతున్న తీరును తెలంగాణ ప్రజలు కూడా గ్రహించాలని కోరారు.

# మెడికల్ షాపులపై డిసిఎ అధికారులు ప్రత్యేక దృష్టి

## వరుస దాడుల్లో వెలుగులోకి గడువు దాటిన, నకిలీ మందులు

## తప్పుడు ప్రకటనలతో పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్న సంస్థలు

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** లైసెన్స్ లేని మెడికల్ షాపులు, గడువు దాటిన మందుల విక్రయాలు,నకిలీ మందుల తయారిపై అధికారులు డిసిఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా వారు నిర్వహిస్తున్న దాడుల్లో అనేక అంశాలకు వెలుగులోకి వస్తున్నాయి.రాష్ట్రంలో పలు సంస్థలు లైసెన్స్‌లు లేకుండా మందులను తయారు చేస్తున్నాయని అధికారుల తనిఖీల్లో బయటపడ్డాయి. నకిలీ మందులు సృష్టించి అధిక ధరకు విక్రయిస్తున్నారని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని చెబుతున్నారు. ఈ నకిలీ మందుల్లో క్యాన్సర్ నివారణ మందులూ ఉండడం గమనార్హం. దగ్గు, రక్తపోటు, నొప్పులు, మదుమేహం, క్యాన్సర్ తదితర రోగాలకు మనం వాడుతున్న చాలా మందుల్లో నకిలీవి ఏవో మంచివి ఏవో తెలియని పరిస్థితి ఏర్పడింది.నోట్లో వేసుకున్న మందు, ఒంటికి రాసుకున్న ఆయింట్‌మెంట్ పని చేస్తోందో లేదోననే ఆందోళన ప్రజల్లో కలుగుతోంది. మందులను విక్రయించే అనుమతిలేని మెడికల్ షాపులు అధిక ధరలతో ప్రజల ఆరోగ్యం దైవాధీనంగా తయారైంది.

డిసిఏ(డ్రగ్స్ కంట్రోల్ నియంత్రణ మండలి) హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో గత కొద్ది నెనెనెలలుగా డిసిఏ దాడులు నిర్వహిస్తోంది.ఒకవైపు కేసుల నమోదు, నకిలీ మందుల స్వాధీనం వంటివి జరుగుతున్నా మరోవైపు యథేచ్ఛగా అక్రమాలు జరుగుతునే ఉన్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ ఔషధాలు రాష్ట్రానికి కుప్పలు తెప్పలుగా వస్తుండగా మరికొన్ని రాష్ట్రంలోనే తయారవుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్, కొత్‌ద్వార్, ఉత్తరాఖండ్‌లోని కాశీపుర్ లలో తయారైన నకిలీ మందులు రాష్ట్రానికి యథేచ్ఛగా వస్తున్నాయని డిసిఏ తనిఖీల్లో తెలిసింది.వాటిలో యాంటీబయాటిక్స్, రక్తపోటు, కొలెస్ట్రాల్ తగ్గించేవి ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.ప్రముఖ తయారీ సంస్థలైన సన్‌ఫార్మా, గ్లెన్‌మార్క్ ఫార్మా, అరిస్టో ఫార్మా వంటి సంస్థల మాత్రలు, మందులకు నకిలీలను తయారు చేయిస్తున్నారని వెల్లడించింది. రాష్ట్రంలో లైసెన్సు లేని మెడికల్ షాపులు భారీగా సంఖ్యలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.పలు నర్సింగ్ హోంలు కూడా అనుమతి తీసుకోకుండా మెడికల్ షాపులను నిర్వహిస్తున్నాయని తమ తనిఖీల్లో తెలిసిందని చెబుతున్నారు. గ్రామాల్లో ఆర్‌ఎంపీలు ఇళ్లలోనే మందుల దుకాణాలు నడుపుతున్నారన్నారు. ధరల సీలింగ్ ఉన్న మందులకు తప్పుడు గరిష్ఠ ధరలను ముద్రిస్తూ 30 నుంచి 40 శాతం అధికంగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు.ఇలాంటి వ్యవహారాలపై ఇటీవల 50కి పైగా కేసులు నమోదు చేసినట్లు వారు చెప్పారు.మధుమేహం, రక్తపోటు తగ్గిస్తాయని, కిడ్నీలు, గాల్‌బ్లాడర్‌లో రాళ్లను కరిగిస్తాయని చివరకు క్యాన్సర్‌లాంటి ప్రాణాంతక వ్యాధుల్నీ బాగు చేస్తాయని ఆయుర్వేద మందులను విక్రయిస్తున్నారని వారు తెలిపారు.ఫుడ్‌లైసెన్స్ అనుమతి తీసుకుని మందు బిళ్లల తయారీ, పెప్టిక్ అల్సర్లను, జ్వరాలను తగ్గిస్తాయని పేర్కొంటూ నకిలీ మందుల విక్రయం, ప్రముఖ కంపెనీల దొంగ లేబుళ్లు, అల్యూమినియం ఫాయిల్స్, ఇతర ప్యాకింగ్ మెటీరియల్ తయారీకి ప్రత్యేకంగా కొన్ని సంస్థలు కూడా ఉన్నట్లు తమ తనిఖీల్లో తెలిసిందన్నారు.ధరల నియంత్రణ ఉన్న మందులను కూడా వారికి ఇష్టారాజ్యంగా అధిక ధరలకు అమ్ముతున్నారు.

గత నెలలో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఏ) పలు దాడులు నిర్వహించి 65 మెడికల్ షాప్‌లను సీజ్ చేసింది. తాము నిర్వహించిన దాడుల్లో రూ.3.03 లక్షల విలువైన నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. తాము నిర్వహించిన దాడుల్లో సన్ ఫార్మా లాబొరేటరీస్ తయారు చేసినట్లు తప్పుగా చెప్పుకునే మౌన్‌టెక్ ఎల్‌సి పేరుతో నకిలీ మాత్రలను పట్టుకున్నామన్నారు. మార్చి 5న హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లోని శ్రీ నందిని ఫార్మాలో జరిగిన దాడిలో, గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయబడిన టెటనస్ వ్యాక్సిన్‌లు మరియు ఆక్సిటోసిన్ ఇంజెక్షన్‌లను దీదితి కనుగొంది. 2 డిగ్రీల సెల్సియస్ నుండి 8 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రత వద్ద రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయాల్సిన ఈ ఇంజెక్షన్లు, ఇతర సాధారణ మందులతో పాటు సాధారణ అల్మారాల్లో సరిగ్గా నిల్వ చేసినట్లు తెలిపారు.మార్చి 6న, పెద్దపల్లి జిల్లా రామగుండంలో మిథైల్‌కోబాలమిన్, ఆల్ఫా లిపోయిక్ యాసిడ్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ తీ1 మరియు తీ6 కలిగిన మెడోస్‌తిగి క్యాప్సూల్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉత్పత్తిని గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుండి యష్ న్యూట్రాస్యూటికల్స్ మరియు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుండి రోన్‌పాల్ లైఫ్ సైన్స్ బ్రాండ్ పేరుతో విక్రయించినట్లు కనుగొనబడింది.అదే విధంగా మార్చి 18న సికింద్రాబాద్‌లోని శ్రీ నిర్మల ఫార్మాలో నిర్వహించిన దాడిలో కంపెనీ పేరు,గడువు ముగిసిన మందులను స్వాధీనం చేసుకున్నారు. మార్చి 26న, మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలోని కుషాయిగూడలో జరిగిన దాడిలో కాల్షియం మరియు విటమిన్ డి3 మాత్రలు స్వాధీనం చేసుకున్నారు.

తెర

# చివరి ఇరవై నిముషాలు ప్రేక్షకుల కళ్లలో నీళ్లు తిరుగుతాయి

## అర్జున్ S/o. వైజయంతి ప్రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్




**నందమూరి కళ్యాణ్ రామ్** మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/o. వైజయంతి. ఈ చిత్రంలో విజయ శాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతు న్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'అర్జున్ S/o. వైజయంతి' టీజర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మ్యాసీవ్ ప్రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్లో మ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, చాలామంది గొప్ప సినిమాలు చేసి అద్భుతంగా అలరించారు. కానీ విజయశాంతి సాధించినటువంటి గొప్పతనం ఏ మహిళ సాధించలేదు, కర్తవ్యం, ప్రతిఘటన, మగరాయుడు ఇలా ఎన్నో వైవిధ్యమైనటువంటి పాత్రలు చేశారు. ఈ చిత్రం ఆలోచన కూడా కర్తవ్యంలో ఉన్న పాత్రకు ఒక కొడుకు పుడితే ఎలా ఉంటుందో అనే ఆలోచన నుంచే మొదలయింటుందని భావిస్తున్నాను. ఈ సినిమా నేను చూశాను. విజయశాంతి లేకపోతే ఈ సినిమా లేదు. ఒక్కొక్కళ్ళు ప్రాణంపెట్టి ఈ సినిమాకు పని చేశారు. సినిమా చూసిన నాకు తెలుసు ఈ సినిమాని వాళ్ళు ఎంత నమ్మారో. 18 తారీఖున మీ అందరి ముందుకు రాబోతుంది ఈ సినిమా. రాసి పెట్టుకోండి. ఆఖరి 20 నిమిషాలు థియేటర్స్‌లో కూర్చున్న ప్రతి ఒక్కరి కళ్ళల్లో నీళ్ల తిరుగుతాయి. అంత అద్భుతంగా మలిచారు. అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి కళ్యాణ్ అన్నకెరీర్‌లో ఒక స్పెషల్ మూవీగా నిలిచిపోతుంది. ఈ సినిమాలో సాంకేతిక నిపుణులకు నటీనటులందరికీ నా అభినందనలు. ఏప్రిల్ 18న అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి సినిమా రిలీజ్ కాబోతుంది. ఆగస్టు 14న వార్ 2 సినిమా రిలీజ్ కాబోతుంది. ఆ సినిమా కూడా చాలా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా మిమ్మల్ని అలరిస్తుంది. అర్జున్ సన్ అఫ్ వైజయంతి చిత్రాన్ని భారీ విజయం దిశగా తీసుకెళ్లాలని మిమ్మల్ని అందరిని కోరుకుంటున్నాను అన్నారు.

హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి మూడు ఈవెంట్లు చేశాం. ఆ ఈవెంట్స్‌లో మాట్లాడాను. ఈరోజు నేను మాట్లాడటం కన్నా సక్సెస్ మీట్‌లో మాట్లాడాలని అనుకుంటున్నాను. ఏప్రిల్ 18 సినిమా రిలీజ్ అయిన తర్వాత సక్సెస్ మీట్ లో మాట్లాడుతాను. కానీ ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. మనం చాలా సినిమాలు చూస్తాం. థియేటర్ నుంచి బయటికి వెళ్ళగానే మర్చిపోతాం. కానీ కొన్ని సినిమాలే ఇంటికి వెళ్లక కూడా మనసుని హత్తుకు హత్తుకునే ఉంటాయి. అలాంటి సినిమా మా అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి అన్నారు. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ, ఈ సినిమా అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ మూవీ. ఈ సినిమాలో తల్లి కొడుకు పాత్రల మధ్య జరిగే యుద్ధం రేపు సినిమాచూస్తే మీకు అర్థమవుతుంది. ఈ సినిమాకి పాజిటివ్ రిపోర్ట్స్ వస్తూనే ఉన్నాయి. కచ్చితంగా హిట్టు కొట్టబోతున్నామని ఫిక్స్ అయిపోయాం. ప్రతి ఒక్క తల్లికి ప్రతి ఒక్క మహిళకి ఈ సినిమాని మేము డెడికేట్ చేదల్చుకున్నాం. ఈ సినిమా క్లైమాక్స్ చూసి షాక్ అవుతారు. అభిమానులు ఇచ్చే ఉత్సాహం మాలో 100 రెట్లు బలాన్ని ఇస్తుంది. జూనియర్ ఎన్టీఆర్ కళ్యాణ్ రామ్‌ని చూస్తుంటే రామలక్ష్మణుల్లా ఉన్నారు. చూడ ముచ్చటగా ఉన్నారు మీరు ఇలానే సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. కళ్యాణ్ రామ్ సపోర్ట్ వల్ల ఈ సినిమాలో నేను ఇంకా అద్భుతంగా చేయగలిగాను. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమా ఏప్రిల్ 18న రిలీజ్ అవుతుంది. తప్పకుండా సూపర్ హిట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.

ప్రొడ్యూసర్ అశోక్ వర్ధన్ ముప్పా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈవెంట్ కి విచ్చేసిన మా తారక్‌కి స్పెషల్ థాంక్స్. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా కోసం కల్యాణ్ రామ్ రెండేళ్ల కష్టపడ్డారు. కల్యాణ్, విజయశాంతి వల్లే ఈ సినిమా సాధ్యపడింది. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి టెక్నీషియన్స్‌కి పేరుపేరునా ధన్యవాదాలు. ఏప్రిల్ 18న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ ఈ సినిమాను చూసి మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. సక్సెస్ మీట్‌కి మళ్లీ తారక్ గారిని ఆహ్వానిద్దాం. అందరికీ థాంక్యు అన్నారు.

సోహెల్‌ఖాన్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. నేను ఎన్టీఆర్ బృందావనం సినిమా చూశాను. అప్పట్నుంచి ఆయనకి అభిమానిగా మారిపోయాను. విజయశాంతికి నేను పెద్ద అభిమానిని. ఆమె అందరికీ స్ఫూర్తి. నన్ను ఈ క్యారెక్టర్‌లో బిలీవ్ చేసిన ప్రదీప్‌కిథాంక్యూ. సినిమా బ్యూటిఫుల్ జర్నీ. సినిమా డెఫినెట్‌గా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ సాయి మంజ్రేకర్ మాట్లా డుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా యూనిట్ అందరికీ థాంక్యూ డైరెక్టర్ ప్రదీప్ అద్భుతంగా ఈ సినిమాని తీశారు. చాలా గ్రేట్ విజన్‌తో సినిమాని రూపొందించారు. విజయశాంతి మా అందరికీ ఇన్స్పిరేషన్. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అందరూ చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను.

యాక్టర్ పృథ్వి మాట్లాడుతూ, ఈ సినిమా ఫస్ట్ డే షూటింగ్ అప్పుడు కళ్యాణ్‌ని ఇది పాన్ ఇండియా రేంజ్‌లో చేద్దాం అని చెప్పాను. అందుకు ఆయన నేను తెలుగువాడిని తెలుగులోనే చేద్దాం అని అన్నారు. థాంక్యూ కళ్యాణ్ రామ్ మమ్మల్ని ఎంతగానో ఎంటర్టైన్ చేస్తున్న జూనియర్ ఎన్టీఆర్‌కి థాంక్యూ సోమచ్. ఇది బ్యూటిఫుల్ సినిమా. అందరూ ఏప్రిల్ 18న వచ్చి సినిమా చూడండి. కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.

డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి మాట్లాడుతూ, నన్ను ఇన్స్పైర్ చేసిన స్టార్ జూనియర్ ఎన్టీఆర్. ఆయన ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగాఉంది. నందమూరి లెగెసిని కంటిన్యూ చేయడం ఒక బాధ్యత. అలాంటి బాధ్యతని నిర్వర్తిస్తున్న ఇద్దరు హీరోలు మా ముందు ఉన్నారు. సన్నాఫ్ వైజయంతిగా చాలా బాధ్యత గలపాత్రలో ఈ సినిమాలో కల్యాణ్ రామ్ కనిపించబోతున్నారు. ప్రొడ్యూసర్స్ ఎక్కడ వెనకడుగు వేయకుండా ఈ సినిమాను తీశారు. ఈ కథని ఒప్పుకున్న విజయశాంతికి థాంక్యూ. అందుకే ఆమె లేడీస్ సూపర్ స్టార్. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ అందరికీ థాంక్యు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అందరికీ థాంక్యు అన్నారు.



## ఏప్రిల్ 18న 'పాడింగ్టన్ ఇన్ పెరూ' ట్రైలర్ రిలీజ్

**పాడింగ్టన్ ఇన్ పెరూ** తాజా ట్రైలర్‌లో అందరికీ ఇష్టమైన ఎలుగుబంటి పెరూ అడవుల గుండా తన గొప్ప సాహసయాత్రకు బయలుదేరినట్లు కనిపిస్తుంది. ఈ ప్రసిద్ధ కుటుంబ వినోదం యొక్క మూడవ భాగం సాహసం, రహస్యాలతో నిండి ఉంది, ప్రేమగల ఎలుగుబంటి అత్త లూసీ, ఎల్ డొరాడోలను వెతుకుతూ ప్రమాదకరమైన అడవులు, అస్థిర నదులు, పురాతన శిథిలాల గుండా ప్రయాణిస్తుంది. పాడింగ్టన్ ఇన్ పెరూకు డౌగల్ విల్సన్ దర్శకత్వం వహించారు, మార్క్ బర్టన్, జాన్ ఫోస్టర్, జేమ్స్ లామోంట్ రాశారు. ఈ చిత్రంలో హ్యూ బోన్నెవిల్లే, ఎమిలీ మోర్టిమర్, జూలీ వాల్టర్స్, జిమ్ బ్రాడ్‌బెంట్, ఇమెల్డా స్టాంటన్ మరియు కార్లా టౌస్ నటించగా, ఒలివియా కోల్మన్, ఆంటోనియో బాండెరాస్ ,బెన్ విన్షా పాడింగ్టన్ గాత్రదానం చేశారు. సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా 2025 ఏప్రిల్ 18న భారతీయ సినిమా థియేటర్లలో 'పాడింగ్టన్ ఇన్ పెరూ'ను ప్రత్యేకంగా విడుదల చేస్తుంది.




## 'పోలీస్ వారి హెచ్చరిక్ష ఆడియో లాంచ్!



**అభ్యుదయ దర్శకుడు** బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'పోలీస్ వారి హెచ్చరిక్ష!. తూలికా తనిష్క క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 12న అనగా శనివారం నాడు ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ ని అతిథుల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ ఈవెంట్‌లో తనికెళ్ల భరణి మాట్లాడుతూ,నేను గతంలో బాబ్జీతో కలిసి పని చేశాను. కానీ ఈ చిత్రంలో ఔట్ డోర్‌లో ఉండటం వల్ల చేయలేకపోయాను. కానీ బాబ్జీతో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఈ సినిమా ఆడియోలాంచ్ ఈవెంట్‌కి వచ్చాను. ఈ సినిమా కంటెంట్ గురించి విన్నాను. ఆ కంటెంట్ విన్నాక ఈ సినిమాని కచ్చితంగా సపోర్ట్ చెయ్యాలి అనిపించింది. అంత బాగుంది. ఈ సినిమా కంటెంట్‌పై నాకు నమ్మకం ఉంది. ఈ సినిమాని తప్పకుండా మీరు ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, సమాజంలో జరిగే చెడులను ప్రశ్నించే సినిమాలు రావాలి. ఈ సినిమా కూడా అలాంటి కోవకే చెందిన సినిమా. గతంలో ఎన్టీఆర్, సూపర్ స్టార్ కృష్ణ, మోహన్ బాబు లాంటి నటులు ఎర్ర జెండాను పట్టుకొని కమ్యూనిస్ట్ అంశాలతో చక్కటి సందేశాత్మక చిత్రాలు తీశారు. ఆ సినిమాలను జనాలు ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు బాబ్జీ అలాంటి ఆశయాలతో ఈసినిమా చేశారు. ఇలాంటి సినిమాని అందిస్తున్నందుకు డైరెక్టర్ బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్దన్‌కి అభినం దనలు అన్నారు.

జయసుధ మాట్లాడుతూ, బాబ్జి సినీ పరిశ్రమలోకి వచ్చినప్పటి నుంచి నాకు బాగా పరిచయం. సినిమా కంటెంట్ చాలా బాగుంది. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నాను. డైరెక్టర్ బాబ్జీ కి, నిర్మాత బెల్లి జనార్దన్‌కి ఆల్ ది బెస్ట్ అని అన్నారు. ఇక ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, ప్రజానాట్యమండలి వేదిక నుంచి వచ్చిన బాబ్జీ తీసిన ఈ సినిమా గురించి విన్నప్పుడు ఇది సమాజానికి ఉపయోగపడే అద్భుతమైన సినిమా అని అర్థమయ్యింది. ఇలాంటి సినిమాలు ఇంకా ఎన్నో రావాలి. బాబ్జి మంచి సినిమా తీయడం కోసం ఎంత టైం అయినా తీసుకొని ఆ సినిమా బాగా వచ్చే దాకా కష్టపడతారు. ఇప్పుడు ఆయన బిడ్డతో ఇంత మంచి సినిమా తీశారు. బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్దన్‌కి ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నాను అని అన్నారు.

అజయ్ ఘోష్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నేను చాలా గొప్ప పాత్రను పోషించాను. ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలి. ఈ సినిమా విడుదల తరువాత మాదర్శకుడు బాబ్జీ సక్సెస్ ఫుల్ దర్శకుడిగా సినీ పరిశ్రమలో తనదైన సంతకం చేసేస్తారు. నాకు అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ బాబ్జీకి, ప్రొడ్యూసర్ జనార్దన్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .అని అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరయిన వివిధ వామ పక్ష పార్టీల నేతలు శాసనసభ సభ్యులు కూనం నేని సాంబశివ రావు, యఎల్ సి సత్యం , సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీలు మాట్లాడుతూ, వామపక్షాల ఐక్యతను చాటేలా యీ సినిమా ఆడియో ఫంక్షన్‌కు మేము హాజరయ్యాము. ఒక గొప్ప సామాజిక లక్ష్యంతో మా ప్రజా నాట్యమండలి బాబ్జీ రూపొందించిన ఈ సినిమాను జనంలోకి తీసుకెళ్లి దీనిని విజయవంతం చేయాలని, తద్వారా రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి చిత్రాలు మరిన్ని రావడానికి రెండు రాష్ట్రాలోని మా పార్టీల, ప్రజా సంఘాల సభ్యులు, అభిమానులు కృషి చేయాలని మేము ఈ వేదిక నుంచి సంయుక్తంగా పిలుపు ఇస్తున్నామని ప్రకటించారు.

## బిజీబిజీగా 'దివి'



**సినిమాల్లో చిన్న చిన్న** పాత్రలు చేసి పాపులర్ అయిన దివి.. ఆతర్వాత విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. సినిమాల పట్ల ఆసక్తితో 2017లో మోడలింగ్‌తో తన కెరీర్‌ను ప్రారంభించింది. ఈ అమ్మడు. 2018లో "లెట్స్ గ్లో అనే లఘు చిత్రంతో నటనలోకి అడుగుపెట్టింది. 2019లో మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాతో తెలుగు సినిమా రంగంలోకి ప్రవేశించి సినిమాల్లో చిన్నచిన్న పాత్రలు చేసి పాపులర్ అయిన దివి ఆతర్వాత విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో మహేష్ బాబు ఫ్రెండ్‌గా చిన్న పాత్రలో మెరిసింది. ఆ తర్వాత ఏ1 ఎక్స్‌ప్రెస్ (2019), క్యాబ్ స్టోరీస్ (2021), గాడ్ ఫాదర్ (2022) వంటి సినిమాల్లో నటించింది. మొన్న ఈ మధ్య దివి నటించిన లంబసింగి (2024) సినిమా హీరోయిన్‌గా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చింది. దివి 2020లో బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4లో కంటెస్టెంట్‌గా పాల్గొని విశేషమైన గుర్తింపు పొందింది. ఈ షో ఆమెకు బాగా పాపులారిటీ తెచ్చిపెట్టింది. హైదరాబాద్ టైమ్స్ 2020లో ఆమెను టీవీ రంగంలో మోస్ట్ డిజైరబుల్ వుమెన్‌గా ప్రకటించింది. దివి సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ, తన ఫోటో షూట్‌లతో అభిమానులను ఆకర్షిస్తుంది. ప్రస్తుతం ఆమె సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఫ్యాషన్ ఈవెంట్‌లలో సందడి చేస్తూ కెరీర్‌లో ముందుకు సాగుతోంది. తాజాగా దివి షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్లను కవ్విస్తున్నాయి. ఈ ఫొటోల్లో తన అందంతో ఆకట్టుకుంది.

## వైభవంగా జరిగిన 'టీచ్ ఫర్ చేంజ్' కార్యక్రమం



**షో స్టాపర్‌గా** షోకు నూతనో త్సాహం తీసుకువచ్చిన రియా చక్రవర్తి. ఒక మహోన్నత కార్యక్రమం కోసం ఫ్యాషన్ అంటూ గత కొన్నేళ్లుగా నిధుల సేకరణ కార్యక్రమం కోసం వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను ఒకే దరికి తీసుకువచ్చి లక్ష్మీ మంచు నిర్వహిస్తోన్న 'టీచ్ ఫర్ చేంజ్' వార్షిక నిధుల సేకరణ 2025 కార్యక్రమం నేడు జరిగింది. మెరుగైన విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే మహోన్నత లక్ష్యంతో కృషి చేస్తోన్న టీచ్ ఫర్ చేంజ్, పేద పిల్లలకు అభ్యాస అవకాశాలను మార్చడంలో ముందంజలో ఉంది. ఈ సంవత్సరం మరింత పెద్ద ప్రభావాన్ని చూపడానికి ఇది సిద్ధమైనది. తమ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్సాహంగా జరిగింది. బాలీవుడ్ నటి రియా చక్రవర్తి షోస్టాపర్‌గా రన్‌వేకు కొత్త సొబగులద్దారు. ఈ సంవత్సరం ఫ్యాషన్ షోకేస్‌లో ప్రఖ్యాత డిజైనర్ స్వాతి వెల్దండి రూపొందించిన అద్భుతమైన కలెక్షన్‌ను ప్రదర్శించారు. ఆభరణం నుండి అద్భుతమైన ఆభరణాలు కూడా ఈ షోలో భాగంగా ప్రదర్శించారు. టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమంలో భాగంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను పెంపొందించాలనే లక్ష్యంతో సినిమా, క్రీడలు, ఫ్యాషన్ రంగాలలోని ప్రముఖ వ్యక్తులు రన్‌వేపై నడిచారు.

ఈ కార్యక్రమం గురించి లక్ష్మీ మంచు మాట్లాడుతూ, టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం ఫ్యాషన్ కార్యక్రమం కంటే ఎక్కువ. ఇది విద్య ద్వారా జీవితాలను మార్చడానికి కృషి చేసే ఉద్యమం. రియా చక్రవర్తి, స్వాతి వెల్దండి, ఆభరణంతో పాటుగా పరిశ్రమ భాగస్వాములందరి నుండి లభించిన అద్భుతమైన మద్దతు పట్ల మేము చాలా సంతోషంగా వున్నాము. వారి దాతృత్వం, ఓ మహోన్నత కారణం కోసం చూపుతున్న నిబద్ధత అత్యంత అవసరమైన పిల్లలకు మెరుగైన విద్యా అవకాశాలను అందించాలనే మా లక్ష్యానికి తోడ్పడతాయి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల తన సంతోషం వ్యక్తం చేసిన రియా చక్రవర్తి మాట్లాడుతూ, మెరుగైన భవిష్యత్తుకు విద్య కీలకం. చిన్న పిల్లల జీవితాలపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపే కార్యక్రమంలో భాగం కావటం గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్. హెచ్ఐసిసి జనరల్ మేనేజర్ రూబిన్ చెరియన్ మాట్లాడుతూ, టీచ్ ఫర్ చేంజ్ తో భాగస్వామ్యం చేసుకోవడం సంతోషంగా ఉంది. నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ వద్ద మేము మన సమాజంలోని ప్రతి ఒక్కరినీ ఉద్ధరించాలని కోరుకుంటున్నాము. మన దేశంలోని పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం సృజనాత్మకత, కరుణను కలిపే కార్యక్రమం నిర్వహించడం గౌరవంగా భావిస్తున్నాము అని అన్నారు.

లక్ష్మీ మంచు, సైనా నెహ్వాల్, ఈషా రెబ్బా, హెబ్బాపటేల్, శివానీ రాజశేఖర్, శివతి రాజశేఖర్, శివత్మిక రాజశేఖర్, సాన్వి మేఘానా, అవంతికా మిశ్రా, రాశి సింగ్, కవితా తాపార్, సంధ్య రాజూ దక్షా నాగర్కర్, అనసూయ భరద్వాజ్, జాస్మిన్ భాసిన్, కేటికా శర్మ, అక్షర గౌడ, పాయల్ రాజ్‌పుత్, వాసుకి, శ్రీమాయి రెడ్డి, ఇషా రావు నాగరం, మనసా వారణాసి, లిలిక్తా యలమాంచాలి, సినీ హీరోలు ప్రియతం, మిష్కత్ వర్మ, సౌరాబ్ ధింగ్రా, అరవింద్ కృష్ణ, కశ్యప్ పరుపల్లి, ఆదిత్ అరుణ్, ప్రిన్స్ సిసిల్, నిఖిల్ విజయేంద్ర సింహా కొడురి, నవ్‌దీప్, శివ కందూకురి, అఖిల్ సార్తాక్, వరున్ సాందూష్, వరుణ్ నోథేన్. ఫ్యాషన్ వాక్ తో అదరగొట్టారు. ప్రముఖ స్పాన్సర్లు, భాగస్వాముల మద్దతుతో, టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ 2025 ఒక మరపురాని రాత్రిగా నిలిచింది.

## 'ఆయనతో నటించడం అదృష్టంగా భావిస్తున్నా..' : సంయుక్త



**హీరోయిన్ సంయుక్త** రీసెంట్‌గా గుంటూరులో సందడి చేసింది. నగరంలోని లక్ష్మీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ గోల్డ్ షాక్ ఓపినింగ్‌కి వెళ్లిన ఆమె.. ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'అఖండ2 సినిమాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. అఖండ2 సినిమాలో హీరోయిన్‌గా నటించడం ఆనందంగా ఉంది. బాలయ్యతో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం అని చెప్పుకొచ్చింది. కాగా 'అఖండ2 సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న 'అఖండ2 కు సీక్వెల్‌గా రాబోతున్న విషయం తెలిసిందే. నందమూరి నట సింహం బాలకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. బాలయ్య రెండో కూతురు తేజస్విని సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే బాలయ్య బోయపాటి కాంబోలో వచ్చిన అన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. అలాగే 'అఖండ2 కూడా సూపర్ సక్సెస్ అందుకోవడంతో అఖండ2పై నందమూరి ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు ఉన్నాయి.

## స్టన్నింగ్‌లుక్స్‌లో ప్రణీత



**టాలీవుడ్ హీరోయిన్** ప్రణీత శుభాష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. కానీ, అనుకున్నంత స్టార్ డమ్ అయితే రాలేదు. దీంతో సినిమాల్లో సెకెండ్ హీరోయిన్‌గా నటించసాగింది. అయినప్పటికీ నో యూజ్. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుంది. అంతేకాకుండా ఒక పాప, బాబుకు కూడా జన్మనిచ్చింది. ప్రస్తుతం మ్యారీడ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులకు దగ్గరవుతూ ఉండేది ఈ బ్యూటీ. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ప్రణీత తన ఇన్‌స్టాగ్రామ్వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో వైట్ కలర్ డ్రెస్ వేసుకుని స్టన్నింగ్ లుక్స్‌తో ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. దీంతో ఈ పిక్స్ కాస్త నెట్టింట వైరల్‌గా మారాయి.

# ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపచేసే పసుపు

ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపజేయడంలో పసుపుది కీలక పాత్ర. అందుకే ఫేస్‌ప్యాక్, స్క్రబ్.. వంటివి తయారుచేసే క్రమంలో దీన్ని విరివిగా వాడుతుంటాం. ఇందులోని సుగుణాలు, ఔషధ గుణాలు పలు చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసి మోముకు మెరుపును అందిస్తాయి. అయితే దీన్ని వాడే క్రమంలో మనం చేసేకొన్ని పొరపాట్లు చర్మ అందాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఇంతకీ అవేంటో తెలుసుకొని సరిదిద్దుకుందాం రండి.



పసుపు రోజ్‌వాటర్, పాలు, నీళ్ల.. వంటి పదార్థాల్లో కలుపుకొని ముఖానికి పూతలు వేసుకోవడం మనకు అలవాటే? అయితే ఈ క్రమంలో కొంతమంది ఎక్కువ మెరుపు రావాలన్న ఉద్దేశంతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు ఆ ప్యాక్ తొలగించకుండా అలానే ఉండిపోతారు. నిజానికి పసుపు కలిపిన ఫేస్‌ప్యాకన/ స్క్రబ్ ఏదైనా సరే. 20 నిమిషాలకు మించి ఉంచుకోవదనదని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ అంతకంటే ఎక్కువ సమయం పాటు శుభ్రం చేసుకోకుండా ఉండిపోతే.. ముఖంపై పసుపు రంగు మాదిరి మచ్చలు ఏర్పడడంతో పాటు మొటిమలు కూడా వచ్చే ప్రమాదం ఉందట.

**సబ్బు వాడద్దు !....** సాధారణంగా ముఖం కడుక్కోవాలనుకున్నప్పుడు సబ్బు ఉపయోగించడం మనకు అలవాటే! ఫేస్‌ప్యాక్/స్క్రబ్ వేసుకున్నా. తొలగించుకునే క్రమంలో సబ్బుతో రుద్దుకొని మరీ శుభ్రం చేసుకుంటాం. అయితే పసుపుతో వేసుకున్న ఫేస్‌ప్యాక్/స్క్రబ్.. వంటివి తొలగించుకునే క్రమంలో సబ్బు వాడద్దంటున్నారు నిపుణులు. అయితే మూడు నాలుగ్గంటల తర్వాత మాత్రం గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు. ఈ విషయంలో మీకేమైనా సందేహాలుంటే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. అలాగే ముఖం కడుక్కున్నాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకండి.

**ఈ విషయంలో జాగ్రత్త!...** కళ్ల కింద నల్లటి వలయాలు,క్యారీ బ్యాగుల్ని దూరం చేసుకోవడానికి..కంటి అలసటను తగ్గించడానికి కొంతమంది కొన్ని ఐ ప్యాక్స్ వేసుకుంటారు. అయితే ఇలాంటి వాటిలో పసుపు వాడకపోవ డమే మంచిదం టున్నారు నిపుణులు. వీటితో పాటు పసుపు ఉపయోగించి తయారు చేసి ఫేస్‌ప్యాక్స్ ముఖంపై సమానంగా పరచుకునేలా వేసుకోవడం, పూర్తి తొలగి పోయేలా శుభ్రం చేసు కోవడమూ ముఖ్యమే! అలాగే ఈ క్రమంలో వేడినీటి కంటే చల్లటి/ గది ఉష్ణోగ్రత వద్ద నీటినే వాడమంటున్నారు. నిపుణులు.

# అదుపు లేని మనసు!

మానవుని మనసు ఎప్పుడూ నిలకడగా ఉండదు. పరి పరి విధాలుగా పరి భ్రమిస్తూ ఉంటుంది. మనసు లయ తప్పినప్పుడు ఎన్నో అరాచకాలు జరిగిపోతుంటాయి. దీనికి కారణం ఎవరూ అని ప్రశ్నించు కుంటే మనసే అనే సమాధానం వస్తుంది. అందుకే మనసును అదుపులో ఉంచు కోవాలి. ప్రఖ్యాత ఇటలీ తత్వ వేత్త మాకీయవెల్లి మానవుని మనసు ఊసరవెల్లి లాంటిదని అభివర్ణించాడు. రంగులు మార్చే ఊసర వెల్లికి మానవునికి దగ్గర సంబంధం ఉందని చెప్పడం గమనార్హం. ఊసర వెల్లి తనకు హాని జరుగుతుందని భయంతో రంగులు మారిస్తే మానవుడు అలా కాకుండ ఇచ్చిన మాట మీద నిలబడక ఏవో సాకులు చెప్పే వాళ్ళు కోకొల్లలు. మరియు సాయం సంధ్యా సమయంలో ఆకాశం వైపు చూసి బారులుగా వెళుతున్న పక్షుల ను చూసి నేను కూడా పక్షి మాదిరి రూపాంతరం చెందితే బాగుండు అనుకుని ఇంతలో మనసు మారి వేగంగా పొదలలోకి వెళుతున్న జింక పిల్లలా మారిపోతే బాగుండును అనుకుంటాడు. ఆ జింక పై ఏదైనా క్రూరమృగం దాడి చెస్తే ఆమ్మో అనుకుని మనసును అదుపులో ఉంచుకుంటాడు. అంతవరకు బాగానే ఉన్నా క్రూర మృగంను చూసి నప్పుడు మనిషి మనసు మేల్కొంటుంది. అప్పుడే దైవం గుర్తు వచ్చి తనకు తెలియకుండా వేడుకుంటాడు. మనసు ఆ విధంగా మారుతున్నది తద్వారా ఆధ్యాత్మికతకు లోనైభగ వంతుని దర్శిస్తాడు. అదే క్రమంగా అలవడి రోజు దైవ చింతనలో గడుపుతాడు. వ్యక్తికి చంచల మనసుకు అంత తేడా ఉంది. చంచల మనసును అదుపులో పెట్టుకోకపోతే కొన్ని నేరాలు కూడా జరిగి పోతుంటాయి. అందుకే మనసు ఎప్పుడూ నిబ్బరంగా ఉంచు



# పనులను సమన్వయం చేసుకోవాలి

ఇటు ఇంటి పనైనా, అటు ఆఫీస్ వర్క్ అయినా సమయానికి పూర్తి కావాలంటే ముందుగా ప్రాథమ్యాలను నిర్ణయించుకోవడం ముఖ్యమన్నది తెలిసిందే. ఇందుకోసం ఆ రోజు చేయాల్సిన పనులేంటి? వాటిలో అత్యంత ప్రాధాన్యమున్నవేంటి? ఇలా ఓ జాబితా తయారుచేసుకోవాలి. ఈ సూత్రం ఆఫీస్ పనులకే కాదు..

ఇంటి పనులకూ వర్తిస్తుంది. విరామం కావాల్సిందే..! నిరంత రాయంగా పని చేసినా తీవ్ర ఒత్తిడి ఎదురవుతుంది. తద్వారా ఆపై అటు ఆఫీస్ పని, ఇటు ఇంటి పనిపై దృష్టి పెట్టలేరు. ఫలితంగా దాని ప్రభావం చివరికి వర్క్‌-లైఫ్ బ్యాలన్స్ పైనే పడుతుంది. కాబట్టి ఏ పనైనా, ఎంత బిజీగా ఉన్నా నిర్ణీత వ్యవధుల్లో కొద్దిసేపు విరామం తీసుకోవడం మంచిది. దానివల్ల మనసు తిరిగి ఉత్తేజితమవుతుంది. అలాగని కాఫీ/టీలు తెగ తాగేయడం వల్ల ఆరోగ్యానికే నష్టం. కాబట్టి ఈ క్రమంలో పని ప్రదేశాన్ని వదిలికాసేపు నడవడం, మీకు నచ్చిన వారితో ఫోన్లో మాట్లాడడం, ఉన్న చోటే మెడిటేషన్ చేయడం ఆహ్లాదకరంగా ఉంటే మొక్కలు లేదా బొమ్మల్ని చూడడం..వంటివి చేయచ్చు. ఎంతైనా..మనకుకు ఒత్తిడిగా అనిపించినప్పుడు నచ్చిన పని చేస్తే ఆ ఆనందమే వేరుకదా! ఇలా ఎప్పటికప్పుడు మనసును ప్రశాంతపరచుకుంటే చాలు..

ఏ పనైనా చకచకా పూర్తి చేసేసుకోవచ్చు.

ఆరోగ్యంతో.. ఇటు ఇంటి పని చేయాలంటే శరీరం సహకరించాలి. అటు ఆఫీస్ పనులు పూర్తి చేయాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. ఈ రెండూ సాధ్యం కావాలంటే ముందు మనం ఆరోగ్యంగా ఉండడం ముఖ్యం. ఇందుకోసం తీసుకునే ఆహారం, చేసే వర్కవుట్స్ కీలకమని చెప్పచ్చు. చాలామంది మహిళలు బిజీ బిజీ అంటూ తమ కోసం కాస్త సమయమైనా కేటాయించుకోలేరు. ఆహారం విషయంలోనూ శ్రద్ధ వహించరు. వేళకు భోజనం చేయరు. తద్వారా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఎంత బిజీగా ఉన్నా సమయానికి భోజనం చేయడం ముఖ్యం అలాగే రోజూ ఓ అరగంట పాటు వ్యాయామం, ధ్యానం.. వంటివి చేస్తే మనసుకూ ఉల్లాసంగా ఉంటుంది. ఇక కుటుంబంతో కలిసి చేస్తే వారితో మరింత సమయం గడిపిన వారవుతారు. ఇలా సంపూర్ణ ఆరోగ్యం సొంతమైతే వర్క్‌-లైఫ్ బ్యాలన్స్ చేయడం పెద్ద కష్టమనిపించదు. కావాలంటే ట్రై చేసి చూడండి.

# ఫ్రిజ్‌లో పెట్టే వస్తువుల పట్ల జాగ్రత్త!

చాలా వరకూ స్కిన్ కేర్ ఉత్పత్తులపై ఎండ తగలని, చల్లగా ఉండే ప్రదేశాల్లో ఉంచమనే ఉంటుంది. చర్మానికి చల్లగా వేసే ప్యాక్‌లు ఎంత హాయిగా అనిపిస్తాయో! అలాంటప్పుడు వీటినీ ఫ్రిజ్‌లో పెట్టి వాడుకుంటే..? ఆహార పదార్థాలు త్వరగా పాడవకుండా ఫ్రిజ్‌లో పెడతాం కదా! అది స్కిన్ కేర్ ఉత్పత్తులకూ వర్తిస్తుంది. సహజ, సేంద్రియ ఉత్పత్తుల్లో నిల్వ కారకాలు వాడరు. దీంతో త్వరగా పాడయ్యే అవకాశమెక్కువ. ఇలాంటప్పుడు వాటిని ఫ్రిజ్‌లో పెడితే త్వరగా పాడవ్వవు. కళ్లు ఉబ్బ డం, మంట పుట్టడం లాంటివి జరిగితే చల్లని నీటిలో తడిపి, పిండేసిన వస్త్రాన్ని కళ్లపై ఉంచుతాం. కీర, బంగాళదుంప ముక్కల్ని చల్లగా ఉంచినా త్వరగా ప్రయోజన ఉంటుంది గమనించారా? ముఖం మంటగా ఉంచినప్పుడు, ఏవైనా అలర్జీలు వచ్చినా చల్లగా ఏదైనా ఉంచితే ఎంత హాయిగా ఉంటుంది? అన్నీ ప్రయోజనాలే. ఇంకెందుకు ఆలస్యం.. క్రీములన్నీ ఫ్రిజ్‌లో పెట్టేద్దాం అంటారా? ఆగండాగండి..చల్లదనం చర్మానికి మంచిదే!కానీ అన్నింటికీ ఒకే మంత్రం అంటేఎలా? ఐ క్రీములు అలసిన కళ్లను సేదతీరుస్తాయి. ఉబ్బు,గీతలు వంటివీ తగ్గస్తాయి. వీటిని పెడితే ప్రయోజనమే. జెల్ ఆధారిత, షీట్ మాస్క్‌లుకూడా చల్లగా ఉన్నప్పుడు మరింత ప్రయోజ నాన్ని అందిస్తాయి. పైగా చర్మానికి తాజా లుక్‌ని ఇస్తాయి. వీటినీ పెట్టొచ్చు. ఇక సీరమ్‌లు.. ముఖ్యంగా విటమిన్ సి ఉన్నవి ఆక్సిడేషన్‌కి గురయ్యే అవకాశమెక్కువ.

# టొమాటో పొడి

కొన్నిసార్లు టొమాటోలు ఎక్కువ ధర ఉంటాయి. అంతధర పెట్టి కొనాలంటే కష్టంగానే అనిపిస్తుంది. అలాంటప్పుడు కొన్ని మాత్రమే కొని వాటిని జాగ్రత్తగా వాడుతుంటాము. అటువంటి సందర్భాలలో టమాటా రుచిని పొందాలంటే వాటిని పొడి చేసుకుని నిలువ పెట్టుకుని రసం, చారు, కూరల్లో వాడుకుంటే టమాటో రుచి పొందవచ్చు. అది ఎలాగో చూద్దామా! మరీ పచ్చివి,మిగుల పండినవి కాకుండా దోర టమాటోలను తీసుకోవాలి. వాటిని కడిగి, తడి లేకుండా తుడిచి సన్నటి ముక్కలుగా తరగాలి. పళ్లెంలో శుభ్రమైన వస్త్రం పరిచి దాని మీద టొమాటో ముక్కలను పరవాలి. రాత్రికి ఫ్యాన్ కింద, పగలు ఎండలో ఇలా మూడు రోజులపాటు ఎండబెట్టాలి. బాగా ఎండిపోయాక మెత్తడి పొడి చేసి గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి. ఇక ఈ పొడిని రసం, చారు, కూర ఎందులోనైనా వేసుకోవచ్చు. ఈసారి టొమాటోలు ఎక్కువగా ఉన్నప్పుడు పాడైపోతాయనే బెంగ లేకుండా ఇలా చేసి చూడండి.



# సి- విటమిన్ పుష్కలంగా ఉండే పండ్లు

శరీరానికి సి-విటమిన్ ఎంతో అవసరం. కణాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి.. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే గుణం సి-విటమిన్‌కు ఉంది. ఇంతకీ ఏయే పండ్లలో సి-విటమిన్ ఎక్కువ దొరుకుతుందో తెల్చుకుందాం. వందగ్రాముల నారింజలో 53 మిల్లీ గ్రాముల సి-విటమిన్ ఉంటుంది. గుప్పెడు నల్లద్రాక్ష తింటే 181 మి.గ్రా సి.విటమిన్ లభ్యమవుతుంది. అంటే నారింజ పండ్లకంటే మూడు రెట్లు ఎక్కువ. కివి పండ్లలో మినరల్స్, ఫైబర్ కంటెంట్ ఎక్కువ. వంద గ్రాముల కివి పండ్లలో 93 మి.గ్రా. విటమిన్-సి దొరుకుతుంది. స్ట్రాబెర్రీస్ లో అధికంగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. కనీసం వందగ్రాముల స్ట్రాబెర్రీలను తింటే 58 గ్రాములు సి- విటమిన్ శరీరానికి అందుతుంది. బరువు తగ్గటానికి, జీర్ణక్రియ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడే బొప్పాయి.

# తెలుగు రాష్ట్రాలతో సహా 21రాష్ట్రాల్లో వందశాతం పూర్తయిన రైల్వే విద్యుద్దీకరణ

## 2026నాటికి దేశవ్యాప్తంగా వందశాతం పూర్తి

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** ఓ పక్క భారత స్వాతంత్ర్య మహాసంగ్రామం ఉధృతంగా సాగుతున్న సమయం. మరోపక్క నాటిపాలకులు తమ స్వప్రయోజనాల కోసమో లేక అభివృద్ధి కోస మో వేసిన బాటలు నేటి తరానికి మార్గదర్శకంగా మారాయి. తొలినాళ్లలో స్టీమ్ ఇంజన్లతో ప్రారంభమైన రైల్వే శకం,క్రమేణా డీజిల్ ఇంజన్లుగా కొనసాగుతూ ప్రస్తుతం విద్యుత్ రైలు ఇంజన్‌ల ప్రస్థానం నడుస్తోంది.

**విద్యుత్ రైలు ఇంజన్‌లకు విద్యుత్ సరఫరా ఎలా అవుతుంది:** ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విద్యుత్ శాఖల పవర్ గ్రిడ్‌ల నుంచి ఉత్పత్తి అయ్యే 220కేవీ విద్యుత్‌ను రైల్వే శాఖ కొనుగోలు చేసి 132కెవి విద్యుత్‌ను రైల్వే సబ్‌స్టేషన్‌లకు దిగుమతి చేసుకుని ట్రాన్స్ ఫర్‌ల ద్వారా 25కెవి స్టెప్ డౌన్‌లోడ్‌తో ఓవర్ హెడ్ ఎక్విప్ మెంట్(ఓహెచ్ఇ)కు రైలు మార్గానికి ఇరువైపులా అవసరం మేరకు 25-30కి.మీలు చొప్పున విద్యుత్ రైలు ఇంజన్‌ల ద్వారా వినియోగిం చుకుంటారు.

**విద్యుత్ రైలు ఇంజన్లు వాటి రకాలు:** విద్యుత్ రైలు ఇంజన్లు ముఖ్యంగా బ్రాడ్ గేజ్ రైలు మార్గంలో వినియోగిస్తారు. వీటిని ట్రాక్షన్ డిసిగా వ్యవహరిస్తారు. వీటిలో గూడ్స్ రైలు సర్వీసులను వినియోగించే ఇంజన్‌లకు డబ్ల్యూడిజిగాను, పాసింజర్ రైలు సర్వీసులకు ఉపయోగించే ఇంజన్‌లకు డబ్ల్యూడిపిగాను,షంటింగ్ నిర్వహణ నిమిత్తం ఉపయోగించే ఇంజిన్‌లకు డబ్ల్యూడిఎస్‌గాను, గూడ్స్,పాసింజర్ రైలు సర్వీసులకు ఉపయోగించే సర్వీసులకు డబ్ల్యూడిఎం(మిక్స్‌డ్)గా పరిగణిస్తారు. వందేళ్ల క్రితం బొంబాయి వీటి-మద్రాసు ప్రధాన రైలు మార్గంలో ప్రారంభించిన విద్యుత్ రైలు మార్గంలో స్వాతంత్రానికి పూర్వం 1925-47మధ్య 388రూట్ కి.మీలను(ఆర్‌కెఎం) విద్యుధీకరించగా, నేడు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో రైల్వే విద్యుదీకరణ, వందశాతం మైలురాయికి చేరు కుంది. వందేళ్ల విద్యుత్ రైలు మార్గం ప్రస్థానంలో రాయలసీమలో అంచెలంచెలుగా పూర్తి అయిన రైల్వే విద్యుదీకరణ వివరాలు ఇలా ఉన్నాయి. 1948-2014 మధ్య 21,413కి.మీలను విద్యుదీకరించగా 2014-19ఐదేళ్లలో 13,647ఆర్‌కేఎంలు 2019-24ఐదేళ్లలో 27,968ఆర్‌కెఎంలను విద్యుదీకరించడం ద్వారా ఈ ఏడాది మార్చి 1నాటికి 64,982ఆర్‌కెఎంలను విద్యుదీకరించారు.


**రాష్ట్రాలవారిగా వందశాతం విద్యుదీకరణ పూర్తి అయిన వివరాలు :** ఆంధ్రప్రదేశ్‌లో 3,841కి.మీ,తెలంగాణలో 1,940కి.మీ, బీహార్-3,855 కి.మీ,చండీఘడ్-16కి.మీ, చత్తీస్‌ఘడ్-1,296 కి.మీ, ఢిల్లీ-183కి.మీ, హర్యానా-1,780కి.మీ,హిమాచల్ ప్రదేశ్-67కి.మీ,జమ్మూకాశ్మీర్-413కి.మీ,జార్ఖండ్-2,577కి.మీ,కే రళ-1,046కి.మీ, మధ్యప్రదేశ్-4,970కి.మీ, మహారాష్ట్ర-5,815 కి.మీ, మేఘాలయ-9కి.మీ, నాగాలాండ్-11కి.మీ, ఒరిస్సా-2,918కి.మీ,పాండిచ్చేరి-21కి.మీ,పంజాబ్-2,288కి.మీ, ఉత్తరప్రదేశ్-8,546కి.మీ,ఉత్తరఖండ్-347కి.మీ,త్రిపుర-271కి.మీ లను పూర్తిస్థాయిలో విద్యుదీకరణ వందశాతం మైలు రాయిని అధిగమించింది. అలాగే పశ్చిమ బెంగాల్‌లో 98.64శాతం, రాజస్థాన్- 97.38శాతం, గుజరాత్-97.19శాతం, కర్ణాటక-96.49శాతం, తమిళనాడు- 93.87శాతం,గోవా-88.17శాతం, అస్సాం-66.27శాతం చొప్పున రైలు మార్గాన్ని విద్యుదీక రించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో 12కి.మీ, మణిపూర్-13కి.మీ,మిజోరంలో 2కి.మీల మేర పూర్తి చేయాల్సి ఉంది. వెరసి మొత్తంగా 66,546బ్రాడ్‌గేజ్ రూట్ కిలోమీటర్లకు గాను ఫిబ్రవరి 28వరకు మొత్తంగా 64,982కి.మీ లను(97.64శాతం) విద్యుదీకరించగా మిగిలిన 1,564కి.మీల రైలు మార్గాన్ని 2026నాటికి దేశవ్యాప్తంగా వందశాతం విద్యుదీకరించనున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి.



**రాయలసీమలో రైల్వే విద్యుదీకరణ ప్రస్థానం :** రాయలసీమలో ప్రప్రథమంగా గూడూరు- రేణిగుంట-తిరుపతి(సింగల్ లైన్‌ను) 1984 నవంబరు 11న రేణిగుంట-నందలూరు సింగల్ లైన్ రైలు మార్గాన్ని 2004సెప్టెంబరు 11న, గూడూరు-రేణిగుంట-తిరుపతి డబుల్‌లైన్ మార్గాన్ని 2004డిసెంబరు 15న విద్యుదీక రించారు. తిరుపతి-కాట్పాడి సింగిల్ లైన్‌ను 2007డిసెంబరు 8న, రేణిగుంట-నందలూరు డబుల్ లైన్‌ను 2008జూలై 30న, నందలూరు-కమలాపురం డబ్లింగ్ రైలు మార్గాలను 2010 డిసెంబరు 29న, కమలాపురం-ముద్దనూరు డబ్లింగ్ రైలు మార్గాన్ని 2011డిసెంబరు 31న,ముద్దనూరు-తాడిపత్రి డబ్లింగ్ రైలు మార్గాన్ని 2013 మార్చి 31న, తాడిపత్రి-వేములపాడు డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2013జూన్ 30న, వేములపాడు-జక్కలచెరువు డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2013 సెప్టెంబరు 8న, జక్కల చెరువు-గుత్తి డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2013 నవంబర్ 7న, గుత్తి-గుంతకల్లు డబుల్ లైన్ మార్గాన్ని 2013 డిసెంబరు 5న విద్యుదీకరించారు. గుత్తి-ధర్మవరం సింగిల్ లైన్ రైలు మార్గాన్ని 2015మే 28న, గుంతకల్లు-నంచర్ల డబుల్ లైన్ మార్గాన్ని 2014 ఏప్రిల్ 5న,వాడి-చిక్‌సాగూర్ డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2016సెప్టెంబరు 11న, నంచర్ల-ఆదోని డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2017 ఫిబ్రవరి 2న,చిక్‌సాగూర్-రాయచూర్ డబుల్ లైన్ మార్గాన్ని 2017 మార్చి 4న,ఆదోని- మంత్రాలయం-రాయచూర్ యార్డ్ డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2017 మార్చి 14/15వ తేదీల్లో, రాయచూరు-మంత్రాలయం డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2017 ఏప్రిల్ 27న, గుంతకల్లు-డోన్,గుత్తి-పెండేకల్లు సింగిల్ లైన్ రైలు మార్గాలను 2017 జూన్ 24న, డోన్-పాణ్యం సింగిల్ లైన్ రైలు మార్గాన్ని 2017నవంబరు 27న,గుంతకల్లు- గూళ్యపాలెం, ఖాదర్‌పేట్-కల్లూరు సింగిల్ లైన్, గూళ్యపాలెం-ఖాదర్‌పేట్ డబుల్ లైన్ రైలు మార్గాలను 2018నవంబరు 13న, గుంతకల్లు-బళ్లారి డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2019 ఫిబ్రవరి 9న, గార్లదిన్నె-కల్లూరు రెండో రైలు మార్గాన్ని 2019 సెప్టెంబరు 25న, గుంతకల్లు-గూళ్య పాలెం(ఎగువ),ఖాదర్‌పేట్- కల్లూరు(అప్‌అండ్ డౌన్), గుంతకల్లు బైపాస్ లైన్ రైలు మార్గాలను 2020 జనవరి 22న,డోన్-ఎండేకల్లు రెండో రైలు మార్గాన్ని 2020మార్చి 9న,చిగిచెర్ల-జంగాలపల్లి రెండో రైలు మార్గాన్ని 2020జూన్ 22న,గుత్తి యార్డ్ ఆధునీకరణ పనులు,సిఅండ్‌డబ్ల్యు ప్రత్యా మ్నాయ రైలు మార్టాన్ని 2020జూలై 14న,తాటిచెర్ల-గార్లదిన్నె రైలు మార్గాన్ని 2020నవంబరు 6న, తిరుచానూరు,బొమ్మ సముద్రం రైల్వే స్టేషన్లను అప్ గ్రేడ్ స్టేషన్‌కు రైలు మార్గాన్ని 2020డిసెంబరు 26,31తేదీల్లో, ఎద్దులదొడ్డి-పెండేకల్లు రైలు మార్గాన్ని 2021 జనవరి 8న,నక్కనదొడ్డి యార్డ్ ఆధునీకరణ,ఐఓసి సైడింగ్ రైలు మార్గాలను 2021 జనవరి 30న, ధర్మవరం-కదిరి రైలు మార్గాన్ని 2021మార్చి 14న,చంద్రగిరి రైల్వేస్టేషన్‌లో అదనపు లూప్ లైన్ పనులను 2021మార్చి 26న, తిరుపతి యార్డ్ ఆధునీకరణ పనులను 2021ఏప్రిల్ 8న, విద్యుత్ లోకో షెడ్డులో పిట్/వీల్ లేథ్ పనులను 2021జూన్ 28న, గుత్తి-కల్లూరు రెండో రైలు మార్గం పనులను 2021అక్టోబరు 5న,రాయచూరు లోని యర్మరాస్ థర్మల్ పవర్ స్టేషన్ సైడింగ్ లైన్ రైలు మార్గాన్ని 2021డిసెంబర్ 24న, ప్రసన్నా యపల్లియార్డ్ పనులను 2022 ఫిబ్రవరి 1న, ఎద్దులదొడ్డి-మద్దికెర రైలు మార్గం పనులను 2022 ఫిబ్రవరి 22న, పాకాల-కలికిరి, కదిరి- తుమ్మనంగుట్ట రైలు మార్గాలను 2022మార్చి 16న,ఎరగ్రుంట్ల- నంద్యాల రైలు మార్గాన్ని 2022మార్చి 29న, తుమ్మనంగుట్ట- తకలికిరి రైలు మార్గాన్ని 2022 ఆగస్టు 8న, తాటిచెర్ల-జంగాలపల్లి రైలు మార్గాన్ని 2022 ఆగస్టు 18,గుత్తి బైపాస్ రైల్వే లైన్‌ను 2022 నవంబర్ 28న, కృష్ణా యార్డ్ ఆధునీకరణపనులకు 2023 ఫిబ్రవరి 6న, ధర్మ వరం- చిగిచెర్ల రెండో లైన్‌ను 2023 ఫిబ్రవరి 22న, తిమ్మనచెర్ల ఎఫ్‌సిఐ సైడింగ్ రైలుమార్గాన్ని 2023మార్చి 16న, బేతంచర్ల-మల్కాపురం రెండో రైలు మార్గాన్ని 2023మార్చి 26న, దాల్మియా సైడింగ్ రైలు మార్గాన్ని 2023 మార్చి 29న, గుంతకల్లు-మద్దికెర రైలు మార్గాన్ని 2023 జూలై 25న, మల్లప్ప గేట్ రోడ్ 1,4లూప్ లైన్లను 2023 ఆగస్టు 8,11తేదీల్లో, గుంతకల్లు యార్డులో స్లిప్ కోచింగ్ సైడింగ్ రైలు మార్గాన్ని 2023 అక్టోబరు 11న, మల్కాపురం-డోన్ రెండో రైలు మార్గాన్ని 2023 నవంబరు 21న, బేతంచెర్ల-బుగ్గానపల్లి రెండో రైలు మార్గాన్ని 2024మార్చి 31న,బుగ్గానపల్లి-పాణ్యం రెండోరైలు మార్గాన్ని 2024డిసెంబరు 25న, తిరుపతి సిఆర్ఎస్ఎస్ రైలు మార్గాన్ని 2025జనవరి 6న విద్యుదీకరించారు. వీటితో పాటు మరికొన్ని చోట్ల సైడింగ్ రైలు మార్గాలను ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యుదీకరించారు. మొత్తంగా చూస్తే రాయలసీమలో సింగల్ లైన్ రైలు మార్గాన్ని సైతం వందశాతం విద్యుదీకరించారు. వీటితో పాటు విద్యుత్ రైలు ఇం జన్‌లకు మరమత్తులు నిర్వహించేందుకు ట్రిప్ షెడ్డు,విద్యుత్ లోకో షెడ్డులు, అందుబాటులను గుంతకల్లులో ఏర్పాటు చేశారు.

# విశాఖ-బెంగళూరు మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని ఉంచుకుని రైల్వే శాఖ విశాఖపట్నం-బెంగళూరు-విశాఖపట్నంల మధ్య ఆదివారం నుంచి మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 08581ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల13నుంచి మే 25వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3.20గం టలకు విశాఖనుంచి బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం ఉదయం 12.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08582ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14నుంచి 26వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3.50గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 1.30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి,యలమంచిలి,సామర్లకోట,రాజమండ్రి, ఏలూరు,విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు,రేణిగుంట,జోలార్‌పేట్,కుప్పం,బంగారుపేట్, క్రిష్ణరాజాపురం స్టేషన్లలో నిలుస్తాయి.



వెస్టన్ లవ్ అనే సినిమాకు క్లాప్ కొడుతున్న మంత్రి కందుల దుర్గేష్

# ఎపిలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు

## త్వరలోనే కొత్త ఫిల్మ్ పాలసీ: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రత్యేకంగా చలనచిత్ర నిర్మాణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నూతన ఫిల్మ్‌పాలసీని తీసుకు వస్తున్నామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలు అందిం చేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ రూపొందించిన వెస్టన్ లవ్ అనే సినిమా పూజ ముహూర్త మహోత్సవానికి తొలి క్లాప్ కొట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కందులదుర్గేష్ మాట్లాడుతూ సినిమా షూటింగ్‌లకు ఆంధ్ర ప్రదేశ్ అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి జరగాలన్నారు. రాష్ట్రం లో స్టూడియోలు ఉన్నప్పటికీ వినియోగంలో లేవని తెలిపారు. రాష్ట్రంలో భారీగా షూటింగ్ లు జరుగు తున్నప్పటికీ మౌలిక సదుపాయాల కొరత ఉందన్నారు. హైదరాబాద్ తరహా స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్టంలో కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చలనచిత్ర పరిశ్రమ రాష్ట్రం అభివృద్ధి చెందితే స్థానికంగా యువతకు, సిబ్బంది కి ఉపాధి లభిస్తుంది అన్నారు.

ఏపీ లో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవసరమైన అంశాలపై చర్చించి నిర్మాతలతో కలిసి కొత్త సినిమా పాలసీని రూపొందిస్తామన్నారు. ఇప్పటికే సంబంధిత పాలసీ కి సంబంధించి రూపకల్పన చేస్తున్నామని త్వరలోనే పాలసీని ప్రకటిస్తామన్నారు.వెస్టన్ లవ్ సినిమా నిర్మాణానికి అవసరమైన సిబ్బందిని బయట ప్రాంతాల నుంచి కాకుండా స్థానికంగా ఉన్న సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బందితో నిర్మించనున్నామని చిత్ర దర్శకులు ఎం ఆర్ కాకర్ల, నిర్మాతలు రావి సౌజన్య,ఎం ఆర్ కాకర్ల లు తెలిపారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. సినిమా కథ విన్నానని, వెస్టన్ లవ్ సినిమా యువతకు మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రంఅన్నారు. హీరో, హీరోయిన్‌గా నటించిన రావి రామ్‌చరణ్, మాహిలు చూడ దానికి అందంగా ఉన్నారని తెలిపారు. సినిమా తప్పనిసరిగా విజయం సాధించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

## వరల్డ్ బిలియర్డ్స్‌లో పంకజ్‌కు రజతం



**న్యూఢిల్లీ:** వరల్డ్ మ్యాచ్‌ప్లే బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ దిగ్గజం పంకజ్ అద్వానీ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నమెంట్ ఫైనల్లో పంకజ్ హోరాహోరీగా పోరాడి ఓడాడు. ఐర్లాండ్ వేదికగా జరిగిన తుదిపోరులో పంకజ్ 7-8 (100-19, 100-0, 47-100, 52-100, 100-19, 0-100,100-49, 3-100, 100-34, 100-4, 85-100, 100-31, 53-100, 43-100, 28-100) ఫ్రేమ్‌ల తేడాతో ఇంగ్లండ్‌కు చెందిన డేవిడ్ కాసియర్ చేతిలో పరాజయం పాలయ్యాడు. బిలియర్డ్స్, స్నూకర్ క్రీడాంశాల్లో వివిధ విభాగాల్లో కలిపి 28 సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన పంకజ్ బెస్ట్ ఆఫ్ 15 పోరులో ఆరంభంలో చక్కటి ఆధిపత్యం కనపర్చినా, చివర్ల పుంజుకున్న ఇంగ్లండ్ క్యూయిస్ట్ విజయం సాధించాడు.

## వరల్డ్‌కప్ ఆర్చరీలో జ్యోతి, రిషబ్ జోడీకి పసిడి

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నమెంట్‌లో భారత్ ఖాతలో పసిడి పతకం చేరుకుంది. ఇప్పటికే రెండు పతకాలు ఒక రజతం, ఒక కాంస్య భారత్‌కు రాగా, తజాగా స్వర్ణ పతకం లభించింది. ఈ టోర్నీలో భాగంగా కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్ ద్వయం జ్యోతి సురేఖ-రిషబ్ యాదవ్ 153-151 పాయింట్ల తేడాతో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ ఐజు-చెన్ చియో లున్ జంటపై విజయం సాధించింది. తుది పోరులో ఐదో సీడ్‌గా బరిలోకి దిగిన భారత్ జోడీ రెండో సీడ్ చైనీస్ తైపీని వెనక్కి నెడుతూ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. తొలి రెండు సిరీస్‌లను 37-38, 38-39తో కోల్పోయిన భారత్ ఆర్చర్లు మూడో సెట్‌లో 39-38తో తిరిగి పోటీలోకి వచ్చారు. నాలుగో సిరీస్‌లో 39-36తో సునాయాసంగా నెగ్గి పసిడి పతకం చేజిక్కించుకున్నారు. 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ కాంపౌండ్ విభాగాన్ని చేర్చిన అనంతరం ఈ విజయం విశ్వ క్రీడల్లో భారత్ పతక ఆశలను మరింత పెంచింది. ఇక ఈ టోర్నమెంట్‌లో బారత్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం. అంతకు ముందు కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ జట్టు కాంస్య పతకాన్ని నెగ్గగా, రికర్వ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ జట్టు ఫైనల్‌కు చేరి కనీసం రజత పతకం ఖాయం చేసుకుంది.







## రాయల్ ఛాలెంజర్స్ నాలుగో విక్టరీ

### రాజస్థాన్ రాయల్స్‌పై 9 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో సొంతగడ్డపై చతికిలపడుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైపూర్‌లో అదరగొట్టింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 9 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. 174 పరుగుల ఛేదనలో ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (65) విధ్వంసక అర్ధ శతకంతో మెరిశాడు. సాల్ట్ మెరుపులతో విజయానికి పునాది వేయగా, ఆ తర్వాత విరాట్ కోహ్లీ (62 నాటౌట్) సైతం బౌండరీలతో చెలరేగాడు. సందీప్ శర్మ వేసిన 4వ ఓవర్లో కోహ్లీ గాల్లోకి లేపిన బంతిని అందుకున్న రియాన్ పరాగ్ ఒడిసిపట్టుకోలేక వదిలేశాడు. పవర్ ప్లేలో ఆర్సీబీ వికెట్ కోల్పోకుండా 65 రన్స్ చేసింది. లైఫ్ లభించడంతో రెచ్చిపోయిన సాల్ట్ సందీప్ వేసిన 6వ ఓవర్లో సిక్సర్ బాదాడు. 7వ ఓవర్లో బౌండరీతో అర్ధ శతకం సాధించిన సాల్ట్ ఆ తర్వాత మరింత స్పీడ్ పెంచాడు. అయితే కుమార్ కార్తికేయ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడి యశస్వీ చేతికి చిక్కాడు. దాంతో, 92 వద్ద బెంగళూరు మొదటి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్(40 నాటౌట్) బౌండరీలతో చెలరేగాడు. సందీప్ వేసిన 18వ ఓవర్ మూడో బంతికి ఫోర్ కొట్టిన పడిక్కల్ జట్టుకు 9 వికెట్ల విజయాన్ని అందించాడు. ఫలితంగా ఆర్సీబీ నాలుగో విజయం ఖాతాలో వేసుకుంది. ఈ విక్టరీతో బెంగళూరు జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ నిదానంగా మొదలైంది. పవర్ ప్లేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు.

దాంతో, రాజస్థాన్ ఓపెనర్లు సంజూ శాంసన్(15), యశస్వీ జైస్వాల్(75 47 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు)లు ధాటిగా ఆడలేకపోయారు. ఓవర్‌కు ఒక బౌండరీ చొప్పున సాధించగా 45 రన్స్ మాత్రమే వచ్చాయి. అయితే శాసన్‌ను కృనాల్ పాండ్యా వెనక్కి పంపాడు. అతడి బౌలింగ్‌లో వికెట్ కీపర్ జితేశ్ శర్మకు క్యాచ్ ఇచ్చి సంజూ ఔటవ్వడంతో తొలి వికెట్ 49 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత రియాన్ పరాగ్(30) సహకారంతో యశస్వీ దూకుడుగా ఆడాడు. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో సింగిల్ తీసి యశస్వీ అర్ధ శతకం సాధించాడు. రియాన్ పరాగ్(30)తో 55 పరుగుల కీలక భాగస్వామ్యం నిర్మించాడు. వీళ్లిద్దరూ దూకుడుగా ఆడడంతో 13 ఓవర్లకు రాజస్థాన్ వికెట్ నష్టానికి 104 రన్స్ చేసింది. యశ్ దయాల్ బౌలింగ్‌లో పరాగ్ కవర్స్‌లో విరాట్ కోహ్లీకి సులవైన క్యాచ్ ఇచ్చాడు. అర్ధ శతకం తర్వాత జోరు పెంచి ఆడుతున్న యశస్వీని హేజిల్‌వుడ్ ఎల్బీగా ఔట్ చేసి రాజస్థాన్ భారీ స్కోర్ ఆశలపై నీళ్ల చల్లాడు. చివర్లో ధ్రువ్ జురెల్(35 నాటౌట్), హెట్‌మైర్(9)లు ధాటిగా ఆడారు. 20వ ఓవర్లో ఆఖరి బంతిని నితీశ్ రానా(4 నాటౌట్) బౌండరీ సాధించడంతో రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 173 పరుగులకే పరిమితమైంది.

# చెన్నై సూపర్ కింగ్స్ ఔట్!

## ఐపిఎల్‌లో ఏదైనా అద్భుతం జరిగేనేతే ప్లే ఆఫ్ ఛాన్స్




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, 18వ సీజను నుండి చెన్నై సూపర్ కింగ్స్ నిష్క్రమించడం దాదాపు తప్పనిసరి కానుంది. ఈ ఐపీఎల్ సీజనులో చెన్నై జట్టు ఇప్పటివరకు చాలా నిరాశ కలిగించింది. ప్రారంభ 6 మ్యాచ్‌లలో 5 ఓటములు చవి చూసింది. ఈ సీజన్‌లో మొదటి మ్యాచ్‌లో గెలిచిన తర్వాత, వరుసగా 5 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా ఇన్ని మ్యాచ్‌లలో ఓడిపోవడం ఇదే తొలిసారి. చివరకు సొంత మైదానంలో కూడా జట్టు గెలవలేకపోతోంది. చెపాక్‌లో గత మూడు మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ అవమానకరమైన ప్రదర్శన తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లే ఆఫ్ రేసు నుండి నిష్క్రమించిందా? ముంబై ఇండియన్స్ లాంటి అద్భుతం పునరావృతం అవుతుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో సూపర్ కింగ్స్ జట్టు ప్రస్తుతం 6 మ్యాచ్‌లలో 1 విజయం, 2 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది. దాని నెట్ రన్ రేట్ మైనస్ 1.554గా ఉంది.

అయితే, ఈ పేలవమైన ప్రదర్శన తర్వాత కూడా జట్టు ప్లే ఆఫ్ రేసు నుండి నిష్క్రమిం చలేదు. కానీ, ప్లే ఆఫ్‌కు చేరుకోవడం అనేది చెన్నై జట్టుకు అద్భుతం కంటే తక్కువేమీ కాదు. ఐపీఎల్ లీగ్ దశలో అన్ని జట్లు 14-14 మ్యాచ్‌లు ఆడతాయి, కాబట్టి చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇంకా 8 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ మిగిలిన మ్యాచ్‌లలో జట్టు బాగా ఆడితే, సీజన్‌లో పునరాగమనం చేయవచ్చు. అయితే చెన్నై సూపర్ కింగ్స్‌కు ఈ సీజన్‌లో పునరాగమనం చేయడం అంత సులభం కాదు. ఐపీఎల్ చరిత్రలో ప్రారంభ 6 మ్యాచ్‌లలో 5 మ్యాచ్‌లు ఓడిపోయి ప్లే ఆఫ్‌కు అర్హత సాధించి, టైటిల్ గెలిచిన జట్టు ఒక్కసారి మాత్రమే ఉంది. ఈ అద్భుతం 2015లో ముంబై ఇండియన్స్ జట్టు చేసింది. ఐపీఎల్ 2015లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రారంభ 6 మ్యాచ్‌లలో 5 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఆ తర్వాత జట్టు పునరాగమనం చేసి తర్వాతి 8 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లు గెలిచి ప్లే ఆఫ్‌లో స్థానం సంపాదించింది. ఆ తర్వాత క్వాలిఫయర్, ఫైనల్ మ్యాచ్‌లలో చెన్నై జట్టును ఓడించి టైటిల్ గెలిచింది. మళ్లీ ఈ సీజనులో అటువంటి అద్భుతం చెన్నై సూపర్ కింగ్స్‌కు జరిగిన ప్లే ఆఫ్‌కు చేరుకుంటుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న అయింది.

## చాంపియన్ సూపర్ జైయింట్స్




**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024-2025లో మోహన్ బగాన్ సూపర్ జైయింట్స్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్స్‌లో బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్‌తో జరిగిన హోరాహోరీ పోరులో సూపర్ జైయింట్స్ జట్టు 2-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. 2024-25 సీజన్ లీగ్ దశలో అద్వితీయ ఆట తీరుతో పాయింట్ల పట్టికలోఅగ్రస్థానంలో నిలిచి లీగ్‌షీల్డ్ దక్కించుకున్న సూపర్ జైయింట్స్ జట్లు ఫైనల్లోనూ అదే జోరు కనపరచింది. తుది పోరులో సూపర్ జైయింట్స్ జట్టు తరపున జాసన్ కమిన్స్ 72వ నిముషంలోను, జేమీ మెక్‌లారెన్ 96వ నిముషంలోనూ చెరో గోల్ చేశారు. మోహన్ బగాన్ జట్టు స్ట్రయికర్ అల్బెర్టో రోడ్రిగ్జ్ 49వ నిముషంలోనే బెంగుళూరు గోల్స్ ఖాతా తెరవగా, ద్వితీయార్థంలో చెలరేగిపోయిన సూపర్ జైయింట్స్ జట్టు రెండు గోల్స్‌తో విజయ పతాకాన్ని ఎగురవేసింది. జూపర్ జైయింట్స్ జట్టు 20 షాట్స్ ఆడగా, అందులో ఆరింటిని ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై సంధించగలిగింది.ఇకబెంగుళూరు జట్టు 18 షాట్స్‌లో నాలుగింటిని ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పైకి కొట్టింది. మ్యాచ్‌లో అత్యధిక శాతం బంతిని తమ నియంత్రణలో ఉంచుకోగలిగిన బెంగళూరుఫినిషింగ్ లోపాలతోగోల్స్ చేయలేకపోయింది. స్టార్ స్ట్రయికర్ సునీల్ ఛెత్రి స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోవడం బెంగుళూరు విజయావకాశాలపై ప్రభావం చూపింది. ఓవరాల్‌గా మ్యాచ్లఓ 62 శాతం బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న బెంగుళూరు జట్టు 512 పాస్‌లు కొట్టగా, 38 శాతం బంతిని నియంత్రించిన మోహన్ బగాన్ జట్టు 318 పాస్‌లు ఇచ్చుకుంది. పాస్‌ల కచ్చితత్వంలోనూ బెంగుళూరు 78 శాతంతో మెరుగైన ప్రదర్శన కనబర్చగా, సూపర్ జైయింట్స్ 65 శాతంతో వెనుకబడింది. ఇక 2022-23 సీజన్‌లోనూ ఈ రెండు జట్ల మధ్యే ఐఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్ జరగ్గా అప్పుడు కూడా బెంగుళూరుపై సూపర్ జైయింట్స్ జట్టు గెలుపు సాధించి టైటిల్‌ను దక్కించుకుంది.

# వాణిజ్యం

## పెరుగుతున్న క్రెడిట్ కార్డు బకాయిలు: ఆర్‌బిఐ


**ముంబై, ఏప్రిల్ 13:** గత కొన్ని సంవత్సరాలుగా క్రెడిట్ కార్డ్ వినియోగం గణనీయంగా పెరిగింది. ప్రధానంగా వినియోగదారుల వ్యయం పెరగడం, డిజిటల్ చెల్లింపులకు పెరుగుతున్న ప్రజాదరణ దీనికి కారణం. అయితే, డిసెంబర్ 2024తో ముగిసిన 12 నెలల కాలంలో క్రెడిట్ కార్డ్ విభాగంలో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) కూడా 28.42 శాతం పెరిగి రూ.6,742 కోట్లకు చేరుకున్నాయని తాజా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డేటా చెబుతోంది. ఆర్‌బిఐ డేటా ప్రకారం డిసెంబర్ 2023లో రూ.5,250 కోట్ల నుండి ప్రస్తుత స్థాయికి స్థూల ఎన్‌పిఎలు పెరిగాయి. ఇది దాదాపు రూ.1,500 కోట్ల




పెరుగుదల ఉంది. ఇది డిసెంబర్ 2024లో వాణిజ్య బ్యాంకుల క్రెడిట్ కార్డ్ విభాగంలో ఉన్న రూ.2.92 లక్షల కోట్ల స్థూల రుణంలో దాదాపు 2.3 శాతం. ఇది గత సంవత్సరం ఉన్న రూ.2.53 లక్షల కోట్ల క్రెడిట్ కార్డ్ బకాయిలలో 2.06శాతంగా ఉంది. ఆర్థిక సవాళ్లు, దూకుడుగా రుణ విధానాలు, తక్కువ ఆర్థిక అక్షరాస్యత కారణంగా భారతదేశ క్రెడిట్ కార్డ్ రుణం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా గిగ్ వర్కర్లు, ఎంఎస్‌ఎంఇలలో క్రమరహిత ఆదాయాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. ఉదాహరణకు, 2023లో 8 మిలియన్లకు పైగా ఉద్యోగాలు పోయాయి. ఆదాయ అస్థిరత 2024 వరకు కొనసాగింది. ఈ అస్థిరత వల్ల చాలా మంది అవసరమైన ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులపై ఆధారపడవలసి వస్తుందని రుణ చెల్లింపు వేదిక అయిన జావో వ్యవస్థాపకుడు కుందన్ షాహి చెప్పారు. బ్యాంకులు దూకుడుగా కార్డులు జారీ చేస్తున్నాయి. 2024లో 102 మిలియన్లకు పైగా కొత్తవి ఉన్నాయి. తరచుగా తక్కువ ఆదాయం ఉన్నవారిని లేదా మొదటి సారి రుణగ్రహీతలను లక్ష్యంగా చేసుకుని బల మైన క్రెడిట్ తనిఖీలు లేకుండానే జారీ చేస్తు న్నాయి. ఈ సులభమైన యాక్సెస్ హఠాత్తుగా ఖర్చు చేయడానికి ఆజ్యం పోస్తుంది. కానీ చాలా మందిని రుణ ఉచ్చులకు గురి చేస్తుందని జావో నుండి షాహి చెబుతున్నారు. ఆర్థిక అక్షరాస్యత లేక పోవ డం కూడా పరిస్థితిని మరింత దిగజార్చుతుం ది. కొంత మంది విని యోగదారులు క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపుల చివరి తేదీలకు కట్టుబడి ఉండటం ప్రాముఖ్యతను అర్థం చేసుకోరు. యువ వినియోగదారులు ముఖ్యం గా అనవసరమైన ఖర్చు లకు గురవుతారు. రూపే క్రెడిట్ కార్డులతో యుపిఐని అనుసంధానించడం వల్ల లావాదేవీలు సజావుగా జరి గాయి. అయితే ఖర్చు పర్యవేక్షణ కూడా తగ్గింది" అని షాహి చెప్పారు. ఆర్థిక విద్య, రుణ నిబంధనలను పరిశీలించక పోతే ఈ విభాగంలో హద్దులేని వృద్ధి దీర్ఘ కాలిక పరిణా మాలను కలిగిస్తుంది. జోక్యం చేసుకోకపోతే, పెరు గుతున్న డిఫాల్ట్‌లు, ఆర్థిక ఒత్తిడి కారణంగా లోతైన రుణ సంక్షోభం పెరిగే ప్రమాదంఉంది. అయితే, స్కోరును మెరుగుపరచుకోవడానికి మీకు తగినంత సమయం అవసరం. అయితే, పేలవమైన క్రెడిట్ స్కోరుకు కారణమైన కారణాలను మీరు ముందుగా గుర్తించాలి. క్రెడిట్‌కార్డును పొందడంలో, అనుకూలమైన నిబంధనలపై వ్యక్తిగత రుణాన్ని పెంచడంలో క్రెడిట్ స్కోరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

## ఆరోగ్య బీమాతో ఆర్థిక ధీమా..

**ముంబై, ఏప్రిల్ 13:** సాధారణంగా 20 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయసులో ఆరోగ్య బీమాను తీసుకోవడం ప్రారంభించాలి. చిన్న వయస్సులో ఎక్కువ కవరేజ్ ఎంచుకోవడం వల్ల ఎక్కువ వయస్సులో పెద్దబీమా మొత్తం లభిస్తుంది. రెగ్యులర్ చెకప్‌లు, టీకాలు, వెల్నెస్ బెనిఫిట్లను అందించే ప్లాన్లను తీసుకోవాలి. చాలా సంస్థలు ఎన్సీబీని అందిస్తాయి. అంటే ప్రతి క్లెయిమ్ రహిత సంవత్సరానికి మీ బీమా మొత్తం పెరుగుతూ ఉంటుంది. కాలక్రమీణాఎక్కువ ప్రయోజనాలను పొందటానికి ఇది మంచి మార్గం. 30ఏళ్ల నుంచి 40ఏళ్లలోకి అడుగు పెట్టేసరికీ బాధ్యతలు పెరుగుతాయి. వివాహం, పిల్లలు కారణంగా ఖర్చులు ఎక్కువవుతాయి. ఈ సమయంలో ఆరోగ్య బీమా పాలసీ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలను పరిశీలించాలి. వ్యక్తిగత పాలసీలకు బదులుగా భార్య, పిల్లలకు కలిపి ఒకే బీమాను అందించే ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఎంచుకోవాలి. ఈ పాలసీలు ఇంకా నిర్ధారణ కాని వ్యాధులకు కూడా కవరేజీ అందిస్తాయి. ప్రినేటల్, ప్రసవానంతర ఖర్చులు, డెలివరీ ఖర్చులు, నవజాత శిశువులకు టీకాలు వేసి పాలసీలను తీసుకోవాలి. క్యాన్సర్, గుండె జబ్బులు, మూత్ర పిండాల వైఫల్యం తదితర వాటికి ఒకేసారి చెల్లింపులను అందించే యాడ్ - ఆన్ లను పరిగణించాలి. కీమోథెరపీ, డయాలసిస్ వంటి డేకేర్ చికిత్సలు, ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ఖర్చులను కవర్ చేసే పాలసీని తీసుకోవాలి. కొన్ని పాలసీలు మధ్యంతర కాలంలో, పునరుద్ధరణ సమయంలో కొత్త సభ్యులను చేర్చుకునే అవకాశం కల్పిస్తాయి. సాధారణంగా 40 నుంచి 50 ఏళ్లకు మధ్య వయస్సుగా పరిగణిస్తారు. ఈ సమయంలో హైపర్ టెన్షన్, డయాబెటీస్, గుండె వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. వీటి కవరేజీ పాలసీలను తీసుకోవాలి. దీర్ఘకాలికవ్యాధులకు వైద్యచికిత్సలు ఖరీదుగా ఉంటాయి. కాబట్టి అధికమొత్తం బీమా మొత్తం కలిగిన పాలసీని ఎంపిక చేసుకోవాలి. చాలా బీమా సంస్థలు వార్షిక ఆరోగ్య పరీక్షలు, వెల్నెస్ ప్రోత్సాహకాలను అందిస్తాయి. బీమా సంస్థలు 60 ఏళ్ల పైబడిన వ్యక్తుల కోసం ప్రత్యేక పాలసీలను అందిస్తాయి. వయస్సు సంబంధిత వ్యాధులను కవర్ చేస్తాయి.




## స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారత్ రికార్డు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 54 శాతం పెరిగాయి. ఈ వృద్ధి వరల్డ్ వాల్యూ చైన్‌లో భారత దేశానికి సంబంధించిన ఏకీకరణను ప్రతిబింబిస్తుందని, అలాగే భారీ ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని కేంద్రమంత్రి వైష్ణవ్ తెలిపారు. భారతీయ ఎంఎస్ఎంఈలు ఇప్పుడు ప్రపంచంలో కీలకంగా మారుతున్నాయని వివరించారు. దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ ఎగుమతుల పెరుగుదలకు ప్రధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎల్ఐ స్కీమ్ ప్రధానం కారణమని ఆయన పేర్కొన్నారు. పీఎల్ఐ స్కీమ్ వల్ల స్థానిక ఉత్పత్తిని గణనీయంగా పెరిగిందని వివరించారు. ముఖ్యంగా భారతదేశం దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడింది. ప్రస్తుతం భారతదేశంలో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో దాదాపు 99 శాతం దేశీయంగా తయారవుతున్నాయని తెలిపారు. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అంచనాలు 2025 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 20 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. అయితే తుది సంఖ్య ఈ అంచనాను సులభంగా అధిగమించింది. దీన్ని బట్టి ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశ పాత్రను అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ అగ్రస్థానంలో ఉంది. మొత్తం షిప్‌మెంట్‌లలో దాదాపు 70శాతం వాటాతో అగ్రగామిగా ఉంది. ముఖ్యంగా తమిళనాడులోని ఫాక్స్‌కాన్ సౌకర్యం ఒక ప్రధాన ఎగుమతి కేంద్రంగా మారింది. భారతదేశం నుంచి ఎగుమతైన ఐఫోన్ షిప్‌మెంట్‌లలో దాదాపు సగం ఎగుమతులు



ఫాక్స్‌కాన్ నుంచే ఎగుమతయ్యాయి. అలాగే ఈ ఎగుమతులు సంవత్సరానికి 40 శాతం వృద్ధిని నమోదు చేస్తుంది. అలాగే టాటా ఎలక్ట్రానిక్స్ కూడా స్మార్ట్‌ఫోన్ రంగంలో తన మార్క్‌ను చూపిస్తుంది. కర్ణాటకలోని విస్ట్రాన్ సౌకర్యంలో దాని వాటా, పెగాట్రాన్ తమిళనాడు యూనిట్‌లో 60 శాతం వాటా భారతదేశంలో ప్రధాన ఐఫోన్ తయారీదారుగా దాని స్థానాన్ని బలోపేతం చేసుకున్నాయి. అలాగే సుంకాల విషయంలో అమెరికా తీసుకున్న నిర్ణయం వలల్ భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతులు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పెట్రోల్ బంకుల్లో పెరుగుతున్న మోసాలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** కారు, బైక్‌లో పెట్రోలు నింపే ముందు, తర్వాత పంపుపై మీటర్ రీడింగ్‌ను గమనించాలి. మీకు కొనుగోలు చేసిన ఇంధన పరిమాణం దానిలో చూపిన అంకెలతో సరిపోయిందో, లేదో చూసుకోండి. డిస్‌ప్లేలో ముందుకు దూకినట్టు అనిపించినా, అస్తవ్యస్తంగా కనిపించినా వేరే పంపు కోసం అడగండి. అక్కడి స్టేషన్ సిబ్బందిని అప్రమత్తం చేయండి. నాణ్యమైన ఇంధనంతో మీ వాహనం మన్నిక, మైలేజీ బాగుంటాయి. తక్కువ నాణ్యత గల ఇంధనాన్ని వాడితే అనేక సమస్యలు వస్తాయి. వాహనం మైలేజీ తగ్గడం, ఇంజిన్ హార్డ్‌గా మారడం, పరుగులో తేడా కనిపిస్తాయి. కాబట్టి నమ్మకమైన పెట్రోలు బంకుకు వెళ్లడం చాలాముఖ్యం. సాధారణంగా పెట్రోలు ధర అన్ని చోట్లా ఒకేలా ఉంటుంది. కానీ చుట్టుపక్కల బంకుల కంటే తక్కువ ధరకు ఇంధనం అందిస్తుంటే అప్రమత్తంగా ఉండాలి. అది మిమ్మల్ని మోసం చేయడానికి చేసే ప్రయత్నం కావచ్చు. కాబట్టి ఎల్లప్పుడూ ధరలను గమనించాలి. మీ వాహనంలో ఇంధనం నింపే సహాయకుడి చర్యలను గమనించాలి. అతడు పంపును తారుమారు చేయకూడదు, సరైన అనుమతి లేకుండా మీటర్‌ను సర్దుబాటు చేయకూడదు. పెట్రోల్ బంకులో సహాయకుడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉంటే అప్రమత్తమవ్వాలి. పెట్రోలు బంకులో ఇంధనం కొట్టించుకున్న తర్వాత రశీదును తీసుకోవడం మర్చిపోవద్దు. కొలతల్లో వ్యత్యాసాలు, సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయడానికి రశీదు ఎంతో ఉపయోగపడుతుంది.



## టెక్ రంగంలో మహిళలకు డిమాండ్

**ముంబై, ఏప్రిల్ 13:** భారత్‌లో టెక్, బిజినెస్ రంగాల వృద్ధి కొనసాగుతూనే ఉంది. దీంతో ఈ రంగాల్లో నియామకాలు కూడా ఫుల్ జోష్‌లో ఉన్నాయి. తాజాగా టీమ్‌లీజ్ డిజిటల్ విడుదల చేసిన నివేదికలో ఈ రెండు రంగాల్లో మహిళలకు అధిక డిమాండ్ ఉన్న ఉద్యోగాల జాబితాను వెల్లడించింది. అనుభవం, నైపుణ్యానికి పెద్దపేట వేస్తూ అధిక జీతాలతో ఆకర్షణీయమైన కొలువులు ఈ రంగాల్లో మహిళలకు స్వాగతం పలుకుతున్నాయి. ముఖ్యంగా ఫ్రెషర్స్ నుంచి అనుభవజ్ఞులైన నిపుణుల వరకు.. డేటా సైన్స్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, క్లౌడ్ ఇంజనీరింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో మహిళలకు కెరీర్ అవకాశాలు దండిగా ఉన్నాయి. భారత్ టెక్ రంగంలో ఒక ప్రొడక్ట్‌ను దాని ప్రారంభ దశ నుంచి కస్టమర్ వరకు నడిపించడంలో ప్రొడక్ట్ మేనేజర్ కీలక పాత్ర పోషిస్తారు. వారు కస్టమర్ అవసరాలు, వ్యాపార లక్ష్యాలు రెండింటికీ అనుగుణంగా ఉండేలా ప్రొడక్ట్‌ను పోటీ కంటే ముందుండేలా చేస్తారు. ఈ రంగంలో అడుగుపెట్టే ఫ్రెషర్లకు (0 నుంచి 3 యేళ్లకు) రూ. 22.1లక్షల వార్షిక ఆదాయం లభిస్తుంది. కెరీర్ ప్రారంభంలో ప్రొడక్ట్ మేనేజర్లు, మార్కెట్ రీసెర్చ్, వినియోగదారు అవసరాలను గుర్తించడం, వారి ఆలోచనలకు ప్రాణం పోసేందుకు డెవలప్‌మెంట్ టీంకు మద్దతుతెల్పడం వంటి అంశాలపై దృష్టిసారించవల్సి ఉంటుంది. అనుభవం పెరిగేకొద్దీ వీరి జీతం అంటే 8 యేళ్ల అనుభవం ఉన్న సీనియర్ ప్రొడక్ట్ మేనేజర్లు, డైరెక్టర్లకు రూ.160 లక్షల వరకు వార్షిక ఆదాయం పొందొచ్చు. ముడి డేటానువిలువైన అంతర్దృష్టులుగా మార్చడంలో డేటా సైంటిస్టులు కీలకపాత్ర పోషిస్తారు. కంపెనీలు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి డేటాపై ఎక్కువగా ఆధారపడటంతో, ఈ రంగం అత్యంత ప్రతిఫలదాయకమైన కెరీర్ ఆప్షన్‌లలో ఒకటిగా మారింది. డేటా సైన్స్ రంగంలో ఫ్రెషర్లకు రూ.18 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుంది. ఇందులో కొత్త డేటా సైంటిస్టులు పెద్ద డేటాసెట్‌లను ఎలా నిర్వహించాలో, ప్రాథమిక యంత్ర అభ్యాస పద్ధతులను ఎలా వర్తింపజేయాలో, డేటా ఆధారిత పరిష్కారాలతో వాస్తవ ప్రపంచ సమస్యలను ఎలా పరిష్కరించాలి వంటి వాటిని నేర్చుకుంటారు. అలా 8 యేళ్ల తర్వాత సీనియర్ డేటా సైంటిస్టులకు రూ. 150లక్షల వార్షిక వేతనం లభిస్తుంది. పిఎంఒ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఆఫీస్) నిపుణులు బడ్జెట్‌ను మించకుండా సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, సంస్థాగత లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తారు. ప్రాజెక్ట్ ప్రక్రియలను క్రమబద్ధీకరించడంలో, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో వీరి నైపుణ్యాలు ఏ వ్యాపారానికైనా కీలకంగా ఉంటాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.